Pubilshed from Tirupathi
PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 02 | సంచిక : 32 | మంగళవారం | సెప్టెంబర్ 8, 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ
Vol.No : 02 | Issue No : 32 | Tuesday | 8 SEPTEMBER 2026 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-
Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



తెలంగాణలో కోటి ఓట్ల

## తొలగింపునకు కుట్ర

» సీఎం రేవంత్ రెడ్డి

- బీజేపీ వ్యతిరేక ఓట్లపై ప్రత్యేక నిఘా ఉందని ఆరోపణ
- కొడంగల్‌లో 81 వేల ఓట్లు అనామలీస్ జాబితాలో ఉన్నాయని వెల్లడి
- 2029లో మోదీ ఓటమికి పునాది అన్న సీఎం
- పేదలు, గిరిజనుల ఓట్లపైనా కుట్ర జరుగుతోందని ఆరోపణ
- లౌకిక శక్తులు ఏకం కావాలని రేవంత్ పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, తెలంగాణ : తెలంగాణలో కోటి ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఓటర్ల జాబితా సవరణ (సర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యతిరేక ఓటర్లను గుర్తించేందుకు బీజేపీ ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేసిందని విమర్శించారు. 2009 నుంచి ఓటింగ్ సరళిని పరిశీలించి బీజేపీకి వ్యతిరేకంగా ఉన్నవారి ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపించారు.రవీంద్రభారతిలో నేడు రైతు నేత సారంపల్లి మల్లారెడ్డి సంస్మరణ సభ జరిగింది.

- మిగతా 2లో..

# ముందే చెప్పిన ప్రజాభూమి..

## గొంతెత్తి మొత్తుకొంటోంది ప్రజాభూమి..

» సమాచార శాఖ అవినీతి బాగోతం పై..
» నచ్చితే నజరానాలు..నచ్చక పోతే జరిమానాలు
» ఇందులో నచ్చడం..నచ్చకపోవడం అంటే.
» భజన చేస్తే ప్రజాధనం వృథాగా ఇవ్వచ్చు.
» భజన చేయక పోతే బారీ మూల్యం చెల్లించుకోవాలా.
» భజనలు ప్రభుత్వానికి చేయాలి... పౌరసంబంధాల శాఖకు చేయాలి..
» అందుకే అడిషనల్ డైరెక్టర్ స్వర్ణలత ఇంచార్జి ప్రస్తానం స్వర్ణమయం అయ్యిందా.
» ఎంప్యానల్మెంట్ అనే నిబంధన దేనికోసం.
» జీవో లుండేది జేబుల్లో పెట్టుకోవడానికేనా.
» ఐ ఏఎస్ లు కూడా అయ్యో అని అంటున్నారంటే
» సమాచార శాఖ లో వైసిపి సానుభూతి పరులు ఉన్నారనేది...?
» కూటమి ప్రభుత్వంకు చెడ్డపేరు తెస్తున్నదెవరు..
» ఇంచార్జి పాలనలతో ప్రభుత్వం అప్రదిష్ట పాలు చేసే అవకాశం లేదని అంటారా...
» స్వర్ణలత హయాంలో అక్రమాలు జరిగాయని అంటున్నా ఆలకించేవారేవరు...!
» పబ్లిషర్ చనిపోయిన పట్టక పోయే.
» కాగితాల్లో ఒకటి అమలులో ఇంకొకటి ఉన్నా పట్టక పోయే.
» లోపాలెత్తి చూపితే పాపాలకు ఒడిగడుతూ
» బ్రోకర్ల ద్వారా వస్తేనే బోలెడు పనులు చేస్తూ
» అవినీతి బాగోతం బట్టబయలు అవుతున్నా చర్యలు లేవంటే
» లంచాల కోసం లాలూచీ పనులు చేస్తున్నారంటున్నా
» నాటి అవినీతి బాగోతం పై నమోదు చేసిన కేసులమయ్యాయో
» నేటి అవినీతి బాగోతం పై తీసుకుంటున్న చర్యలేమిటి
» సమాచార శాఖ ప్రక్షాళన చేసే దమ్ము లేనట్లేనా




(రామమోహన్ రెడ్డి)

"నిగ్గదీసి అడుగు ఈ సిగ్గులేని జనాన్ని
అగ్గితోటి కడుగు ఈ సమాజ జీవచ్ఛవాన్ని
మారదు లోకం మారదు కాలం
దేవుడు దిగిరానీ ఎవ్వరు ఏమైపోనీ
మారదు లోకం మారదు కాలం"అని సిరివెన్నెల సీతారామశాస్త్రి మూడు దశాబ్దాల క్రితమే ఈ లోకం పోకడపై వెలిగెత్తి చెబితే..

ఈ దేశానికి స్వతంత్రం వచ్చిన పిదప భారత దేశ ఆర్థిక,రాజకీయ పార్టీల విధానాలు, అధికారుల తీరు తెన్నులతో విసిగి వేసారి పోయిన ప్రజలు ఒక నాటి ఆంగ్లేయుల పాలన ను గుర్తుకు తెచ్చుకుంటారని చక్రవర్తి రాజగోపాలాచారి ఆనాడే చెప్పడం జరిగింది .

నేటి ఈ రాజకీయ నాయకుల తీరు తెన్నులు అధికారుల అవినీతి అడ్డగోలు విధానాలు,అక్రమార్కుల అవినీతి పరుల బాగోతం , కులం మతం ముసుగు వేసుకుని పైకి సుద్ద పూసల్లా ఉండే వారి తీరు తెన్నుల గురించి. సరిగ్గా నేడు అదే జరుగుతున్నా మళ్ళీ పరాయి పాలకులు వచ్చి పాలించమని అడగలేము స్వపాలకుల తీరు మార్పు కోసం మౌన దీక్ష చేస్తూ మనోవేదన చెందాల్సిన పరిస్థితి తప్ప దని అనుకోవడమే అత్యుత్తమ మార్గమని అనుకోవాలి. ఎందుకయ్యా ఈ ఉపోద్ఘాతం అంటే అందుకు కారణాలు లేక పోలేదు.ఈ సమాజానికి నాలుగో స్తంభముగా చరిత్ర పుటల్లో లిఖించబడిన మీడియా వ్యవస్థ మిగిలిన మూడు స్తంభాల లో న్యాయ వ్యవస్థ మిగిలిన రెండు వ్యవస్థల పాదాల కింద అనగద్రొక్కబడుతూనే ఉన్న కారణంగా ఊసరవెల్లి లాగా ఉన్న సంపాదకులకు కావచ్చు,సంపాదన పరులకు కావచ్చు , చెంచాగిరి చేసే వారికి కావచ్చు వారు వారు చెలామణి అవుతున్న తీరు చూస్తుంటే ఈ వ్యవస్థల తీరు మార్పు సాధ్యం కాదా అన్న ఆవేదన అనేక మంది వ్యక్తుల ద్వారా వెల్లడి అవుతోంది.

2 లో

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలలోకి వెళితే...సమాచార, పౌర సంబంధాల శాఖ అనేది ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేసే ఒక కీలకమైన ప్రభుత్వ శాఖ.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలసీలు మరియు నిర్ణయాలను ప్రజలకు చేరవేయడం ఈ శాఖ ముఖ్య ఉద్దేశం.ఈ శాఖ ప్రధాన విధులు ప్రభుత్వ పథకాలను వార్తాపత్రికలు, టెలివిజన్, రేడియో మరియు సోషల్

వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా

# తీసుకోవద్దు

## ఫ్యాక్ట్ తో కౌంటర్ ఇవ్వండి

» ఉగ్రవాదుల్లా హిట్ -రన్- హైడ్ విధానంతో గొడ్డలి పార్టీ రాజకీయం
» ప్రజల ఓటే మనకు గీటు రాయి.. 2029లో మెరుగైన ఫలితాలు రావాలి
» ప్రతి ఎకరాకూ నీటితో తెలుగుతల్లికి జలహారతి
» సాగునీటి ప్రాజెక్టులు, జల సంరక్షణపై పనిచేయటమే సంతృప్తి
» పొలిటికల్ గవర్నెన్సుకు ప్రాధాన్యత ఇస్తూ పాలనలో ముందుకు
» కష్ట కాలంలో నిలబడిన కార్యకర్తకే పార్టీలో పూర్తి గౌరవం
» టీడీపీ లీడర్షిప్ కాన్ క్లేవ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
» సాగునీటి రంగంపై చేస్తున్న కృషికి సీఎంకు పార్టీ నేతల స్టాండింగ్ ఓవేషన్



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: పోలవరం సహా రాష్ట్రంలో అన్ని ప్రాజెక్టులూ నిర్దేశిత గడువు లోగా పూర్తి చేసి రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరు ఇచ్చి తెలుగు తల్లికి జలహారతి ఇస్తామని ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్న రెండు రోజుల లీడర్షిప్ కాన్ క్లేవ్ లో నేతల్ని ఉద్దేశించి ఆయన ప్రసంగించారు.

వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దని ఫ్యాక్ట్ తో గట్టిగా కౌంటర్ ఇవ్వాలని ముఖ్యమంత్రి నేతలకు దిశానిర్దేశం చేశారు. గొడ్డలి పార్టీ ఉగ్రవాదుల తరహాలో హిట్ – రన్ –హైడ్ విధానాన్ని అనుసరిస్తోందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న ఓ మంచి పనిపై విమర్శలు చేసేందుకు గొడ్డలి పార్టీ సిద్ధంగా ఉంటోదన్నారు. గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్ అడ్డంగా ఉన్నప్పటికీ.. పనులు పూర్తి కాకపోయినా వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం అంటూ డ్రామాలాడారన్నారు. ఆ ప్రాజెక్టును ఇప్పుడు పూర్తి చేసి ప్రారంభిస్తే అది ఎప్పుడే పూర్తి చేసేశామని మాట్లాడుతున్నారని ఆక్షేపించారు.

2 – మిగతా.. –



## మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే చర్యలు

తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్

చెన్నై : మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారిపైనైనా చట్టం ప్రకారం చర్యలు తప్పవని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ స్పష్టం చేశారు.

2 లో



## త్వరలో హర్మూజ్‌లో 'ఎక్స్‌క్లూజన్ జోన్' ఏర్పాటు..

» నౌకలకు ఇరాన్ హెచ్చరిక..

టెహ్రాన్ : అమెరికాతో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో హర్మూజ్ జలసంధిపై ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఈ జలసంధి సమీపంలో కొత్తగా ఓ 'ఎక్స్‌క్లూజన్ జోన్' (నిషేధిత ప్రాంతం) ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది.

2 లో



కష్టపడి మెగా డీఎస్సీ సాధించిన

## నిరుద్యోగులపై బురదజల్లుతారా?

రాంప్రసాద్ రెడ్డి

» డీఎస్సీ విజేతలపై బురదజల్లడాన్ని వైసీపీ నేతలు మానుకోవాలన్న రాంప్రసాద్ రెడ్డి
» స్వార్థ రాజకీయాల కోసం వారిని అవమానించవద్దని హితవు
» ఉద్యోగాలు సాధించిన వారి కష్టాలను ప్రశ్నించవద్దని సూచన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : మెగా డీఎస్సీలో ప్రతిభతో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థుల శ్రమను, వారి విజయాన్ని అవ మానించేలా వైసీపీ నేతలు చౌకబారు ఆరోప ణలు చేయడం అత్యంత బాధాకరమని ఏపీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి తీవ్రస్థాయిలో మండి పడ్డారు. మెగా డీఎస్సీ సాధించిన అభ్యర్థులను వేధించడం, వారిపై బురద జల్లడాన్ని వైసీపీ నేతలు వెంటనే మాను కోవాలని హితవు పలికారు.

- మిగతా 2లో..

# డబ్బులే ఎన్నికల్లో గెలిపించవు..



## సమిష్టి కృషితోనే స్థానిక సంస్థల్లో విజయం

» నియోజకవర్గాల్లో సమస్యల పరిష్కారానికి రూ.1 కోటి కేటాయింపు
» 25 ప్రాధాన్యతాంశాలను నియోజకవర్గంలో గుర్తించాలి
» లీడర్షిప్ కాంక్లేవ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
» మూడు నెలలకు ఒకసారి లీడర్షిప్ కాంక్లేవ్ నిర్వహిస్తామన్న సీఎం

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి :

ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఉన్న సానుకూలతను స్థానిక ఎన్నికల్లో ఓట్లుగా మారేలా పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. స్థానిక సంస్థల్లో విజయమే లక్ష్యంగా నేతలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. ఎన్నికలను తేలిగ్గా తీసుకోకుం డా, కూటమి నేతలంతా సఖ్యతగా పనిచేస్తూ, ఎలాంటి గ్యాప్‌లు లేకుండా చూసుకోవాలని సూచించారు. టీడీపీ లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ బలోపేతం, నియోజకవర్గాల అభివృద్ధిపై చంద్రబాబు కీలక సూచనలు చేశారు.

2 లో

నాయకులు అహంకారానికి

# దూరంగా ఉండాలి

» ఎంపీ రామ్మోహన్ నాయుడు
» నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ బలంగా ఉంటుందన్న రామ్మోహన్
» అభ్యర్థి ప్రవర్తన ఎన్నికల్లో 68.9% ప్రభావం చూపుతుందని వెల్లడి
» ప్రజాప్రతినిధులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచన
» ఎంత ఎదిగినా అహంకారం దగ్గరకు రానీయవద్దని హితవు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : టీడీపీ ప్రజాప్రతినిధుల లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో కేంద్ర మంత్రి, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కీలక ప్రసంగం చేశారు. నాయకత్వం బలంగా ఉంటేనే పార్టీ పటిష్ఠంగా ఉంటుందని, ప్రజా జీవితంలో ఉన్నవారు తమ ప్రవర్తన విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఎన్నికల్లో అభ్యర్థి ప్రవర్తన 68.9 శాతం వరకు గెలుపోటములను ప్రభావితం చేస్తుందని పలు సర్వేలు చెబుతున్నాయని రామ్మోహన్ నాయుడు గుర్తుచేశారు.

2 – మిగతా.. –





జగన్, విజయసాయిరెడ్డి

## ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్

» మంత్రి సత్యకుమార్
» విజయసాయిరెడ్డి కొత్త పార్టీ యత్నాలపై సత్యకుమార్ విమర్శలు
» ప్రజాధనాన్ని దోచుకున్న వ్యక్తి ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నారని ప్రశ్న
» జగన్ కేసుల్లో విజయసాయి ఏ-2గా ఉన్నారని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : రాజ్యసభ మాజీ సభ్యుడు విజయ సాయిరెడ్డి కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు యత్నాలపై ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యంలో రాజకీయ పార్టీ పెట్టుకునే హక్కు అందరికీ ఉందని, అయితే దశాబ్దాల పాటు ప్రజాధనాన్ని యథేచ్ఛగా దోచుకున్న వ్యక్తి ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని పార్టీ పెడుతున్నాడో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తిరుపతి పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి, అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ అధినేత జగన్ అక్రమ ఆస్తుల కేసుల్లో విజయసాయిరెడ్డి ఏ-2గా ఉన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.

వివరాలు 2లో..

## తెలంగాణలో కోటి ఓట్ల తొలగింపునకు కుట్ర : సీఎం రేవంత్ రెడ్డి

ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. నరేంద్ర మోదీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవస్థ మొత్తం సిద్ధమవుతోందని అన్నారు.
అందుకే ఎస్ఐఆర్ పేరుతో కొత్త కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. తెలంగాణలో కోటి ఓట్లు తొలగిస్తున్నా బీఆర్ఎస్ స్పందించడం లేదని మండిపడ్డారు.

**కొడంగల్‌లో 81 వేల ఓట్లు :** తన నియోజకవర్గం కొడంగల్‌లో వలస వెళ్లిన వేలాది మంది పేదల ఓట్లను తొలగిస్తున్నారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌లో 81 వేల ఓట్లను అనామలీస్ జాబితాలో చేర్చారని తెలిపారు. ప్రస్తుత ఓట్లతోనే 2029లో మోదీ ఓటమికి పునాది పడుతుందని అన్నారు. బీజేపీ వ్యతిరేక ఓట్లు అంటే మైనార్టీలవే అనుకోవద్దని సీఎం చెప్పారు. పేదలు, గిరిజనుల ఓట్లను తొలగించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. జాతీయ స్థాయిలో లౌకిక శక్తులు ఏకమై మోదీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

**సారంపల్లి సేవలు చిరస్మరణీయం :** రైతుల కోసం జీవితాన్ని అంకితం చేసిన సారంపల్లి మల్లారెడ్డి మరణం రైతాంగానికి తీరని లోటని సీఎం అన్నారు. రైతు సమస్యలపై అవగాహన ఉన్న నాయకత్వం క్రమంగా తగ్గుతోందని పేర్కొన్నారు. కౌలు రైతులు, గిట్టుబాటు ధరలు సహా అనేక రైతు సమస్యలపై సారంపల్లికి అపారమైన అవగాహన ఉందని కొనియాడారు. కమ్యూనిస్టు ఉద్యమాల పోరాటాల వల్లే కాంగ్రెస్ పలు చట్టాలు తీసుకొచ్చిందని రేవంత్ రెడ్డి అన్నారు. కార్మికులు, పేదల సమస్యలపై కమ్యూనిస్టులు చేసిన పోరాటాలు తమ ప్రభుత్వ ఏర్పాటుకు ప్రత్యక్షంగా, పరోక్షంగా దోహదపడ్డాయని చెప్పారు.

## కష్టపడి మెగా డీఎస్సీ సాధించిన నిరుద్యోగులపై బురదజల్లుతారా?

2018 డీఎస్సీలో తృటిలో ఉద్యోగం కోల్పోయినప్పటికీ నిరాశ చెందకుండా.. ఏడేళ్ల పాటు పట్టుదలతో, రాత్రింబవళ్లు తేడా లేకుండా చదివి ఎన్నో త్యాగాలు చేసి 2025 మెగా డీఎస్సీలో ఉద్యోగాలు సాధించారని మంత్రి కొనియాడారు. వారి విజయాన్ని స్వార్థ రాజకీయాల కోసం అవమానించడం తగదని మండిపడ్డారు. అప్లికేషన్ల స్వీకరణ నుంచి మెరిట్ జాబితా విడుదల వరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేసిందని స్పష్టం చేశారు. మెరిట్, అర్హత ప్రాతిపదికన ఉద్యోగాలు సాధించిన వారి కష్టాన్ని ప్రశ్నించడం ఆయా అభ్యర్థుల కుటుంబాల త్యాగాలను అవమానించడమేనని ధ్వజమెత్తారు. యువత భవిష్యత్తుతో రాజకీయ క్రీడలొద్దని, అభ్యర్థుల ఆవేదనను గ్రహించి జగన్ తక్షణమే తన వైఖరిని మార్చుకోవాలని అన్నారు.

## మహిళలను కించపరిచేలా వ్యాఖ్యలు చేస్తే చర్యలు

అసెంబ్లీలో ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. భావ ప్రకటనా స్వేచ్ఛను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలని విజయ్ సూచించారు. ప్రజలను, ముఖ్యంగా ... మహిళలను అవమానించే విధంగా మాట్లాడటం సరికాదన్నారు. రాజకీయ విమర్శలకు స్వేచ్ఛ ఉన్నప్పటికీ.. మహిళలను కించపరిచే వ్యాఖ్యలకు మాత్రం అడ్డుపెట్టుకోలేమని స్పష్టం చేశారు. గతంలో అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి జయలలిత ఎదుర్కొన్న అవమానాలను కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు మరింత సమర్థంగా పనిచేయాలని విజయ్ అన్నారు. నేరాలు జరిగిన తర్వాత నిందితులను అరెస్టు చేయడం కంటే.. నేరాలు జరగకుండా ముందుగానే నిరోధించడమే పోలీసుల ప్రధాన బాధ్యత కావాలని పేర్కొన్నారు. చట్టాన్ని పాటించే ప్రజలకు పోలీసులు మిత్రులుగా, ఉల్లంఘించేవారికి కఠినంగా వ్యవహరించాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో చర్యలు చేపట్టడంలో తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. అవినీతిపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తున్నామని, ప్రభుత్వ ఉద్యోగులు లంచాలు, అవినీతికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. పోలీసులపై ఆరోపణలు వచ్చినా వారిని కాపాడే ప్రసక్తి లేదని, లాకప్ నేరాలపై పారదర్శక దర్యాప్తు చేపడతామని హెచ్చరించారు.

## త్వరలో హర్మూజ్‌లో 'ఎక్స్‌క్లూజన్ జోన్' ఏర్పాటు..

ఈ ప్రాంతంలోకి ప్రవేశించే ఏ నౌకపైన అయినా కఠిన ఆంక్షలు విధిస్తామని స్పష్టం చేసింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ప్రభుత్వ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వివరాలు వెల్లడించారు. రాబోయే కొద్ది రోజుల్లో లేదా వారాల్లో ఈ జోన్‌ను అధికారికంగా ప్రకటిస్తామని తెలిపారు. అమెరికా నేవీ ఏర్పాటు చేసిన బ్లాకేడ్ లైన్ నుంచి ప్రారంభమై, హర్మూజ్ జలసంధి మీదుగా పర్షియన్ గల్ఫ్‌లోకి ఈ జోన్ విస్తరించి ఉంటుందని వివరించారు. ఈ ప్రాంతంలోకి వచ్చే నౌకలను ఇరాన్ ఆంక్షల జాబితాలో చేర్చుతామని, ఇది వాటి ఇన్సూరెన్స్, భవిష్యత్ ప్రయాణాలపై ప్రభావం చూపుతుందని ఆయన హెచ్చరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "హర్మూజ్ తెరిచే ఉంది" అని చెప్పడం ఓ "పెద్ద అబద్ధం" అని రెజాయీ కొట్టిపారేశారు. గతంలో రోజుకు 100కు పైగా నౌకలు ప్రయాణించే ఈ మార్గంలో, ఇప్పుడు కేవలం 7–8 నౌకలు మాత్రమే (అదీ ఇరాన్‌కు అవసరమైనవి) వెళ్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ క్రైమ్ పార్టనర్స్



"జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ నేరాలు చేయడంలో పార్టనర్స్" అని మంత్రి సత్యకుమార్ ఆరోపించారు. వైసీపీ ఐదేళ్ల హయాంలో విచ్చలవిడిగా సాగిన నాసిరకం, అక్రమ మద్యం సరఫరా వల్ల రాష్ట్రంలో ఏకంగా 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, వేలాది మంది తీవ్ర అనారోగ్య పాలయ్యారని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేయడంతో పాటు వేలాది కుటుంబాల నాశనానికి కారణమైన జగన్, విజయసాయిరెడ్డి ఇద్దరూ ప్రజల కోర్టులో విచారణ ఎదుర్కోవాల్సిందేనని అన్నారు.

## వైసీపీ ఫేక్ ప్రచారాన్ని తేలిగ్గా తీసుకోవద్దు

పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీరిస్తే గోదావరి జలాలు కావు పురుషోత్తపట్నం నుంచి వచ్చాయంటున్నారని.. కానీ ఆ ప్రాజెక్టుకు గొడ్డలి పార్టీ నాడు అడ్డుపడిందని గుర్తు చేశారు. ఆ పార్టీ చేస్తున్న వక్రీకరణలకు దిమ్మతిరిగేలా సమాధానం చెప్పాలన్నారు. ఏపీపీఎస్సీలో అడ్డగోలుగా అక్రమాలు చేశారని అడుగడుగునా అవకతవకలకు పాల్పడ్డారన్నారు. అసెంబ్లీలో చర్చిస్తే వాస్తవాలు బయటకు వస్తాయని ప్రజలు చూస్తారనే భయం వారిలో ఉందని అన్నారు. బయట కూర్చుని అసత్యాలు అదే పనిగా చెబుతారని ఎద్దేవా చేశారు. సామాజిక మాధ్యమాలైన యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లో యాక్టివ్ గా ఉంటూ దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారు మరింతగా ఎదిగేందుకు పూర్తిగా సహకరిస్తామని వారు కూడా అదేస్థాయిలో పనిచేయాలని అన్నారు. నాయకత్వాన్ని పెంచుకుని ప్రజలకు మరింత సేవ చేయాలని పార్టీకి బలం చేకూర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పొలిటికల్ గవర్నెన్సు కు ప్రాధాన్యత ఇస్తూ పాలనలో ముందుకు వెళ్తున్నామని ఆయన అన్నారు. కష్టకాలంలో నిలబడిన కార్యకర్తకు పూర్తి గౌరవం ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల అనంతపురం జిల్లాకు చెందిన సామాన్య కార్యకర్త దళవాయి రమాదేవి దీనికి ప్రత్యక్ష ఉదాహరణ అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజల ఓటే గీటు రాయిగా పనిచేద్దామని నేతలకు పిలుపునిచ్చారు. 2029లో మరింత మెరుగ్గా ఫలితాలను సాధిద్దామని నేతల్లో ఉత్సాహం నింపారు. వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభంతో తన జన్మ ధన్యమైందని ముఖ్యమంత్రి అన్నారు. కృష్ణా జలాలను చూసి అక్కడి ప్రజల కళ్లల్లో ఆనంద భాష్పాలు వచ్చాయని తెలిపారు. ఎల్ నినో విపత్తుపై అంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. దీనిపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజల్ని భాగస్వాములు చేయాలన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు, వెలిగొండ, పోలవరం ఎడమ కాల్వ ప్రారంభోత్సవాల్లో ప్రజలు భాగస్వాములయ్యారని తెలిపారు. జిల్లాలు నియోజకవర్గాల వారీగా విజన్ ప్లాన్ ఇచ్చామని పరిపాలనా వెసులుబాటు కోసం ప్రత్యేకంగా కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. ప్రజా ప్రతినిధులు సమర్థ నాయకత్వం వహించాలన్నారు. సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో బాగా పనిచేసే వారిని ప్రోత్సహిస్తున్నామని పొలిట్ బ్యూరో, చట్ట సభల్లోకి తీసుకు వచ్చామన్నారు. పార్టీ బలోపేతం కావాలంటే కార్యకర్త బలంగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీ బలపడటం ఎంత ముఖ్యమూ కూటమి ఐక్యత కూడా అంతే ముఖ్యమని సీఎం దిశానిర్దేశం చేశారు. ఫోటోల గురించి ఫ్లెక్సీల గురించి వివాదాలు వద్దని కూటమిగా కలిసి క్షేత్రస్థాయికి వెళ్లాలన్నారు. 2024 కంటే ఎక్కువ ఓట్లు వచ్చేలా పనిచేయాలని అన్నారు. పనిచేయటంతో పాటు చేసిన పనిని సమర్థంగా ప్రజల్లోకి తీసుకెళ్లటం కూడా ముఖ్యమన్నారు.

నాయకత్వానికి కేరాఫ్ అడ్రస్ తెలుగుదేశం పార్టీ అని ముఖ్యమంత్రి అన్నారు. పార్టీలో తొలిసారిగా లీడర్షిప్ కాన్ క్లేవ్ ను నిర్వహిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ..సమర్థ నాయకత్వంతోనే సమస్యల పరిష్కారం దొరుకుతుంది. వర్తమానాన్ని అర్థం చేసుకుని భవిష్యత్తును అంచనా వేయాలి. గత పాలకులు రాష్ట్రాన్ని వెంటిలేటర్‌పై నిలబెట్టారు. వ్యవస్థలను విధ్వంసం చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ప్రధాని మోదీ, పవన్ కళ్యాణ్‌తో కలిసి కూటమిగా ప్రజల మద్దతు దక్కించుకున్నాం. పాలకుడు ఏ విధంగా ఉండకూడదో అనే దానికి గత పాలకుడే ఓ కేస్ స్టడీ. కేంద్ర సహకారంతో ఇచ్చిన హామీల అమలుకు అనునిత్యం పనిచేస్తున్నాం. అభివృద్ధి–సంక్షేమం–సుపరిపాలనను బ్యాలెన్స్ చేస్తూ పాలన చేపట్టాం. నెలకు నాలుగు రోజులు తక్కువ కాకుండా క్షేత్రస్థాయిలో ఉంటున్నాను. పేదల సేవలో, మీ భూమి–మీ హక్కు, స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర, సంజీవని కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకం అవుతున్నాను. విద్య–వైద్యానికి అధిక **ప్రాధాన్యతనిస్తున్నాం...**ప్రైవేట్ స్కూళ్లకు గుడ్ బై చెప్పి ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్నారు. 63 లక్షల మందికి రూ.73 వేల కోట్ల మేర ఫించన్ ఇప్పటికే పంపిణీ చేశాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అన్న క్యాంటీన్ల, ఆటో డ్రైవర్ల సేవలో, నేతన్నల సేవలో, దీపం, మత్స్యకారుల సేవలో వంటి చాలా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల రిక్రూట్మెంట్ చేశాం.ఒక్క డీఎస్సీ కూడా పెట్టని వ్యక్తి మనపై విమర్శలు చేస్తున్నారు. మూడు ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నాం. నిర్దేశిత గడువులోగా పోలవరం, అమరావతి పూర్తి అవుతాయి. 28 పాలసీలతో 23 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. పరిశ్రమలు గ్రౌండ్ అవుతున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ద్వారా ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు వచ్చాయి. గుగుల్, ఆర్సెలార్ లాంటి పరిశ్రమలతో ఉత్తరాంధ్ర ఇప్పుడు అభివృద్ధికి కేంద్రం. అమరావతి క్వాంటం టెక్నాలజీతో పాటు నాలెడ్జి హబ్ గా మారుతుంది. రాయలసీమ రైజింగ్ నినాదంతో గోల్డ్ ఫీల్డ్, అమ్మో డిఫెన్స్ ప్రాజెక్టు, కడప స్టీల్ ప్లాంట్ వచ్చాయి. త్వరలో హార్టికల్చర్ హబ్ గా మారుతుంది. డేటా ఇంటిగ్రేషన్ ద్వారా పౌరసేవల్ని సులభతరం చేశాం. రెవెన్యూ సమస్యల పరిష్కారం తో పాటు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తాలు అందిస్తున్నాం. క్యూఆర్ కోడ్ బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో భూములకు భద్రత కల్పిస్తున్నాం. 22 ఏ భూముల వివాదాన్ని పరిష్కరిస్తున్నాం. దీర్ఘకాలంగా పరిష్కారం కాని సమస్యలను పరిష్కరిస్తే ప్రజా ప్రతినిధులను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారు. " అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**వాటర్ మాన్ కు లీడర్షిప్ కాన్ క్లేవ్ అభినందన :** అంతకు ముందు కాన్ క్లేవ్ లో సీఈఓ సీఎం టూ వాటర్ మాన్ అంటూ ఎకనామిక్ టైమ్స్ రాసిన కథనంపై జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్యమంత్రికి అభినందన తీర్మానం ప్రవేశ పెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో ఐటీకి ప్రాధాన్యం ఇచ్చి తెలుగు యువతను ఐటీ నిపుణులుగా మార్చిన ముఖ్యమంత్రి ఇప్పుడు సాగునీటి ప్రాజెక్టులు, జల సంరక్షణతో వాటర్ మ్యాన్ గా మారారని అన్నారు.

రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా వివిధ ప్రాంతాలకు జల వనరులు అందించేలా డ్రిప్ ఇరిగేషన్ సహా వివిధ ప్రాజెక్టులను అందుబాటులోకి తెచ్చారని మంత్రి వెల్లడించారు. జలం ఉంటేనే జనం, జలం ఉంటేనే అభివృద్ధి, ప్రగతి అన్న నినాదంతో 2014 రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో పోలవరం, వెలిగొండ లాంటి ప్రాజెక్టులు చేపట్టిన సీఎంకు ఎకనామిక్ టైమ్స్ ప్రశంసలు తెలిపిందని స్పష్టం చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల ద్వారా కృష్ణా డెల్టాకు నీరు తేవటంతో పాటు రాయలసీమ ప్రాంతానికి హంద్రీనీవా ద్వారా నీరిచ్చారని అన్నారు. ఏపీలో ఉన్న 4 కోట్ల ఎకరాల భూమిలో 2 కోట్ల ఎకరాలు మాత్రమే సాగు చేసేందుకు ఆస్కారం ఉందని గుర్తించి నీరిచ్చేందుకు ఆయన కృషి చేస్తున్నారని వెల్లడించారు. ఇంత పెద్ద మొత్తంలో భూమి సాగుకిందకు రావాలంటే ప్రాజెక్టులు పూర్తి చేయటం ఒక్కటే మార్గమని సీఎం పాలసీగా పెట్టుకున్నట్టు మంత్రి తెలిపారు. వెలిగొండ, పోలవరం ఎడమ కాలువను వేగంగా పూర్తి చేసి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తీసుకెళ్లటంలో సీఎం కృషిని ఇటి కథనంలో ప్రస్తావించిందన్నారు. 2027 పుష్కరాలకంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తారన్న లక్ష్యాన్ని కూడా ఈటీ తన కథనంలో పేర్కొంది. వచ్చే 3 ఏళ్లలో రూ.35 వేల కోట్లతో 36 సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసే అంశాన్ని కూడా ప్రతిష్టాత్మక ఎకనామిక్ టైమ్స్ తన కథనంలో ప్రశంసించిందన్నారు. జల ధార కార్యక్రమం ద్వారా భూగర్భజలాలను పెంచటంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు చేస్తున్నారని ఈటీ కథనంలో వెల్లడించినట్టు స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి అవసరాలకు అనుగుణంగా ఏపీకి సీఈఓగా మారిన సీఎం.. ప్రస్తుతం నీటి విలువను గుర్తించి వాటర్ మాన్ గా రూపాంతరం చెందారని ఎకనామిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొందని మంత్రి నిమ్మల రామానాయుడు వివరించారు. సాగునీటి రంగంపై చేస్తున్న కృషికి గానూ తెలుగుదేశం పార్టీ నేతలంతా స్టాండింగ్ ఓవేషన్ తో ముఖ్యమంత్రికి అభినందనలు తెలిపారు.

# డబ్బులే ఎన్నికల్లో గెలిపించవు...

### సమిష్టి కృషితోనే స్థానిక సంస్థల్లో విజయం

**నియోజకవర్గానికి రూ.1కోటి చొప్పున కేటాయింపు**

డబ్బు ఒక్కటే ఎన్నికల్లో గెలిపించదని, ప్రజలు, కేడర్‌తో బలమైన అనుబంధమే విజయానికి పునాది అని సీఎం పేర్కొన్నారు. కేడర్‌ను నిర్లక్ష్యం చేయకుండా వారిని ఒప్పించి, కలుపుకొని పనిచేస్తే ప్రజాప్రతినిధుల బలం వందరెట్లు పెరుగుతుందని అన్నారు. నియోజకవర్గాల్లో చిన్నచిన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని సమావేశంలో బొబ్బిలి ఎమ్మెల్యే బేబీ నాయన కోరగా... ప్రతి నియోజకవర్గానికి రూ.1 కోటి చొప్పున నిధులు అందించేందుకు సీఎం చంద్రబాబు అంగీకరించారు. ప్రభుత్వం సమకూర్చే నిధులతో పాటు ఎంపీ ల్యాడ్స్ నిధులను కూడా సమర్థంగా వినియోగించుకోవాలని సీఎం సూచించారు. తమ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులకు ఎంపీలు నిధులు కేటాయించాలని స్పష్టం చేశారు.

**ప్రతి నియోజకవర్గానికి 25 ప్రాధాన్యతాంశాలు :** ఎమ్మెల్యేలు తమ నియో జకవర్గాల్లో 25 ప్రాధాన్యతాంశాలను గుర్తించి, వాటి ఆధారంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రాధాన్యతా అంశాలపై లక్ష్యాలు నిర్దేశించుకుని పనిచేస్తే ప్రజల్లో గుర్తింపు, గౌరవం లభిస్తాయని చెప్పారు. ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పెట్టుబడులను ఆకర్షించి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం లక్ష్యాలతో ముందుకెళ్తోందని తెలిపారు. ప్రజల్లో నిత్యం ఉంటూ, కేడర్‌తో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సీఎం సూచించారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం మంత్రులు, అధికారుల చుట్టూ తిరిగేవాడినని, గంటల తరబడి అపాయింట్‌మెంట్ కోసం వేచి చూసేవాడినని గుర్తుచేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు వదిలిపెట్టకుండా పనిచేశామని చెప్పారు. ప్రజలతో నిరంతరం మమేకమవుతూ, నాయకత్వాన్ని బలోపేతం చేసుకుంటూ ఈ స్థాయికి చేరుకున్నామని వివరించారు. ప్రతి పదేళ్లకోసారి జనరేషన్‌లో మార్పు వస్తుందని, ఆ మార్పులకు అనుగుణంగా నాయకుల పనితీరు కూడా మారాలని చంద్రబాబు అన్నారు. ఈ తరానికి తగినట్టుగా వ్యవహరించినప్పుడే రాజకీయాల్లో విజయాన్ని సాధించగలమని చెప్పారు. నాయకుల నడవడికను ప్రజలు నిరంతరం గమనిస్తుంటారనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు.

**2029పై ఇప్పటి నుంచే గురి :** 2029 ఎన్నికల్లో 2024 కంటే మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించడంపైనే తన ధ్యాస, ఆలోచన ఉందన్నారు. పరిపాలనతో పాటు పార్టీకి కూడా ప్రతిరోజూ సమయం కేటాయిస్తున్నానని చెప్పారు. ఈ నేపథ్యంలో ముందుగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సొంతం చేసుకుని, ఆ తర్వాతి ఎన్నికలకు మరింత బలమైన పునాది వేసుకోవాలని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ల ద్వారా పోటీ చేసే అభ్యర్థుల్లో సమర్థవంతమైన మహిళా నాయకులను గుర్తించాలని చంద్రబాబు సూచించారు. ప్రజలను గెలిపించేలా... కేడర్ తమ కోసం పనిచేసేలా నాయకత్వాన్ని పెంచుకోవాలని నేతలకు స్పష్టం చేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సమావేశాలను నిర్వహిస్తామని సీఎం తెలిపారు. ఎమ్మెల్యేలు అమలు చేస్తున్న బెస్ట్ ప్రాక్టీసెస్‌ను తదుపరి సమావేశాల్లో ప్రదర్శించాలని సూచించారు.

### నాయకులు అహంకారానికి దూరంగా ఉండాలి

ఉత్తమ పనితీరుతో నాయకత్వాన్ని ఎలా బలోపేతం చేసుకోవాలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని చూసి నేర్చుకోవాలని సూచించారు. ప్రజాప్రతినిధులు నిరంతరం ఓటర్లు, పార్టీ క్యాడర్‌కు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు.యువత ఆకాంక్షలను అర్థం చేసుకోవడంలో టీడీపీ ఎప్పుడూ ముందుంటుందని, ముఖ్యంగా జెన్ జీ యువత ఆలోచనలకు అనుగుణంగా మన కార్యాచరణ ఉండాలని పిలుపునిచ్చారు. కేవలం సమస్యలను గుర్తించడమే కాకుండా, వాటిని వేగంగా పరిష్కరించే నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యలను ఓపికగా వినే సహనం నాయకులకు చాలా అవసరమని అన్నారు.నాయకుడిగా ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అహంకారాన్ని దరిచేరనీయవద్దని రామ్మోహన్ నాయుడు హితవు పలికారు. ప్రవర్తనే నాయకుడికి అసలైన కొలమానమని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.



# ముందే చెప్పిన ప్రజాభూమి...

మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడం.
ప్రభుత్వ అధికారిక నిర్ణయాలు, మంత్రుల పర్యటనలు, ప్రకటనలను మీడియాకు విడుదల చేయడం. ప్రభుత్వంపై ప్రజల స్పందనను, అభిప్రాయాలను తెలుసుకొని ప్రభుత్వానికి నివేదించడం.ప్రభుత్వ విధానాలపై ప్రజల నుంచి వచ్చే స్పందనలను ఉన్నతాధికారులకు చేరవేయడం.కానీ ఈ శాఖ తమ విధులలో వారికి అవసరమైన అన్ని చేస్తూ ప్రజల నుంచే వచ్చే పిర్యాదులు, స్పందనల లో అనుకూలమైనవి మాత్రమే ప్రభుత్వం దృష్టికి తీసుక వెళ్తూ ప్రతికూల విషయాలను పక్కాగా ప్రక్కన పెట్టేస్తూ ఆ ప్రతికూల విషయాలను తెలియపరుస్తున్న వారిపై పగబట్టి ప్రత్యక్షంగా కక్ష్య సాధింపు దిగడం లో సందేహం అక్కర్లేదు అని చెప్పే పరిస్థితి దాపురించింది.ఇందులో జోన్ 2 ఆర్జేడీ ఉండి అడిషనల్ డైరెక్టర్ ఇంచార్జి గా బాధ్యతలు వెలగబెట్టిన మేడం స్వర్ణలత పరిపాలనలో అక్రమార్కుల కు ,నీతి నిజాయితీ , నిబద్ధత అనేవి ఇలా కూడా ఉంటాయా అని మేడం స్వర్ణలత స్వర్ణయుగం లో చూడడం జరిగిందని చెప్పడంలో తప్పేమి కాదనే భావన వ్యక్తం అవుతోంది. ఎందుకంటే ప్రభుత్వం పత్రికల కు సంబంధించి విధాన పరమైన నిర్ణయాల కోసం జీవో 642 ద్వారా మీడియా వ్యవస్థ కు ఏంప్యానల్మెంట్ ప్రక్రియ కోసం రూప కల్పన చేయడం జరిగింది.కానీ మేడం స్వర్ణలత పరిపాలనలో అక్రమార్కుల కు పెద్దపీట వేయడానికి ఏ ప్రభుత్వ జీవో అడ్డులేకుండా పోయింది.

ఇదంతా ముగిసిన అధ్యాయం అయినప్పటికీ. నేడు కూటమి ప్రభుత్వంకు చెడ్డపేరు తెస్తున్న డీఎస్సీ పరీక్షల వ్యవహారం లో రోజుకో మలుపు తిరుగుతున్న సందర్భంగా మీడియా పై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం బట్టి సమాచార శాఖ లో ఉన్న నేటి డైరెక్టర్ మినహా కింది స్థాయి అధికార యంత్రాంగం ప్రవర్తించిన తీరు తీవ్ర అక్షేపనియమని చెప్పక తప్పడం లేదు.కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా ప్రసారం చేస్తున్న కొన్ని పత్రికలు,ఛానెళ్ల ను బ్లాక్ లిస్ట్ లో పెట్టడంతో పాటు ఇదే ప్రభుత్వం లో వైసీపీ సానుభూతి పరులు ఉన్నారనే ప్రభుత్వ వాదన కు కొంత వాస్తవం లేక పోలేదు.

ఏ ప్రభుత్వం అయినా తమకు అనుకూలంగా ఉంటే ఓ విధంగా ప్రతికూలంగా ఉంటే మరో విధంగా ఉండబోతుందనేది నిత్య సత్యంగా నిలుస్తుంది.గత ఏడాది ఏప్రిల్ నెలలో ఓ ప్రత్యేక జీవో 666 ఇచ్చి అన్ని లక్షల ప్రజా ధనాన్ని కట్టబెట్టినప్పుడు ఇదే ప్రభుత్వం ఇదే అధికార యంత్రాంగం ఉంది.అప్పుడు అంతా అనుకూలం అయినప్పుడు ఏ నిబంధనలు అమలు చేయాలని అనేది లేకుండానే అంతా జరిగిపోయింది.ఇప్పుడే అదే మీడియా స్వామి భక్తి చూపక పోవడం భజన చేయకపోవడం తో బారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.అంటే ఇక్కడ విధాన పరమైన నిర్ణయాలు నీటి నిజాయితి, నిబద్ధత అన్నది చెప్పుకోవడానికి తప్ప ఆచరణ సాధ్యం కాదని అర్థమవుతోంది.

ఇలాంటి సమయంలోనే మేడం స్వర్ణలత పరిపాలన గురించి చెప్పాల్సిన అవసరం ఎంతయినా ఉంది.ఎందుకంటే ఒక పత్రిక ఎంప్యానల్మెంట్ చేయాలంటే కేవలం పద్దెనిమిది నెలల పేపర్స్ అవి జిరాక్స్ అయినా పర్వాలేదు ,ప్రింటింగ్ ప్రెస్ లు పిఆర్జిఐ రికార్డుల లో ఒకటి ఇచే కాగితాలు ఇంకొకటి ,పత్రిక నడిపే పబ్లిషర్ ,ఎడిటర్ చనిపోయినా ఆపేరు ఆన్లైన్ రికార్డులలో ఉన్నా పర్వాలేదు. మేడం స్వర్ణలత కు సలాం కొట్టిన వారికి ఎంప్యానల్మెంట్ నిబంధనలు ఏమాత్రం పాటించక పోయినా ప్రజాధనాన్ని కట్టబెట్టేందుకు అనుమతులు ఇవ్వడానికి పదవి విరమణ కు కేవలం కొన్ని గంటల్లో ఆమోద ముద్ర వేసి ఇస్తే వాటికి మాత్రమే అన్ని ఉన్నట్లు ఈ అవినీతి అధికార వ్యవస్థ ఐఏఎస్ అధికారులను కూడా తప్పుదోవ పట్టించే కార్యక్రమం చేయడానికి ఏ మాత్రం వెనుకాడ బోరన్నది యదార్థ వాదన.ఉన్నతాధికారులు కేవలం వారికి వచ్చిన తుది నివేదికల ఆధారంగా నిర్ణయాలు తీసుకొంటారే తప్ప కింది స్థాయిలో నీతి గా చేశారా అవినీతి కి పాల్పడ్డారా అన్నది తెలియని ప్రశ్న.

అయితే ఇప్పుడు ప్రధానంగా జరుగుతున్న చర్చ తీవ్ర దుమారం రేపుతోంది సోషియల్ మీడియాలో. డీఎస్సీ పరీక్షల నిర్వహణ విషయంలో యువ నేత,భావి ముఖ్యమంత్రి ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బదనామ్ చేయడం వెనుక రాజకీయ దురుద్దేశ్యంతో ఉందని చెప్పాలి.కింది స్థాయి అధికారుల తప్పిదాలు ఉన్నతాధికారుల దృష్టి కి రాకపోతే ముఖ్యమంత్రి గాని,మంత్రి గానీ ఎలాంటి చర్యలు తీసుకోవాలని ఆశించడం తప్పే అవుతుందనేది యదార్థం.అయితే ఇక్కడ మీడియా వ్యవస్థ ను రాజకీయ నాయకులు వారి వారి సొంత కర పత్రాలుగా మార్చుకుని వ్యక్తిత్వ హననానికి కూడా పాల్పడుతుండడంతో ఏది నిజం ఏది అబద్ధం అనేది జర్నలిజం లో కూడా నిర్ధారణ అయ్యే పరిస్థితి లేకుండా పోయింది. ఒక వేళ నిజంగా ఆధారసహిత కథనాలు, పిర్యాదులు ఇస్తే వాటికి ఏదో ఒకటి ఆపాదించి ఆ వ్యక్తుల మీద ఎదురు దాడి చేసే విష సంస్కృతి కూడా ఉంది. ఉదాహరణ కు ప్రస్తుత సమాచార శాఖ డైరెక్టర్ మంచి మృదు స్వభావి.ఆలోచనా పరుడు.అయితే ఆయన వరకు సత్యాన్ని చేరకుండా కింది స్థాయి అధికారులు చేస్తారు . ఎవరైతే ఈ అవినీతి అధికార యంత్రాంగానికి, వీరు నియమించుకున్న బ్రోకర్ల ద్వారా పనులు చేయించు కోకుండా నేరుగా వెళ్తారో వారి పనులు పూర్తిగా ప్రక్కన పెట్టి వారు డైరెక్టర్ కు వీరి అవినీతి బాగోతం బట్టబయలు చేస్తారని అనుకుని ఒకడుగు ముందుకు వేసి డైరెక్టర్ కు తప్పుడు సంకేతాలు,కులం మతం,జాతి,పార్టీ రంగులు ఇలా పులిమి వీరి తప్పులను కప్పి పుచ్చుకోవడం పరిపాటిగా మారుతుంది.ఇందుకు అనేక సాక్ష్యాలు డైరెక్టర్ దృష్టికి తీసుక వెళ్లగా ఆయన విస్తుపోవడం ఆయన వంతయింది. అలాగే ఐఎఎస్ లను కూడా బురిడి కొట్టించి తమ

అవినీతి బాగోతం బట్టబయలు కాకుండా చేసుకోగల నేర్పరులు చాలా మంది సమాచార శాఖ లో ఉండబట్టే హైకోర్టు, లోకాయుక్త లను ఆశ్రయించాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపురించింది. వాస్తవ విషయాలు తెలుసుకుని చర్యలు చేపట్టాలంటే విజిలెన్స్ లేదా ఏసీబీ అధికారుల చేత నిస్పక్ష పాత విచారణ జరిపిస్తే ఈ అవినీతి అధికార యంత్రాంగం ప్రవర్తించిన తీరు అట్లే బట్టబయలు అవుతుందనేది జగమెరిగిన సత్యం.అప్పుడు ఏ పార్టీ కి ఎవరు సానుభూతి పరులు ఉన్నారనేది మొత్తం వ్యవహారం బైటికి రావడం ఖాయం.మరి అలాంటి విచారణ జరిపించే దమ్ము ఉందా అంటే అందుకు మౌనమే సమాధానం. కారణం కొండను తవ్వి ఎలుకను పట్టిన చందాన గత ప్రభుత్వ హయాంలో సమాచార శాఖ లో వైసిపి సానుభూతి పరులు అవినీతి చేశారని ఏసీబీ కేసులు నమోదు అయ్యాయి, సిఐడి విచారణ అన్నారు.. కొంతమంది అధికారులను మాత్రమే ఉద్యోగం లేకుండా పక్కన పెట్టి ఏడాది తర్వాత బాధ్యతలలోకి తీసుకున్నారు.మరి ఆ కేసులు గోల ఏమయింది.నాడు జరిగిన అవినీతి అంతా మాసిపోయిందా ఇలా భిన్నమైన ప్రశ్నలు తలెత్తున్నాయి.అంటే ఇవన్నీ ప్రతి ప్రభుత్వం లో భజన చేసే వారికి, నజరానాలు ఇచ్చే వారికి ,సలాం కొట్టే వారికి, నేతల అడుగులకు మడుగులు ఒత్తే వారికి ఏ నియమ నిబంధనలుఅక్కర్లేదని నిరూపితం అవుతూ ఉంది.ఇలాంటప్పుడు అవినీతి అధికార వ్యవస్థ పై ఎంత గొంతు చించుకున్న ఉపయోగం లేదన్నది వాస్తవం.

## నూతన పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ప్రక్రియను

# నిర్ణీత గడువులో పూర్తి చేయాలి

**అర్జీదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలి**
**దరఖాస్తుల సులభ సమర్పణకు అన్ని చర్యలు తీసుకోవాలి**
**కలెక్టర్ డీకే బాలాజీ**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

NTR భరోసా పింఛన్ పథకం కింద నూతన పింఛన్ల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, అర్హత నిర్ధారణ, సిఫార్సు ప్రక్రియలను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు, నిర్దేశిత కాలపరిమితి ప్రకారం పూర్తి చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.నూతన పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియపై సోమవారం ఎంపీడీవోలు, డీఎల్‌డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, పీడీ–డీఆర్డీఏ తదితర అధికారులతో కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ప్రభుత్వం జారీ చేసిన Memo No.3407491/RD.I/A1/2026, తేదీ 06.09.2026 ప్రకారం నూతన పింఛన్ల దరఖాస్తులను స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్వీకరించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు e-KYC ధృవీకరణ చేపట్టాలని సూచించారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం దరఖాస్తుల పరిశీలనదరఖాస్తుల ప్రాథమిక పరిశీలన అనంతరం సాధారణ అర్హత ప్రమాణాలు, ఇప్పటికే ఉన్న పింఛనుదారుల డేటాబేస్ ఆధారంగా ధృవీకరణ చేపట్టాలి. అర్హత ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో భౌతికంగా పరిశీలించి, దరఖాస్తుదారుడి అర్హత, సమర్పించిన ధ్రువపత్రాలు, ఇతర వివరాలను ధృవీకరించాలి.భౌతిక పరిశీలన అనంతరం MPDO/ మున్సిపల్ కమిషనర్ తదితర సంబంధిత



అధికారులు దరఖాస్తులోని వివరాలు, ధ్రువపత్రాలు, అర్హత ధృవీకరణ, పింఛనుదారుల డేటాబేస్, భౌతిక పరిశీలన నివేదిక, e-KYC వివరాలను పరిశీలించి అర్హతను నిర్ణయించాలి. అర్హులైన దరఖాస్తులను తదుపరి స్థాయి ఆమోదానికి సిఫార్సు చేయాలి.MPDO/మున్సిపల్ కమిషనర్లు పింఛన్లను నేరుగా మంజూరు చేయరాదని, అర్హత కలిగిన దరఖాస్తులను మాత్ర మే సిఫార్సు చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసిం ది. తుది ధృవీ కరణ, బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోదం అనంతరం పింఛన్లు మంజూరు అవుతాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత ్వం నిర్దే శించిన కాలపరిమితి ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం నూతన పింఛన్ల దరఖాస్తుల ప్రక్రియను క్రింది కాలపరిమితిలో పూర్తి చేయాలి: సెప్టెంబర్ 7–16: దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, e-KYC ధృవీకరణ – 7 పని దినాలు

సెప్టెంబర్ 17–21: సాధారణ అర్హత పరిశీలన – 3 పని దినాలు

సెప్టెంబర్ 22–24: భౌతిక/శాఖాపరమైన పరిశీలన, అర్హత నిర్ధారణ, సిఫార్సు – 3 పని దినాలు

సెప్టెంబర్ 25–26: బడ్జెట్ ప్రతిపాదనలు, ప్రభుత్వ ఆమోద ప్రక్రియ – 2 పని దినాలు.ఈ కాలపరిమితిలో ప్రతి దశను ఎటువంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అర్జీదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలినూతన పింఛన్ కోసం దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే అర్జీదారులతో అధికారులు, సిబ్బంది అత్యంత మర్యాదపూర్వకంగా, సహాయక దృక్పథంతో వ్యవహరించాలని కలెక్టర్ డీకే బాలాజీ సూచిం చా రు.అర్జీదారులు ఎటు వంటి ఇబ్బం దులు లేకుండా దరఖాస్తులను సులభంగా సమర్పించుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియ కు సంబంధించిన సమాచారాన్ని వారికి స్పష్టంగా తెలియజేయాలని ఆదేశిం చారు. అర్హత ఉన్న దరఖాస్తుదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం న్యాయం జరిగేలా చూడటంతో పాటు, అనర్హతకు గురైన దరఖాస్తుదారులకు అందుకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ నుంచి తుది పరిశీలన వరకు మొత్తం ప్రక్రియను పారదర్శకంగా, ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండే విధంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



## కానూరు పీఏసీఎస్ మహాజన సభ రైతుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది

**కృష్ణా జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

కానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (PACS) నిర్వహించిన మహాజన సభ అత్యంత ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ హాజరయ్యారు.ఈ సందర్భంగా 459 మంది రైతులకు సంబంధించిన Rs. 5,36,780/- ల 3 శాతం వడ్డీ రాయితీ సొమ్మును గోపు సత్యనారాయణ చేతుల మీదుగా చెక్కు రూపంలో రైతుల ఖాతాలకు జమ చేశారు. అలాగే లబ్ధిదారులైన రైతులకు కౌలు కార్డులను పంపిణీ చేశారు.సమావేశంలో చర్చించిన నూతన భవన నిర్మాణం: పీఏసీఎస్ నూతన భవ న నిర్మాణ ప్రక్రియపై సమగ్ర చర్చ జరిగింది.

ఆర్థిక నివేదిక: 2025-26 సంవత్సరానికి సంబంధించిన లాభనష్టాల లెక్కలను సభ్యుల ముందుంచారు.

వాయిదా మీరిన బకాయిలు: కాలపరిమితి దాటిన బాకీల వసూలుకై చట్టపరమైన లీగల్ చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.13 నెలల్లో రూ. 2.50 కోట్ల కొత్త రుణాలు: పీఏసీఎస్ ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్సొసైటీ ప్రెసిడెంట్ గోపు ప్రతాప్ నరేష్ కుమార్ మాట్లాడుతూ, "నేను బాధ్యతలు స్వీకరించిన ఈ 13 నెలల కాలంలోనే 50 మంది రైతులకు రూ. 2,50,00,000/- (రెండు కోట్ల యాభై లక్షలు) కొత్త రుణాలు మంజూరు చేశాం. అంతేకాకుండా, సుదీర్ఘకాలంగా బకాయి ఉన్న 16 మంది రైతుల నుంచి రూ. 6,70,0 00/- ల ఓవర్‌డ్యూ బాకీలను వసూలు చేయడం జరిగింది" అని పేర్కొన్నారు.

హాజరైన ప్రముఖులు:ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు దివి మహేష్, చెక్కా నాగరాజు, సెక్రెటరీ అడపా శ్రీనివాసరావు, వీఆర్వో చలమలశెట్టి దాసు, వీఏఏ కే. స్వామి పాల్గొన్నారు.అలాగే రైతులు పీత రఘురాములు, గణపాబతుల చూడామణి, జొన్నల నాగమల్లేశ్వరరావు, గమిడి రంగారావు, సిద్దిరెడ్డి పాండురంగారావు, గోపు వెంకటరమణ, చిటికనేటి సీతారామయ్య, గోపు కనకపెద్ది రాజులు, కాళ్లపల్లి లక్ష్మీనరసింహారావు, మొటమర్రి రామకృష్ణ, మాగంటి నాగ శివ, గణపబత్తుల నాగ పాము, గమిడి రాజు, గణపబత్తుల కనకయ్య, గోపు చంద్రరావు, బొలిశెట్టి నాగరాజు, జల్లూరి శ్రీనివాసరావు, కమ్మకట్ల అశోక్, దివి ధనలక్ష్మి, బోట్ల రాజేష్, ఈమన ప్రకాశ రావు, చిమ్మట ఓంకారం, గణపబత్తుల రామకోటయ్య, దివి కృష్ణ వీర పెద్దిరాజులు మరియు ఇతర సంఘ సభ్యులు సుమారు 150 మంది వరకు పాల్గొన్నారు.

# రహదారులు, తాగునీరు ,విద్యుత్, విద్య సౌకర్యాల కల్పనకు అధిక ప్రాధాన్యత

**రూ.3.37 కోట్లతో ఆర్‌అండ్‌బీ రోడ్ల పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

నియోజకవర్గంలో రహదారులు ,విద్య, తాగునీరు ,విద్యుత్ ,గ్రామీణ మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు శ్రీరామ్ రాజగోపాల్ తెలిపారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా పెనుగంచిప్రోలు, వత్సవాయి మండల పరిధిలోని దెబ్బతిన్న ఆర్‌అండ్‌బీ రహదారుల పునర్నిర్మాణ పనులకు జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సోమవారం శంకు స్థాపన చేశారు. పెనుగంచిప్రోలు శృతి కన్వెన్షన్ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి రహదారి పునర్నిర్మాణ పనులను ప్రారంభించారు.ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదల కారణంగా నియోజ కవర్గంలోని పలు ప్రాంతాల్లో రహదారులు దెబ్బతినడంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా రహదారులను త్వరితగతిన పునరుద్ధరించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి సహకారం,



ఆర్‌అండ్‌బీ శాఖ మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయించి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు.రూ.3.37 కోట్లతో సుమారు 8 కిలోమీటర్ల మేర రహదారుల పునర్నిర్మాణం పెనుగంచిప్రోలు,వత్సవాయి మండల పరిధిలోని ముచ్చింతల, వత్సవాయి, వేమవరం, గుమ్మడిదూరు, అనిగండ్లపాడు, కాకరవాయి తదితర ప్రాంతాలను కలిపే ప్రధాన రహదారులను సుమారు రూ.3 కోట్ల 37 లక్షల వ్యయంతో, దాదాపు 8 కిలోమీటర్ల మేర పునర్నిర్మాణం చేపడుతున్నారు.ఈ రహదారుల పునర్నిర్మాణ పనులు పూర్తయితే ఆయా గ్రామాల ప్రజల కు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు, ప్రజా రవాణా వాహనాలు, ద్విచక్ర వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూర నుంది. జగ్గయ్యపేట నియోజకవర్గంలో రహదారులు, విద్య, తాగునీరు, విద్యుత్, గ్రామీణ మౌలిక వసతులు తదితర రంగాల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక శ్రద్ధతో అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంతో పాటు పనులు త్వరితగతిన జరిగేలా ఎమ్మెల్యే చొరవ చూపుతున్నారని స్థానికులు పేర్కొన్నారు. ముఖ్యంగా వరదలతో దెబ్బతిన్న రహదారుల పునర్నిర్మాణానికి ప్రాధాన్యత ఇవ్వడంపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించడం, సురక్షితమైన రాకపోకలకు రహదారులను అందుబాటులోకి తీసుకురావడం తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తెలిపారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, కూటమి ప్రభుత్వ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని ఆయన పేర్కొన్నారు._ఈ కార్యక్రమంలో ఆర్‌అండ్‌బీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెంపునకు మరింత కృషి చేయాలి

**ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు డీఈఓ యు.వి. సుబ్బారావు హితవు**



**విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత**

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం:

విద్యా ప్రమాణాలను మరింతగా పెంపొందించేందుకు ఉపాధ్యాయులు అంకితభావంతో కృషి చేసి కృష్ణాజిల్లాను విద్యారంగంలో మంచి స్థానంలో నిలపాలని జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు అన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతలను పెంపొందిం చేలా బోధనా విధానాలను మరింత మెరుగుపరచాలని సూచించారు.సోమవారం డీఈఓ ఛాంబర్‌లో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న పురిటిగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్‌లో స్కూల్ అసిస్టెంట్ డాక్టర్ ఓలేటి ఉమా సరస్వతి, ఆకునూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రాజ్యలక్ష్మి మర్యాదపూర్వకంగా డీఈఓను కలిశారు. ఈ సందర్భంగా వారిని అభినందించిన డీఈఓ మాట్లాడుతూ అవార్డు లభించడం గర్వకారణమే కాకుండా బాధ్యతను మరింత పెంచుతుందని అన్నారు."మీ ప్రతిభకు లభించిన ఈ గుర్తింపు ఇతర ఉపాధ్యాయులకు కూడా స్ఫూర్తిగా నిలవాలి. విద్యార్థులలోని అంతర్గత ప్రతిభను గుర్తించి, వారిని ప్రోత్సహిస్తూ భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలి. భావి భారత పౌరులను తీర్చిదిద్దే గొప్ప బాధ్యత ఉపాధ్యాయుల భుజస్కంధాలపై ఉంది. ఈ స్ఫూర్తితో మరింత ఉత్తమ సేవలందించి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలను అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను," అని యు.వి. సుబ్బారావు అన్నారు.ప్రభుత్వం త్వరలో విద్యావిధానంలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టనున్న నేపథ్యంలో బోధనా పద్ధతుల్లో ఆధునిక మార్పులను ఉపాధ్యాయులు అందిపుచ్చుకోవాలని సూచించారు. సింగపూర్, ఫిన్లాండ్ వంటి దేశాలకు ఉపాధ్యాయులను పంపించి అక్కడి విద్యా విధానాలు, బోధనా పద్ధతులను పరిశీలించే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఆయా దేశాల్లో అమలవుతున్న ఉత్తమ విద్యా విధానాలను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటిలో మన రాష్ట్ర పరిస్థితులకు అనుగుణమైన అంశాలను పాఠశాలల్లో సమర్థంగా అమలు చేసే దిశగా ఆలోచించాలని అన్నారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను నిరంతరం అంచనా వేస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీఈఓ సూచించారు. తరగతి గదిని కేవలం పాఠ్యాంశాల బోధనకే పరిమితం చేయకుండా, విలువలు, క్రమశిక్షణ, మానవతా దృక్పథం పెంపొందించే వేదికగా తీర్చిదిద్దాలని అన్నారు. ప్రతి విద్యార్థిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసి, వారి లక్ష్యసాధనకు ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు.పాఠశాలల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ బోధనను మరింత ఆసక్తికరంగా, సులభంగా మార్చాలని తెలిపారు. తల్లిదండ్రులతో సమన్వయం పెంచుకుని విద్యార్థుల విద్యాభివృద్ధిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా పొందిన గుర్తింపును జిల్లాలోని ఇతర ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా మార్చి, ప్రతి పాఠశాలలో విద్యా వికాసానికి నూతన ఒరవడిని సృష్టించాలని డీఈఓ ఆకాంక్షించారు.ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు డీఈఓ సూచనలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థుల సమగ్ర వికాసానికి మరింత అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. విద్యారంగంలో కృష్ణాజిల్లాను ముందంజలో నిలిపేందుకు సమష్టి కృషి చేస్తామని పేర్కొన్నారు.

# కూటమి పాలనలో మున్సిపాలిటీ లో అభివృద్ధి అటకెక్కింది





**స్థానిక సంస్థల ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ విజయం ఖాయం**
**కాంగ్రెస్ ఇంచార్జ్ తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

కూటమి పాలనలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో అభివృద్ధి అటకెక్కిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వర రావు విమర్శించారు.జగ్గయ్యపేట పట్టణంలో రెండో రోజు "గడపగడపకు ప్రజా పోరుబాట" కార్యక్రమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం ఉత్సాహంగా నిర్వహించారు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్‌ఛార్జ్ తన్నీరు నాగేశ్వర రావు ఆధ్వర్యంలో పట్టణంలోని 13వ వార్డులో ప్రతి గడపను తట్టి ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు._ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూవైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో జగ్గయ్యపేట మున్సిపాలిటీలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రా లను ప్రతి ఇంటికి అందజేస్తున్నామని తెలిపారు.

గత ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి మౌలిక వసతులను మెరుగుపరిచామని, ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేశామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ఆయన విమర్శించారు.

గతంలో అభివృద్ధి పనులతో ముందుకు సాగిన మున్సిపాలిటీ నేడు నిర్లక్ష్యానికి గురవుతోందని, పారిశుధ్యం పడకేసిందని, రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల విషయంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజ ల సమస్యలను తెలుసుకోవడానికి కార్యాల యాల్లో కూర్చుని ప్రకటనలు చేయడం కాదని, ప్రజల గడప వద్దకు వెళ్లి వారి కష్టాలను కళ్లారా చూడాలనే ఉద్దేశంతోనే "గడప గడపకు ప్రజా పోరుబాట" చేపట్టామని తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు.

ప్రతి వార్డులో ప్రజలను కలుస్తూ వారి సమస్యలను నమోదు చేసుకొని, ప్రజల పక్షాన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయ పతాకం ఎగరవేయడం ఖాయమని తన్నీరు నాగేశ్వరరావు ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు గత పాలనను, ప్రస్తుత కూటమి పాలనను బేరీజు వేసుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ప్రజా తీర్పు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా ఉంటుందని అన్నారు.

ప్రజల సమస్యలను విస్మరిస్తే రాబోయే ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్, వార్డ్ అధ్యక్షులు ఆటిపాముల వెంకన్న, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు నాయకులు, పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి

**4**

మంగళవారం 8 సెప్టెంబరు 2026


## ఏలూరు డివిజన్ల విభజనపై గందరగోళం

### -సర్వే నంబర్లతో సరిహద్దులు ఇవ్వడంపై రెడ్డి అప్పలనాయుడు అసంతృప్తి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

మున్సిపల్ కార్పొరేషన్‌లో డివిజన్ల విభజనపై గందరగోళం నెలకొంది.50 డివిజన్లను 62 డివిజన్లుగా విభజిస్తూ సర్వే నంబర్ల ఆధారంగా సరిహద్దులు నిర్ణయించడం సరైన విధానం కాదని ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్,జనసేన ఏలూరు నియోజకవర్గ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు అసంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక ఇరిగేషన్ అతిథి గృహంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, సర్వే నంబర్లతో కాకుండా డోర్ నంబర్లు, వీధులు, కాలనీల పేర్ల ఆధారంగా డివిజన్ సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించాలని కోరారు.ఈ అంశంపై జనసేన నాయకులు, జనసైనికులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరి సాయి తేజస్విని,నగిరెడ్డి కాశి నరేష్,జనసేన రవి, జనపరెడ్డి తేజ ప్రవీణ్,పైడి లక్ష్మణరావు,నూకల సాయి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఏలూరు కండ్రి గూడెం వద్ద 12 క్వింటాళ్ల అక్రమ రేషన్ పట్టివేత.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఆకలి తీర్చాలని ఉద్దేశంతో రేషన్ బియ్యాన్ని అందిస్తుంది.కానీ కొంతమంది వారి ధనార్జన కోసం ఈ బియ్యాన్ని అక్రమ మార్గంలో తరలిస్తున్నారు. ఏలూరు కండ్రి గుడెం వద్ద దెందులూరు కు చెందిన తాళ్లూరి నాగరాజు అనే వ్యక్తి 12 క్వింటాలు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నాడన్న అనే పక్కా సమాచారంతో రెవెన్యూ డిపార్ట్మెంట్ డిటి రమేష్, విజిలెన్స్ ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో పట్టుబడిన తాళ్లూరి నాగరాజు పై 6ఏ, 7ఐ సెక్షన్ల ప్రకారం అధికారులు కేసులు నమోదు చేశారు.రెండు నెల క్రితం కూడా ఇతను వద్దనుండి అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్నారు. అప్పట్లో కేసు కూడా అధికారులు నమోదు చేశారు.అయిన ఇప్పటివరకు ఈ అక్రమ రేషన్ వ్యాపారాన్ని చేస్తూనే ఉన్నాడు.ఈ అక్రమ రేషన్ వ్యాపారం చేసే వారిపై కఠినమైన చట్టాలు లేకపోవడం వల్ల ఈ అక్రమ రేషన్ వ్యాపారం కొనసాగిస్తూనే ఉంటున్నారు.దీనిపై కఠినమైన చట్టాన్ని తీసుకురావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

### జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా

## అవార్డు పొందిన నందినికి విద్యార్థులచే చిరు సత్కారం



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు పట్టణ పరిధిలో గలజి వి ఎస్ వి ఆర్ ఎం మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డు ను కలెక్టర్ ద్వారా అందుకున్న నందిని టీచర్ కి విద్యార్థులు చిరు సత్కారం నిర్వహించి ఘనంగా అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నందినికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి ఆమె అందిస్తున్న సేవలను కొనియాడారు. విద్యార్థులలో విద్యా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆమె చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, మధుసూదన్ రెడ్డి.లీలా కుమారి పాల్గొని నందిని ని అభినందించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయురాలికి శాలువ తో సత్కరించారు పాలకొల్లు మండల విద్యాశాఖ అధికారులు గుమ్మల్ల వీరస్వామి. ఆర్ శర్మ ఆమె మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

### సీనియర్ పాత్రికేయుడు

## రంగస్థలం నటుడు మానాపురం సత్యనారాయణను ఘనంగా సత్కారం

**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**



వాసవి క్లబ్ వారోత్సవాలు. ప్రజా సమస్యలు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అవి పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల పాత్ర సమాజంలో అత్యంత ప్రాముఖ్యత కలిగినదని వాసవి క్లబ్ పాలకొల్లు డైమండ్ అధ్యక్షులు, నాళం నాగ శ్రీనివాస్ గుప్త ,అన్నారు. వాసవి క్లబ్ వారో త్సవాల్లో భాగంగా సీనియర్ పాత్రికేయుడు రం గస్థలం నటుడు మానాపురం సత్యనారాయ ణను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా వాసవి క్లబ్ వారోత్సవాల్లో భాగంగా పాత్రికేయ లను సన్మానిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో క్లబ్ కార్యదర్శి గమని కేశవ, కోశాధికారి దేవత వెంకట్రావు, క్రియాశీలక సభ్యులు కుసుమంచి సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## వీధిలైట్లు వెలిగించండి సారు.

**ప్రజాభూమి ప్రతినిధి-పెదపాడు**

ఏలూరు జిల్లా పెదపాడు మండలం తోటగూడెం గ్రామంలో గ్రామంలో గల కాలువ గట్టున ఉన్న ఆంజనేయ స్వామి గుడి సెంటర్లో వీధిలైట్లు వెలగకపోవడంతో ప్రజలు గత పది రోజులు నుంచి ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో గల చిన్నపిల్లలు వృద్ధులు లైట్లు వెలకపోవటంతో చీకట్లోనే ప్రయాణం సాగించాల్సి వస్తుంది.రాత్రి సుదూర ప్రాంతాల నుంచి ఈ గ్రామం నుంచి రాకపోకలు సాగించే వాహనదారులు సైతం లైట్లు వెనక పోవడం వల్ల ప్రయాణానికి రోడ్డు మార్గాన్ని అన్వేషించడంలో ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో పంచాయతీ అధికారులు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ఉద్యోగుల పక్షాన ఉండే ఫ్రెండ్లీ ప్రభుత్వం మాది.

### మంత్రి నిమ్మలరామానాయుడు.



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు జేఏసీ ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర జేఏసీ నాయకులతో తో చర్చలు జరిపారు అనంతరం సానుకూలమైన వాతావరణంలో చర్చిలు ఫలప్రదం అవడంతో చంద్రబాబు నాయుడు రాష్ట్ర ఉద్యోగులకు పిఆర్సి కమిటీ ఏర్పాటు చేయుటకు అంగీకరించి. రెండు డి ఏ లను. ఒక సరెండర్ లీవ్ ను. అదనంగా పోలీస్ డిపార్ట్మెంట్ వారికి ఒక సరెండర్ లీవ్ ను ప్రకటించి.పెన్షనర్స్ కు అదనపుక్వాంటం ఆఫ్ పెన్షను పెంచే విధంగా చర్యలు తీసుకున్నందుకు గాను రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కి కృతజ్ఞతాభివందనములు తెలియజేసే కార్యక్రమంలో భాగంగా స్థానికంగా రాష్ట్ర జల వణరుల శాఖ మాత్యులు డాక్టర్ నిమ్మల రామానాయుడు ను కలిసి జేఏసీ నాయకులు కృతజ్ఞత అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వం వేరు కాదని. ఉద్యోగులతో ఎప్పుడు ఫ్రెండ్లీగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించుటలో ప్రభుత్వం ముందుకు నడుస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇచ్చుట మరియు వారి యొక్క ఆర్థిక.ఆర్థికేతర సమస్యలను పరిష్కరించుటలో చంద్రబాబు నాయుడు కృతనిత్యంతో ఉన్నారని రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొల్లు జేఏసీ అధ్యక్షుడు గుడాల హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుతం రెండు డిఎ లను ప్రకటించారని అలాగే పిఆర్సి కమిటీని ఏర్పాటు చేసిన అనంతరం ఐఆర్ ను ప్రకటించి.మిగిలిన డీఏలను కూడా విడుదల చేయాలని కోరారు. అలాగే కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్ చేయుట. సచివాలయం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుటకు ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ కార్యదర్శి క్రాంతికుమార్. ఎం .వి రాజ శేఖర..కె.పెద్దిరాజు. జి శ్రీనివాస్ వర్మ.మజ్జి శ్రీనివాస్.జయబాబు.మరియు ఎన్ జి జి ఓ నాయకులు కే బి కే ఎస్ రమేష్ రెడ్డి, గుబ్బల ప్రసాద్. అనురాధ. గాయత్రి. సతీష్ రెడ్డి. రాజేష్. అంగర క్రాంతి కుమార్.బాలచంద్రుడు.నాగరాజు. తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం

### బొలిశెట్టి శ్రీనివాస్



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన, ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఏలూరు పార్లమెంట్ స్థానిక సంస్థల ఎన్నికల సమన్వయకర్తగా నియమితులైన ఆయన సోమవారం ఏలూరు ఇరిగేషన్ గెస్ట్‌హౌస్‌లో సమన్వయ కమిటీ, సపోర్టింగ్ టీం సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.నియోజకవర్గాల వారీగా పార్టీ బలం,స్థానిక పరిస్థితులు,ఎన్నికల కార్యాచరణపై చర్చించారు.జనసేన, కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయంతో ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఈ నెల 9న మంగళగిరిలో నిర్వహించనున్న అవగాహన,మార్గదర్శక కార్యక్రమానికి కమిటీ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.ఈ సమావేశంలో రెడ్డి అప్పలనాయుడు,నారా శేషు,కస్తూరి సాయి తేజస్విని,వలవల తాతాజీ, తిరుపతి వాసు,జె. బిపిన్ కుమార్ పాల్గొన్నారు.

## జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ సమన్వయ కమిటీసభ్యునిగా తులా



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

జనసేన పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సమన్వయ కమిటీలను నియమించింది.స్థానిక సంస్థల ఎన్నికల విధివిధానాల కోసం నరసాపురం పార్లమెంటునియోజ కవర్గం సమన్వయ కమిటీలో పాలకొల్లు నియోజకవర్గానికి తులా రామలింగేశ్వ రరావును నియమించినట్లు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది.స్థానిక సంస్థల ఎన్నికలలో విధి విధానాలు, చేపట్టబోయే అంశాలు, నిర్వహణ తదితర అంశాలు ఈ కమిటీ చూస్తుంది. పార్టీలో చేస్తున్న సేవలను గుర్తించి నాకు బాధ్యతలు అప్పచెప్పిన జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి ధన్యవాదములు తెలిపారు.

## పెన్షన్లపై కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్.



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం.**

పెన్షన్ లపై కూటమి ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్ డిమాండ్ చేశారు. బుట్టాయిగూడెంలో సోమవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు 50 ఏళ్లు వయసు నిండిన ఎస్సి, బిసి, పేద వర్గాల పెన్షన్ లపై చేసిన హామీలను ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, మూడు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ నెరవేర్చకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా 50 ఏళ్లు దాటిన ఎస్సీ బీసీలకు పెన్షన్ నమోదు చేయాలని లేని పక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వాన్ని వ్యతిరేకించే అవకాశం ఉందని ఫ్రాన్సిస్ అన్నారు. నెరవేర్చలేని హామీలతో ప్రజలను మోసం చేసిన ఏ ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో కొనసాగలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలని, లేని పక్షంలో ఎస్సీ బీసీ పేదలను ఐక్యం చేసి మండల కేంద్రాల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలి

### కలెక్టర్:ఆర్. మహేష్ కుమార్.



**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం అంబాజీపేట మండలం కే పెదపూడి గ్రామంలో పంచాయతీ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, ప్రజల రాకపోకలు, పార్కింగ్, వైద్య, అగ్నిమాపక తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పరిశీలించి, శాఖల వారీగా అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని ఆదేశించారు.హెలీప్యాడ్, సభా వేదిక, ప్రభుత్వ స్టాళ్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశ ప్రాంతాలకు వేర్వేరుగా ప్రత్యేక అధికారులను ఇన్‌ఛార్జులుగా నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షిస్తూ, రేపు మధ్యాహ్నానికల్లా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి సభకు హాజరయ్యే ప్రజలు, లబ్ధిదారుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులను ఆదేశించారు. సభా సమయానికి 45 నిమిషాల నుంచి గంట ముందు మాత్రమే ప్రజలను వేదిక వద్దకు చేర్చాలని, ఎక్కువసేపు ఎండలో వేచి ఉండే పరిస్థితి కల్పించవద్దని సూచించారు.

ప్రజలకు తాగునీరు, అవసరమైన మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి కాన్వాయ్ రాకపోకలకు, సాధారణ ప్రజల వాహనాల రాకపోకలకు వేర్వేరు మార్గాలను ఏర్పాటు చేయాలని, వాహనాల పార్కింగ్‌కు స్పష్టమైన ప్రదేశాలను గుర్తించి ముందస్తు ఏర్పాట్లు చేయాలని డీఎస్పీని ఆదేశించారు.ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన బారికేడింగ్, పటిష్టమైన భద్రతా బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ముఖ్యంగా హెలీప్యాడ్ వద్ద ఏర్పాటు చేసే మెష్ బారికేడింగ్ పనులను పక్కాగా పూర్తి చేసి, భద్రతా ప్రమాణాలను పాటించాలని సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సభా వేదిక, హెలీప్యాడ్ వద్ద అత్యాధునిక అంబులెన్సులు, సరిపడా వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని డి. మ్. అండ్ హెచ్. ఒ.ను కలెక్టర్ ఆదేశించారు. వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక శాఖ తగినన్ని ఫైర్ ఇంజిన్లను సిద్ధంగా ఉంచుకుని అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.పర్యటన ఏర్పాట్ల పేరుతో పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. భారీ వృక్షాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నరకరాదని, ఏర్పాట్లకు అవరోధంగా ఉన్న చిన్నపాటి పొదలను మాత్రమే అవసరమైన మేరకు తొలగించాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను శాఖల వారీగా సమన్వయం చేసుకుంటూ నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో కొత్తపేట ఆర్డిఓ జీవీవి సత్యనారాయణ అంబాజీపేట తాసిల్దార్ చిన్నబాబు, వైద్య శాఖ అధికారి దుర్గారావు, అగ్నిమాపక శాఖ అధికారి పార్థసారథి రవాణా శాఖ అధికారి వెంకటేశ్వరరావు, ఏపీఎస్ఆర్టీసీ అధికారి సత్యనారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీదారులు సంతృప్తిని చెందేలా స్వీకరించిన అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు, జిల్లా కలెక్టరేటు గోదావరీ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ( మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్.శ్రావణ్ కుమార్ రెడ్డి, ఇన్చార్జి డిఆర్వో, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు ఎల్.దేవకీదేవి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, ఆర్డీవో లు కె.లక్ష్మీప్రసన్న, యం.వి. రమణ లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ధరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధేశించిన సమయంలోగా శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పిజిఆర్ఎస్ (మీ కోసం), రెవిన్యూ క్లినిక్ లు నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి, మార్గదర్శకాలను తప్పక పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలోకి వెళ్ళి వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్మెంటు ఇవ్వాలని, పరిష్కారంలో నిర్లక్ష్యం అలసత్వం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఒకసారి వచ్చిన ఫిర్యాదు మరలా రాకుండా అధికారులు అత్యంత బాధ్యతతో చక్కని పరిష్కారం చూపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు అధికారులు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

కాకినాడ, తూర్పుగోదావరి


మంగళవారం 8 సెప్టెంబరు 2026

# తక్షణ పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

- తక్షణ పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి
- కలెక్టర్: ఆర్. మహేష్ కుమార్.

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**

ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి, తక్షణ పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని, పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన అర్జీలను తప్పనిసరిగా నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం డా.బీఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం అమలాపురం కలెక్టరేట్ గోదావరి భవన్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్.. జాయింట్ కలెక్టర్ వైఖోమ్ నైడియ దేవీ, డీఆర్వో వి.సుబ్బారావు, ఎస్డీసీ అచ్చుతాకుమారి, డీఆర్డీఏ పీడీ డి.రాంబాబు, డ్వామా పీడీ జీఎస్.రామ్ గోపాల్, సమగ్ర శిక్ష ఏపీడీ మమ్మి, డీఎల్డీవో విజయ్ భాస్కర్ తదితరులతో కలిసి జిల్లా నులుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు, దరఖాస్తులు స్వీకరించారు. భూ రికార్డు ఆన్ లైన్ లో నమోదు, రీ సర్వే, భూ ఆక్రమణలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, పారిశుధ్యం, మురికి కాలువలకు పుడికతీత, ఇంటిస్థలం, గృహం, పింఛను, సదరం సర్టిఫికెట్, రోడ్లు మంజురు వంటి అంశాలపై మొత్తం - 245 అర్జీలు అందాయి. ఈ అర్జీలను సంబంధిత అధికారులకు సూచిస్తూ సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మకంగా



పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టి తక్షణ పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వివిధ శాఖల్లో నమోదైన అర్జీలపై వెంటనే స్పందించి, క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. అర్జీదారుల సంతృప్తికరమైన పరిష్కారాలు అందించేందుకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. పరిష్కరించిన అర్జీల నివేదికలను సక్రమంగా ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రజలు తమ ఫిర్యాదుల కోసం 1100 టోల్ ఫ్రీ నెంబర్, మీకోసం ఆన్ లైన్ పోర్టల్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, అలాగే అర్జీల పరిష్కార పురోగతిని నేరుగా తెలుసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజల తమ సమస్యలపై తమ పరిధిలోని డివిజన్, మండల, స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయంలో స్థాయిలలో అధికారులకు సమర్పించవచ్చని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సేవలను జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ కోరారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలకు బడుగువానిలంకకు రూ.50 లక్షలు

**పుష్కర ఘాట్‌కు పక్కా సిమెంట్ రోడ్లు, మినీ కల్వర్టు నిర్మాణం.**

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

వచ్చే ఏడాది జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలోని ఆలమూరు మండలం బడుగువానిలంక పుష్కర ఘాట్ అభివృద్ధికి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ పుష్కర ఘాట్ ప్రాధాన్యతను ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో ఈ నిధులు మంజూరైనట్లు తెలిసింది. త్వరలోనే అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి. ఈ నిధులతో బడుగువానిలంక గయాల నుంచి పుష్కర ఘాట్ వరకు ఉన్న సుమారు 230 మీటర్ల గ్రావెల్ రోడ్డును సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేయనున్నారు. అలాగే వరదల సమయంలో నీరు నిలిచిపోయే లోతట్టు ప్రాంతంలో తూరలు ఏర్పాటు చేసి మినీ కల్వర్టును నిర్మించనున్నారు. అదనంగా పుష్కర ఘాట్ వద్ద మరో 100 మీటర్ల మేర సిమెంట్ రోడ్డును పొడిగించనున్నారు. 2015 గోదావరి పుష్కరాల సందర్భంగా ఈ ఘాట్‌లో ప్రతిరోజూ వేలాది మంది భక్తులు పుష్కర స్నానాలు చేసిన విషయం తెలిసిందే. రాజమహేంద్రవరం అఖండ గోదావరికి సమీపంలో ఉండటంతో పాటు చెముడులంక నాలుగు లైన్ల జాతీయ రహదారికి కేవలం కిలోమీటర్నర దూరంలో పచ్చని పంట పొలాల మధ్య ఉన్న ఈ ఘాట్ భక్తులకు ఆహ్లాదకరమైన అనుభూతిని కలిగిస్తుందని స్థానికులు చెబుతున్నారు. ఇటీవలే చెముడులంక ఏటిగట్టు వద్ద రూ.30 లక్షలతో తారు



రోడ్డు నిర్మాణానికి కూడా ఎమ్మెల్యే నిధులు మంజూరు చేయించారు.

రానున్న గోదావరి పుష్కరాల నాటికి చెముడులంక, బడుగువాని లంక ప్రాంతాల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ఎమ్మెల్యే సంకల్పంతో ఉన్నట్లు సమాచారం. పుష్కరాల సందర్భంగా దేశ విదేశాల్లో ఉద్యోగాలు, వ్యాపారాలు చేస్తున్న గ్రామస్థులు సొంత ఊర్లకు చేరుకుని పన్నెండేళ్లకోసారి వచ్చే ఈ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు సిద్ధమవుతున్నారని స్థానికులు పేర్కొన్నారు

# ఏలూరు మేయర్, జడ్పీ చైర్మన్ పదవులు బీసీలకే కేటాయించాలి

- స్థానిక సంస్థల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- జిల్లా బీసీ సంక్షేమ సంఘం రౌండ్ టేబుల్ సమావేశంలో డిమాండ్.

**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

ఏలూరు నగర మేయర్, జిల్లా పరిషత్ చైర్మన్ పదవులను బీసీలకు కేటాయించాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఏలూరు జిల్లా శాఖ డిమాండ్ చేసింది.ఏలూరులోని లేడీస్ క్లబ్ మీటింగ్ హాల్‌లో జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ కుల సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు లక్కోజు రాజగోపాలాచారి (గోపి) అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొని తమ సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యంపై చర్చించారు.సమావేశంలో 50



శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని రాజకీయ పార్టీలను డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను ఏ, బీ, సీ, డీ వర్గీకరణ విధానంలో అమలు చేసి, అట్టడుగు స్థాయిలో ఉన్న బీసీ కులాలకు కూడా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలు, జడ్పీటీసీ తదితర స్థానాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని సమావేశం కోరింది. ముఖ్యంగా సంచార జాతులకు రాజకీయ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించేలా ప్రభుత్వం, రాజకీయ పార్టీలు చర్యలు తీసుకోవాలని కోరారు. బీసీల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం కోసం సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షు లు వై. నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎలగల నూకాలమ్మ, ఏలూరు జనసేన పార్టీ ఇన్‌చార్జి, ఆర్టీసీ రీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ ఘంటసాల వెంకటలక్ష్మి, రాష్ట్ర బీసీ నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ గురుమూర్తి, రాష్ట్ర బీసీ జేఏసీ అధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు, రాష్ట్ర బీసీ ఎంప్లాయీస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఎస్.వి.ఆర్. విఠల్‌కుమార్, రాష్ట్ర బీసీ సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, యువజన అధ్యక్షులు బాయి వెంకట్రావు, కుప్పాల ఆంజనేయులు, అంబిరెడ్డి రంగం ముత్యాలు, రాష్ట్ర బీసీ జేఏసీ ఉపాధ్యక్షులు ఉక్కుసూరి గోపాలకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ధర్మపీఠం ప్రధాన సంచాలకులు అప్పలభక్తుల శివశ్రీ, యువజన నాయకులు ఈదలాడ ఉమామహేశ్వరరావు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.జిల్లాలోని సుమారు 40 బీసీ కుల సంఘాల నాయకులు సమావేశానికి హాజరై తమ కులాల సమస్యలు, రాజకీయ ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎదురవుతున్న సమస్యలపై చర్చించారు.

# కుష్టు వ్యాధి నిర్మూలన ఇంటింటి సర్వే గోడపత్రిక ఆవిష్కరణ.

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు, జిల్లాలో కుష్టు వ్యాధిని సమాజం నుండి తరిమేయ్యాలని, ప్రాథమిక దశలోనే గుర్తించి, అవసరమైన వైద్యసేవలు, వైద్యచికిత్సలు అందించేందుకు చేపడుతున్న ఇంటింటి సర్వేను జిల్లా ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సూచించారు. జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, కుష్టునివారణ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీ నుండి 29వ తేదీ వరకు 14 రోజులు పాటు ఇంటింటి కుష్టువ్యాధి నిర్మూలన సర్వేగోడ పత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో కుష్టువ్యాధి నిర్మూలన ఇంటింటి సర్వే ఇంటింటికీ వెళ్ళి నిర్వహించే సర్వేలో సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. చర్మంపై కనిపించే అనుమానాస్పద మచ్చలు, పొక్కులు,రంగు మార్పులు, స్పర్శతగ్గడం వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా సర్వే సిబ్బందికి తెలియచెయ్యాలని సూచించారు. అనుమానిత కేసులను గుర్తించి దగ్గరలో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల్లో చర్మవ్యాధులు, ముఖ్యంగా కుష్టువ్యాధిపై ఉన్న అపోహలను తొలగించి, వ్యాధి ప్రారంభదశలోనే గుర్తించి చికిత్స అందించడం ద్వారా పూర్తిగా నయం చేయవచ్చనే విషయంపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సర్వే సందర్భంగా



ఆరోగ్య సిబ్బంది అడిగే వివరాలను ప్రజలు అందించి, కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని జిల్లా కలెక్టరు విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో సర్వే సజావుగా జరిగేలా సంబంధిత శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేయ్యాలని, సర్వే లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వేలో వైద్యఆరోగ్యశాఖ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, కుష్టు నివారణ శాఖ సిబ్బందితో పాటు 1785 మంది ఆశా వర్కర్లును ఇంటింటి సర్వేలో పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె. అభిషేక్ గౌడ, అసిస్టెంటు కలెక్టరు సి.హెచ్. శ్రావణ్ కుమార్ రెడ్డి, నూజివీడు సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వైద్యఆరోగ్య అధికారి డా.యు. శోభ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, కుష్టు నివారణ అధికారి డా.యన్. లక్ష్మీనారాయణ, ఫిజియో థెరపిస్ట్ డా.వై.యస్. చక్రధర్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా కొవ్వలి బాబురావు


**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండల మాజీ బీజేపీ అధ్యక్షుడు కొవ్వలి బాబురావును బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ పార్టీ నాయకత్వం తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు గ్రామస్థా యి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, జిల్లా అధ్యక్షుడు చౌటపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు జి.ఆర్.కె. రంగారావులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త పింఛన్లపై ఎంపీడీవో అబ్దుల్ సలాం క్షేత్రస్థాయి పరిశీలన

**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి సచివాలయంలో సోమవారం కొత్తగా మంజూరైన పింఛన్లకు సంబంధించి ఎంపీడీవో అబ్దుల్ సలాం పరిశీలన నిర్వహించారు. అర్హత కలిగిన లబ్ధిదారుల వివరాలు, ధ్రువపత్రాలు, పింఛన్ మంజూరు ప్రక్రియను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ నిబంధనల మేరకు పింఛన్ అందేలా పారదర్శకంగా పరిశీలన పూర్తి చేయా లని, వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కొత్త పింఛన్ల ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేసి లబ్ధిదారులకు ప్రయోజ నం అందేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.

## చాట్రాయిలో శ్రీకృష్ణ ఆలయ నిర్మాణం



**ప్రజా భూమి ప్రతినిధి-చాట్రాయి.**

చాట్రాయి గ్రామంలో యాదవ బజారులో సోమవారంఉదయం శ్రీ కృష్ణ ఆలయం , శ్రీ అయ్యప్ప స్వామి శబరి పీఠం శంకుస్థాపన కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి.టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ శాసన సభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు . శ్రీకృష్ణ భక్తులతో కలిసి ఆలయ నిర్మాణ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, శ్రీకృష్ణ ఆయప్ప స్వామి భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వాడపల్లి ఆలయ పార్కింగ్‌లో బైక్ చోరీల మిస్టరీ వీడింది

**11 మోటార్ సైకిళ్ల స్వాధీనం.. నిందితుడి అరెస్టు.**



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో వరుసగా జరుగుతున్న ద్విచక్ర వాహనాల చోరీల కేసులను ఆత్రేయపురం పోలీసులు ఛేదించారు. ఒక నిందితుడిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 11 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట సబ్‌డివిజన్ డీఎస్పీ ఎస్. మురళీమోహన్, రావులపాలెం రూరల్ సీఐ చి. విద్యాసాగర్ పర్యవేక్షణలో ఆత్రేయపురం ఎస్ఐ ఎస్. రాము ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం లొల్ల న్యూ బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రావులపాలెం వైపు నుంచి వేగంగా వస్తున్న ఓ వ్యక్తి పోలీసులను గమనించి పరారయ్యేందుకు ప్రయత్నించగా వెంటాడి పట్టుకున్నారు. విచారణలో అతను అంబటి సత్యనారాయణ (49), తండ్రి కోటి సూర్యచంద్ర ప్రకాష్ నాయుడు, కాపు సామాజిక వర్గానికి చెందినవాడు. సఖినేటిపల్లి మండలం, సఖినేటిపల్లి లంక గ్రామం, అడ్డపుంత (డోర్ నెం. 2-250) నివాసి గా గుర్తించారు. ఇతను కోనసీమ తిరుమల వాడపల్లిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పార్కింగ్ ప్రాంతంలో కొద్ది రోజులుగా ద్విచక్రవాహనాలను దొంగిలించి వాటిని విక్రయిస్తున్నట్లు విచారణ లో అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడి వద్ద నుంచి 11 మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం అతన్ని కొత్తపేట న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు పోలీసులు వెల్లడించారు.

## అర్హులందరికీ పెన్షన్లు: ఎంపీ పుట్టా మహేష్ కుమార్

**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**



అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. కొత్తగా ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కోసం సెప్టెంబర్ 7 నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందన్నారు.వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు,గీత,చేనేత కార్మికులు,డప్పు కళాకారులు,చర్మకారులు, ట్రాన్స్‌జెండర్ వర్గాల్లో అర్హులైన వారు సెప్టెంబర్ 16లోపు ధృవీకరణ పత్రాలతో స్వర్ణ గ్రామ/వార్డు కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.అర్హత ఉన్న వారికి వచ్చే నెల నుంచే కొత్త పెన్షన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఎంపీ తెలిపారు.

## ఆత్మవిశ్వాసంతో దివ్యాంగులు స్వశక్తిమంతులు కావాలి



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతూ స్వశక్తిమంతులుగా ఎదగాలని విశ్రాంత ఏపీ జెన్‌కో పవర్ ఇంజినీర్ల బృంద ప్రతినిధి వై. కుమారస్వామి అన్నారు. తోటపల్లి హీల్ కృత్రిమ అవయవ కేంద్రంలో విశ్రాంత ఏపీ జెన్‌కో పవర్ ఇంజినీర్ల బృందం సహకారంతో కృష్ణా, ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన ఐదుగురు దివ్యాంగులకు కృత్రిమ కాళ్లను అందజేశారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ హీల్ వంటి స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న కృత్రిమ అవయవాలను సద్వినియోగం చేసుకుని దివ్యాంగులు తమ జీవితాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని సూచించారు.హీల్ సీఈఓ కూరపాటి అజయ్‌కుమార్ మాట్లాడుతూ వివిధ సంస్థలు, దాతల సహకారంతో ఇప్పటివరకు 921 మందికి కృత్రిమ కాళ్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండవ వెంకటేశ్వరరావు, ఎం. సత్యనారాయణరావు, ఆలేటి శ్రీహరి, ఏ. లక్ష్మీనారాయణ, ఆర్. ప్రభాకరరావు, జి. జనార్దనరావు, జి. శ్రీరాములు, ఇందిరాదేవి, హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

మంగళవారం 08 సెప్టెంబరు 2026

# హెచ్ ఎల్ సి నీరు వేలాది మంది రైతుల జీవనాధారం రాజకీయ అంశం కాదు

## ఎం.వి.ఆర్ డ్యామ్ కు నీరు రావాలి హెచ్ ఎల్ సి దిగువ ఆయకట్టుకు నీరు చేరాలి-మాజీమంత్రి డాక్టర్ నాకే శైలజనాథ్

ప్రజా భూమి శింగనమల

శింగనమల నియోజకవర్గం లోని హెచ్ ఎల్ సి దిగువ ఆయకట్టు ప్రాంతాలకు, తాడిపత్రి బ్రాంచ్ కెనాల్, సుబ్బరాయ సాగర్‌కు తక్షణం సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రైతులతో కలిసి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ ఎండిన పంటలను చేతబట్టి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షులు వై నారాయణ రెడ్డి నార్పల సత్యనారాయణ రెడ్డి వైస్సార్సీపీ స్టేట్ పార్లమెంట్ సెక్రటరీ , రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి తరిమెల వంశీ గోకుల్ రెడ్డి , రైతువిభాగం శ్రీరామ్ రెడ్డి మండల్ కన్వీనర్లు అలుమూరు పరాధంరెడ్డి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని రైతుల నీటి హక్కు కోసం తమ సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ... హెచ్ ఎల్ సి నీరు వేలాది మంది రైతుల జీవనాధారం రాజకీయ అంశం కాదు రైతు బతుకు సమస్య అని స్పష్టం





చేశారు. వర్షాలు లేక బోర్లు ఎండిపోతున్నాయి. మెట్ట భూముల్లో పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికే సాగులో ఉన్న చీని, ఇతర ఉద్యాన పంటలను కాపాడుకోవడానికి రైతులు ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేస్తూ తీవ్ర ఆర్థిక భారాన్నిఎదుర్కొంటున్నారు

భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో గ్రామాల్లో తాగునీరు, పశువులకు నీటి సమస్య కూడా తీవ్రమవుతోంది.

అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించి హెచ్ ఎల్ సిచివరి ఆయకట్టు రైతులకు న్యాయం చేయాలని, డ్యామ్ నీటి లభ్యత, నిల్వలు, విడుదలపై తక్షణ సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు.

మా డిమాండ్ ఒక్కటే...

నీరు ఉన్నప్పుడు రైతుకు ఎందుకు నీరు ఇవ్వరు? హక్కుగా రావాల్సిన నీటిని ఎందుకు అడ్డుకుంటారు?

రైతు పంట ఎండిపోతే అది రైతు తప్పు కాదు. సకాలంలో నీరు అందకపోవడం వ్యవస్థ వైఫల్యం!

శింగనమల నియోజకవర్గానికి రావాల్సిన హెచ్ ఎల్ సి నీటిని న్యాయబద్ధంగా అందించి డ్యామ్‌కు నీరు హెచ్ ఎల్ సి దిగువ ఆయకట్టుకు సాగునీరు గ్రామాలకు తాగునీరు పశువులకు నీరు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఇది రాజకీయ డిమాండ్ కాదు... రైతు బతుకు కోసం చేస్తున్న పోరాటం ఇది నీటి హక్కు కోసం చేస్తున్న ఉద్యమం! రైతుకు నీరు అందే వరకు మా గళం ఆగదు! "నీరు రైతు హక్కు -- రైతు బతుకు ప్రభుత్వ బాధ్యత!"

# కల్లుమడి చిన్నారులకు సి ఎస్ జి కేర్ ఇండియా చేయూత

## రూఫ్ షెడ్, వాటర్ డిస్పెన్సర్, ఇన్వర్టర్ సదుపాయాల కల్పన

ప్రజా భూమి శింగనమల

మండలం పరిధి కల్లుమడి గ్రామంలో విద్యార్థుల సంక్షేమం, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం లక్ష్యంగా సి ఎస్ జి కేర్ ఇండియా టీం బెంగళూరు కల్లుమడి మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాలకు చేయూత అందించింది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం సౌకర్యవంతంగా చేసుకునేందుకు రూఫ్ షెడ్ ఏర్పాటు






చేయడంతో పాటు, చిన్నారుల మంచినీటి అవసరాలను తీర్చేందుకు వాటర్ డిస్పెన్సర్ అందించారు. అలాగే పాఠశాల విద్యా అవసరాల కోసం ఇన్వర్టర్ సదుపాయం కూడా కల్పించారు. ఈ కార్యక్రమంలో సి ఎస్ జి కంపెనీ ప్రతినిధులు కళ్యాణ్ కుమార్, పాండురంగయ్య, శ్రీధర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్, అలాగే ఎన్. విష్ణువర్ధన్ రెడ్డి, ఈ. సాంబశివుడు, బి. సుజాత, వన్నప్ప, పరశురాముడు, జి. గౌస్ పీరన్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల విద్యార్థుల అవసరాలను గుర్తించి విలువైన సదుపాయాలు కల్పించిన సి ఎస్ జి కేర్ ఇండియా టీం కల్లుమడి మండల ఆదర్శ ప్రాథమిక పాఠశాల సిబ్బంది మరియు మండల విద్యాశాఖ అధికారి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# అనంతపురంలో వైభవంగా 'మస్జిద్ ఏ సఫీ' శంకుస్థాపన మహోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అనంతపురంలో వైభవంగా 'మస్జిద్ ఏ సఫీ' శంకుస్థాపన మహోత్సవం. రాష్ట్ర ముతవల్లిల సంఘం అధ్యక్షులు అల్హాజ్ కె.యం. షకీల్ సఫీ కుటుంబం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'మస్జిద్ ఏ సఫీ' నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతపురం నగరంలోని రామ్‌నగర్ 80 ఫీట్ రోడ్‌లో



ఆదివారం నూతన మసీదు నిర్మాణానికి నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబిక మాట్లాడుతూ మత పెద్దలు, ముస్లిం సోదరులతో కలిసి మసీదు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, మసీదు నిర్మాణం ఎటువంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా పూర్తవ్వాలని ఆకాంక్షించారు. అనంతపురం అభివృద్ధితో పాటు మత




సామరస్యం, సోదరభావం, పరస్పర గౌరవాన్ని మరింత బలోపేతం చేసేందుకు మనమంతా కలిసి ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ముతవల్లి రాష్ట్ర సంఘం అధ్యక్షులు షకీల్ సఫీ, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు వైకుంఠ ప్రభాకర్ చౌదరి, టౌన్ బ్యాంక్ చైర్మన్ మురళి, సీపీఐ జాఫర్, నౌషాద్, నరసింహులు, వెంకటేశ్వర్ రెడ్డి, అనంతపురం ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఐకమత్యంతో జీవించాలని ఆకాంక్షిస్తున్నారు ఎంపీ అంబిక. వందలాది మంది ముతవల్లిలు, ఇమాములు, మౌజన్లు, ముస్లిం మత పెద్దలు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సమాజ శ్రేయస్సుకు, ఆధ్యాత్మిక అభివృద్ధికి ఇలాంటి పవిత్ర నిర్మాణాల వెనుక కృషి చేస్తున్న కె.యం. షకీల్ సఫీ కుటుంబానికి అల్లాహ్ యొక్క కృప ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాము.

# కరాటే 'పురం' విద్యార్థుల ప్రతిభ

## -జాతీయ కరాటే పోటీల్లో పతకాల పంట

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కరాటే కదనంలో హిందూపురం విద్యార్థులు విజృంభించారు. కర్నూలు జిల్లా పెద్దపాడులోని పుష్పరాజ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన 13వ జాతీయ కరాటే పోటీలు--2026లో హిందూపురం విద్యార్థులు కటా, కుమిటే విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలు సాధించారు. కరాటే మాస్టర్ ఎస్.ఫైరోజ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థులు జాతీయ స్థాయి పోటీల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. పతకాల వివరాలు ఇలా ఉన్నాయి. డి.నిత్యశ్రీ కటా విభాగంలో ప్రథమ స్థానం సాధించి బంగారు పతకం, కుమిటే విభాగంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం దక్కించుకుంది. సి.గౌరవ్‌రెడ్డి



కటాలో ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం, కుమిటేలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం సాధించాడు. పి.అవిన్ కటాలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం, కుమిటేలో ద్వితీయ స్థానం సాధించి వెండి పతకం కైవసం చేసుకున్నారు. సాయి కుమార్ కటా, కుమిటే రెండు విభాగాల్లోనూ తృతీయ స్థానాలు సాధించి రెండు కాంస్య పతకాలు దక్కించుకున్నారు. టి.నేహా కటా, కుమిటే రెండు విభాగాల్లోనూ ద్వితీయ స్థానాలు సాధించి రెండు వెండి పతకాలు సాధించింది. మొత్తంగా హిందూపురం విద్యార్థులు రెండు బంగారు పతకాలు, నాలుగు వెండి పతకాలు, నాలుగు కాంస్య పతకాలు సాధించారు. కటా, కుమిటే రెండు విభాగాల్లోనూ పతకాలు సాధించడం విశేషంగా నిలిచింది. జాతీయ స్థాయి పోటీల్లో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొన్న క్రీడాకారులతో పోటీపడి హిందూపురం విద్యార్థులు ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. నిరంతర సాధన, క్రమశిక్షణతో కూడిన శిక్షణ వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. విద్యార్థులకు శిక్షణ అందించిన సెన్సేయి ఎస్.ఫైరోజ్‌ను అభినందించారు. ఈ పోటీల్లో సెన్సేయి ఎస్.ఫైరోజ్, సీనియర్ ఉసామా ఖాన్ ఉత్తమ న్యాయనిర్ణేతలుగా సేవలందించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కర్నూలు లోక్‌సభ సభ్యులు నాగరాజు విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. జాతీయ స్థాయి కరాటే పోటీల్లో హిందూపురం విద్యార్థులు పతకాల పంట పండించడం పట్టణ క్రీడా రంగానికి గర్వకారణమని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని హిందూపురానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

## వైసీపీ అనుబంధ విభాగాలన్నీ బలోపేతమవ్వాలి - హామీల అమలులో సీఎం చంద్రబాబు విఫలం

## నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధికి మంగళం - మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ

## రాష్ట్ర వ్యాప్తంగా వెలుగులోకొస్తున్న డీఎస్సీ అక్రమాలు - కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

## వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో చూపుదామని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తున్నామని, యువజన విభాగం కీలక పాత్ర వహించాలని సూచించారు. ఆదివారం సాయంత్రం వైసీపీ జిల్లా కార్యాలయంలో యువజన విభాగం జిల్లాఅధ్యక్షుడు సాకె చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నగరంలోని 1, 2, 19, 23, 24, 25, 27, 28, 29, 43, 44, 45, 46, 47, 48 డివిజన్లకు చెందిన యువజన విభాగం నాయకులు,కార్యకర్తలు, వైసీపీ నేతలతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా అనంత వెంకటరామిరెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు. ఈరోజు జెనీ జమానా నడుస్తోందని, యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదన్నారు. నీట్ పేపర్ లీకేజీపై యువత ఉద్యమిస్తే కేంద్ర మంత్రి రాజీనామా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ మెగా డీఎస్సీ పేరుతో దగా డీఎస్సీ నిర్వహించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్కటిగా డీఎస్సీ స్పోర్ట్ కోటా



అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో సీఎం చంద్రబాబు విఫలం చెందారని తెలిపారు. నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు, ప్రతి నెలా నిరుద్యోగ భృతి రూ.3 వేలు ఇస్తామని హామీ ఇచ్చి ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఇస్తామని వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సంక్షేమ గురించే ఆలోచిస్తుందని స్పష్టం చేశారు. కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే ప్రభుత్వం అక్రమ కేసులు, అరెస్టులు చేస్తోందని, వీటికి ఎవరూ భయపడొద్దన్నారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చంద్రబాబు పాలనకు, జగన్ పాలనకు మధ్య తేడాను ప్రజలకు వాస్తవాలతో వివరించాలని తెలిపారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో ఒకే నోటిఫికేషన్తో 1.35 లక్షల సచివాలయ ఉద్యోగాలు భర్తీ చేశామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేసి అక్రమాలకు పాల్పడిందని, పైగా ప్రచార ఆర్భాటం చేస్తోందని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో సంక్షేమ పథకాలను అందిస్తే అంతకంటే ఎక్కువగా ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు అన్ని వర్గాలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. కష్టపడిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా గుర్తింపు ఉంటుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసి కట్టుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకె చంద్రశేఖర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఓబిరెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు, విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు చంద్రమోహన్‌రెడ్డి, ఇసాక్, సంపంగి రామాంజినేయులు, శ్రీనివాసులు, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, వైసీపీ నేతలు హనుమంతు, రామచంద్ర, రాజు, నిమ్మల నాగరాజు, నారాయణరెడ్డి, అరవింద్, ప్రసన్న లక్ష్మి, అబ్బాస్, మనోజ్, కుమార్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదాఖలందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి లోకనాథ్రెడ్డి, మణిరాయల్, జిల్లా కార్యదర్శి హర్షవర్ధన్, నగర అధ్యక్షుడు దత్త, ఉపాధ్యక్షుడు వినీత్, ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శి మసూద్, మైను, నగర కార్యదర్శి రాంభూపాల్రెడ్డి, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

## - : మట్టి వినాయకున్ని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం..జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

వచ్చేవారం వినాయక చవితి పండుగ నేపథ్యంలో గణేష్ ఉత్సవాలు పకడ్బందీగా జరగడం కోసం అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో వినాయక చవితి పండుగ నిర్వహణ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాల నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున వీధుల్లో, రహదారులపై వినాయక మండపాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. గణేష్ నిమజ్జనం చేసే ప్రాంతాల వద్ద జాగ్రత్తగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని కాలుష్య నియంత్రణ మండలి ఈఈ, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి వారికి సూచించారు. వినాయక మండపాల వద్ద ఫైర్ శాఖ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో గ్రౌండ్ మేనేజ్మెంట్, పారిశుద్ధ్యం, సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని, కార్యక్రమం అయిపోయిన తర్వాత చెత్తను తొలగించడం కోసం పంచాయతీ సెక్రటరీలు ప్రణాళిక వేసుకోవాలన్నారు. పోలీస్, రెవెన్యూ, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, ఫైర్ శాఖ, జిల్లా పంచాయతీ అధికారి, ఎస్పీడీసీఎల్ ఎస్ఈ, తదితర శాఖల అధికారులు ఎలాంటి ఇబ్బంది లేకుండా సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అన్ని నిబంధనలు సక్రమంగా



పాటిస్తే మండపాలు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని, ఫైర్ సేఫ్టీ, విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే చోట ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మట్టి వినాయకున్ని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం. ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఆధ్వర్యంలో "మట్టి వినాయకున్ని పూజిద్దాం - పర్యావరణాన్ని రక్షిద్దాం", "మట్టి గణపతిని చేద్దాం – కాలుష్యాన్ని తగ్గిద్దాం.." అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, అడ్మిన్ అడిషనల్ ఎస్పీ నాగభూషణం, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, రామ్మోహన్, మల్లికార్జున రెడ్డి, రమేష్ రెడ్డి, కిరణ్మయి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ శశికళ, డిపిఓ నాగరాజునాయుడు, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ బాలకొండయ్య, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, జిల్లా ఫారెస్ట్ అధికారి శివరాం, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలలైనా డిగ్రీ సీట్లకు దిక్కేది...!!

## -కౌన్సెలింగ్ పూర్తి చేసి తరగతులు ప్రారంభించాలి --పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడి నాలుగు నెలలు గడిచినా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల ప్రక్రియ ఇంకా కొలిక్కిరాకపోవడంపై పీడీఎస్‌యూ ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని డిగ్రీ ప్రవేశాల కౌన్సెలింగ్‌ను వెంటనే పూర్తి చేసి, సీట్ల కేటాయింపు చేపట్టి తరగతులను ప్రారంభించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు బాబావలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హిందూపురం పట్టణంలోని స్థానిక బీసీ వసతి గృహం వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబావలి మాట్లాడారు. ఇంటర్మీడియట్ ఫలితాలు వెలువడి నెలలు గడుస్తున్నా డిగ్రీ ప్రవేశాలపై స్పష్టత లేకపోవడం వల్ల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. ఉన్నత విద్యలో చేరి తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన సమయంలో ప్రవేశాల ప్రక్రియలో నెలకొన్న జాప్యం విద్యార్థుల విలువైన సమయాన్ని వృథా చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి కౌన్సెలింగ్, సీట్ల కేటాయింపు ప్రక్రియను పదేపదే వాయిదా వేయడం వల్ల వేలాది మంది విద్యార్థులు ఏ కళాశాలలో చేరాలి, తమకు సీటు ఎక్కడ లభిస్తుంది అనే అయోమయంలో ఉన్నారని చెప్పారు. ప్రవేశాల ప్రక్రియ ఎప్పుడు పూర్తవుతుందో, తరగతులు ఎప్పుడు ప్రారంభమవుతాయో స్పష్టత లేకపోవడం విద్యార్థుల్లో అనిశ్చితికి దారితీస్తోందన్నారు. ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభం కావాల్సిన సమయం దాటిపోతున్న నేపథ్యంలో మరింత జాప్యం జరిగితే విద్యార్థుల చదువుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిగ్రీ కౌన్సెలింగ్‌ను పూర్తి చేసి, సీట్ల కేటాయింపు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని బాబావలి డిమాండ్ చేశారు. సీట్లు కేటాయించిన వెంటనే కళాశాలల్లో తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రవేశాల ప్రక్రియకు సంబంధించి విద్యార్థులకు ఎప్పటికప్పుడు స్పష్టమైన సమాచారాన్ని అందించాలని, గందరగోళానికి



తావులేకుండా సమగ్ర విద్యా క్యాలెండర్‌ను ప్రకటించాలని సూచించారు. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అనేక కళాశాలల్లో బోధనా సిబ్బంది కొరత కారణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందే పరిస్థితి లేకుండా పోతోందన్నారు. అధ్యాపక పోస్టుల భర్తీతో పాటు తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు వంటి అవసరమైన మౌలిక వసతులను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భవిష్యత్తు కేవలం ప్రవేశాలతోనే ముడిపడి ఉండదని, సమయానికి విద్యా సంవత్సరం ప్రారంభమై పూర్తి కావడం కూడా అంతే ముఖ్యమని బాబావలి అన్నారు. ప్రవేశాల ప్రక్రియ ఆలస్యం కావడం వల్ల విద్యార్థుల పోటీ పరీక్షల సన్నద్ధత, ఉన్నత విద్యా అవకాశాలు, భవిష్యత్ ప్రణాళికలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వం ఈ అంశాన్ని అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని తక్షణ పరిష్కారం చూపాలని కోరారు. విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే పీడీఎస్‌యూ చూస్తూ ఊరుకోబోదని బాబావలి హెచ్చరించారు. వెంటనే డిగ్రీ ప్రవేశాల ప్రక్రియను పూర్తి చేసి తరగతులు ప్రారంభించకపోతే విద్యార్థులను సమీకరించి ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. విద్యార్థుల హక్కులు, విద్యా అవకాశాల పరిరక్షణ కోసం పీడీఎస్‌యూ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ పట్టణ నాయకులు నాగేంద్ర, నందీష్, లక్ష్మీపతి, రవీంద్ర, వలీసాబ్, తాహిర్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కడప జిల్లా వీరపునాయునిపల్లె మండలంలోని సంగమేశ్వర ఆలయం ఎంతో ఆధ్యాత్మిక ప్రాశస్త్యం, చారిత్రక ప్రాధాన్యం ఉన్న దివ్యక్షేత్రం. త్రివేణి సంగమ క్షేత్రం

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పాపాగ్ని, వాహిని, మరియు సరస్వతి అనే మూడు పుణ్య నదుల కలయిక (సంగమం) జరిగే తీరంలో ఈ ఆలయం వెలసింది. అందుకే దీనికి 'సంగమేశ్వర ఆలయం' అని పేరు వచ్చింది. ఈ ప్రాంతం దక్షిణ భాగం నుండి ప్రవహిస్తూ తూర్పు ఈశాన్యం వరకు వ్యాపించి ఉన్న నదీ తీరంలో ఉంది. పురాణాల ప్రకారం ఇక్కడ ఆదర్శ మహాముని తపస్సు చేసి ఈ లింగాలను ప్రతిష్ఠించారని, ఆలయంలో మొత్తం 12 శివలింగాలు ఉన్నాయని చెబుతారు.





**స్థల పురాణం-ఆలయ చరిత్ర**

13వ శతాబ్దంలో చోళ రాజుల కాలంలో ఈ ఆలయ నిర్మాణం జరిగింది. స్థల పురాణం ప్రకారం, పూర్వం శివలింగం ఒక పుట్టలో ఉండిపోయింది. సూర్యవంశానికి చెందిన రాజు భార్య పరమ శివభక్తురాలు. వారి ఆవు ప్రతిరోజూ పుట్ట వద్దకు వెళ్లి పాలు కార్చేది. ఆవు పాలు ఇవ్వడం లేదని గమనించిన రాజు ఆ విషయాన్ని తెలుసుకుని, అక్కడ వెలిసిన శివలింగానికి ఆలయాన్ని నిర్మించారు. ఆలయం వద్ద ఉన్న శివలింగం 'చిని పండు' ఆకారంలో ప్రత్యేకంగా దర్శనమిస్తుంది. సూర్యుని కిరణాలు నేరుగా ఇక్కడి శివలింగంపై పడటం వల్ల ఈ క్షేత్రాన్ని 'సూర్యక్షేత్రం' అని కూడా పిలుస్తారు.

**ఆలయ విశేషాలు**

అనిమల విశిష్టత: రాజుపాలెం సమీపంలోని 'అనిమల' అనే పేరు వెనుక ఒక చరిత్ర ఉంది. 'అని' అంటే ఏనుగు, 'నెల' అంటే మంద. ఏనుగుల మంద సంచరించిన ప్రాంతం కాబట్టి ఇది అనిమలగా ప్రసిద్ధి చెందింది.

దక్షిణ గాలిగోపురం: ఆలయానికి ఉన్న దక్షిణ గాలిగోపురం, దాని శిల్పకళా నైపుణ్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది.

101 లింగాలు ఉ గణపతులు: ఇక్కడ 101 శివలింగాలు, 101 గణపతులు వెలిసి ఉండటం ఈ క్షేత్రం యొక్క అరుదైన ఆధ్యాత్మిక ప్రత్యేకత.

కాలజ్ఞానం -- బ్రహ్మంగారి భవిష్యవాణి శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామివారు తమ 'కాలజ్ఞానం'లో ఈ సంగమేశ్వర ఆలయం గురించి ప్రస్తావించారు. ఇక్కడి ఆలయంలో అరవంచకుండా నీరు తాగే రాతి చిలుక (శివుని వద్ద ఉన్న చిలుక) నీరు తాగిన రోజున లోకంలో ప్రళయం వచ్చి జగత్తు అంతమవుతుందని బ్రహ్మంగారు కాలజ్ఞానంలో రాశారు.

**భక్తుల నమ్మకాలు -విచిత్ర మహిమలు**

ఆరోగ్య సిద్ధి (ఎర్రమట్టి మహిమ): చర్మ సంబంధిత అలర్జీలు, చలిపిరి వంటి రోగాలు ఉన్నవారు ఇక్కడి ఆలయ బండల వద్ద లభించే ఎర్రమట్టిని పూసుకుంటే ఆ రోగాలు నయమవుతాయని భక్తుల దృఢమైన నమ్మకం.

అంజనం వేసి చూడటం: ఇక్కడ పవిత్ర స్నానం ఆచరించి, దీపం వెలిగించి అంజనం వేసి చూస్తే దొంగతనం చేసిన వారు ఎవరో తెలుస్తుందనే నమ్మకం కూడా పూర్వం నుండి ప్రచారంలో ఉంది. సంగమేశ్వరాలయం అనేది కేవలం ఒక పర్యాటక ప్రాంతం కాదు; అది విశ్వాసాలకు, పురాణ మహిమలకు నిలయం. దేశ వాస్తు రీతులకు అద్దం పట్టేలా నిర్మితమైన ఈ పుణ్యక్షేత్రాన్ని భక్తిభావంతో దర్శిస్తే అభీష్టసిద్ధి, మనఃశాంతి కలుగుతాయి.

వ్యాసరచన : బొల్లు రామమోహన్, రచయిత, పోరుమామిళ్ల

## పోరుమామిళ్లలో నెలరోజులపాటు ఆర్టీసీ బస్సు మళ్లింపు-వ్యాపారుల ఆందోళన

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్లఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనుల కారణంగా పోరుమామిళ్లలో రాకపోకలు సాగించే బస్సుల మార్గాల్లోభారీమార్పులు చోటుచేసుకున్నాయి.రోడ్లుమరియు భవనాల శాఖ (ఆర్.అండ్.బి)ఆధ్వర్యంలో బస్ స్టేషన్ ప్రధాన రహదారి ముందు భాగంలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈపనులు7వతేదీనుండిప్రారంభం కానున్నందున,సుమారునెల రోజుల పాటు బస్ స్టేషన్‌లోకి ఏ ఒక్కబస్సునూఅనుమతించబోమని ఆర్టీసీ బద్వేల్ డిపోమేనేజ ర్ కన్యాకుమారి తెలిపారు.

**ప్రయాణికులకుప్రత్యామ్నాయ ఏర్పాట్లు:** బద్వేల్ ,మైదుకూరు వైపు వెళ్లే సెక్టార్ బస్సులను అంబేద్కర్ సర్కిల్ మీదుగామళ్లించిపడిపి స్తారు. గిద్దలూరు, మార్కాపురం సెక్టార్ల నుంచి వచ్చే బస్సులను పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ వద్దే నిలిపివేయనున్నారు. గిద్దలూరు, మార్కాపురంమార్గంలోవెళ్లే బస్సులు మాత్రం బస్ స్టేషన్ లోపలికి వెళ్లకుండా నేరుగామా గమ్యస్థానాలకు పయనిస్తాయ ని.తెలిపారు. ముందస్తుగారిజర్వే షన్ చేసుకున్న ప్రయాణికులు ఈ మార్పును గమనించాలని ఆర్టీసీ అధికారులుకోరారు.ప్రయాణికులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా అంబేద్కర్ సర్కిల్ లేదా పోలీస్ స్టేషన్ వద్ద వేచి ఉండిబస్సులుఎక్కాలనిసూచించారు.

**వ్యాపారులఆందోళన-అద్దెలు రద్దుచేయాలనివిజ్ఞప్తి:** నెల రోజుల పాటు బస్ స్టేషన్‌లోకి బస్సులురాకపోతేతమవ్యాపా రాలు పూర్తిగా దెబ్బతింటాయని బస్టాండ్ ప్రాంగణంలోదుకాణాలు నిర్వహిస్తున్న చిన్న వ్యాపారులు తీవ్ర ఆందోళనవ్యక్తంచేస్తున్నారు. ప్రయాణికుల రాకపోకలు నిలిచిపోవడంతో రోజువారీ గడవడం కూడా కష్టమవుతుందని వాపో తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించి, రాక పోకలు నిలిచిపోయిన ఈ నెల రోజుల పాటు దుకాణాల అద్దెల ను పూర్తిగా రద్దు చేసి తమను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిద్ధవటం ఎక్సైజ్ స్టేషన్ తరలింపు నిలుపుదల చేయాలి

### - ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మండల జేఏసీ ఫిర్యాదు

సిద్ధవటం, ప్రజాభూమి: సిద్ధవటంలో 1964 నుంచి కొనసాగుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ను ఒంటిమిట్టకు తరలించకుండా చర్యలు తీసుకోవాలని మండల జేఏసీ సభ్యులు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మండల జేఏసీ అధ్యక్షుడు బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ.. సిద్ధవటం గతంలో జిల్లా పరిపాలనా కేంద్రంగా కొనసాగిందని, ప్రస్తుతం అట్లూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, నందలూరు మండలాలకు సంబంధించి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ఇక్కడి నుంచే కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు. నందలూరు అన్నమయ్య జిల్లాలో ఉన్న సమయంలో ఎక్సైజ్ పరిధిని రాజంపేటకు బదలాయించారని తెలిపారు. ప్రస్తుతం సిద్ధవటంలో కొనసాగుతున్న ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌ను ఒంటిమిట్టకు తరలించనున్నట్లు సమాచారం రావడంతో, తరలింపు నిర్ణయాన్ని నిలుపుదల చేసి స్టేషన్ను సిద్ధవటంలోనే కొనసాగించాలని కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఎక్సైజ్ స్టేషన్ తరలింపుతో ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్నందున అధికారులు స్పందించి నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ సభ్యులు మల్లు వెంకట సుబ్బారెడ్డి, పాలెం నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్న బద్వేల్ వ్యవసాయ మార్కెట్ ఛైర్పర్సన్ నారిశెట్టి సుప్రజ

ప్రజాభూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ల మండలం మలకతవ గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీమత్ గణపతి, శ్రీ నాగదేవతల సహిత నూతన ధ్వజస్తంభ ప్రతిష్ఠ, అలాగే శ్రీ సీతారామ లక్ష్మణ హనుమ సమేత ఉత్సవమూర్తుల సంప్రోక్షణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, బీజేపీ అధికార ప్రతినిధి రమణ చారి , శ్రీనివాస రెడ్డి , అభిషేక్ , ధనలక్ష్మి , ఈశ్వరమ్మ , రామస్వామి , నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.





## జీవిత బీమాతో కుటుంబానికి ఆర్థిక భరోసా ప్రతి ఒక్కరూ బీమా చేయించుకోవాలి: బద్వేలు ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ జనార్దన్

ప్రజాభూమి పోరుమామిళ్ల :

జీవిత బీమా మనిషి జీవితానికి భరోసాతో పాటు కుటుంబ భవిష్యత్తుకు ఆర్థిక రక్షణ కల్పిస్తుందని బద్వేలు ఎల్ఐసీ బ్రాంచ్ మేనేజర్ జనార్దన్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ అవసరాలకు అనుగుణంగా జీవిత బీమా చేయించుకుని ధీమాగా జీవించాలని ఆయన సూచించారు. ఏవోలు కృష్ణమోహన్‌రావు, లలిత కూడా బీమా ప్రాధాన్యతను వివరించారు. బద్వేలు ఎల్ఐసీ కార్యాలయంలో 70 వసంతాల్లోకి అడుగుపెడుతున్న శుభసందర్భంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా క్విజ్ పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. అనంతరం సీనియర్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బాను ప్రసాద్ శర్మను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎల్ఐసీ లియాపి లీడర్ చవ్వా వెంకట రామిరెడ్డి, చెన్నయ్య డెవలప్‌మెంట్ ఆఫీసర్లు నరేష్, రామిరెడ్డి, శివారెడ్డి, భగీరథ ఎల్ఐసీ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి పదవ వార్షికోత్సవ వేడుకలు

ప్రజాభూమి పోరుమామిళ్ల :

కడప జిల్లా పోరుమామిళ్ల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థాన పదవ వార్షికోత్సవ సందర్భంగా మూలవిరాట్ అమ్మవారికి పంచామృతాభిషేకం, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శివపార్వతులు సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులకు భక్తుల చేత అభిషేకం మహిళల చేత కుంకుమార్చన కార్యక్రమం అంగరంగ వైభవంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు విశ్వనాథుల ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య మహిళ సంఘం అధ్యక్షురాలు పలుకూరి రాధా ఆర్యవైశ్య యువజన సంఘం కాల్వ శేఖర్ నిర్వాహలతో మరియు ఆర్యవైశ్య భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకోవడం జరిగినది అధ్యక్షులు విశ్వనాథుల ప్రసాద్ మాట్లాడుతూ కోలాటం అందర్నీ ఆకట్టుకుంది వెండి పల్లకిలో అమ్మవారి గుడి ఉత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.






## వధూవరులను ఆశీర్వదించిన వైఎస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో బ్రాహ్మణపల్లె గ్రామానికి చెందిన మూలి గంగిరెడ్డి, జయసుధల కుమార్తె గంగా కీర్తి, విష్ణువర్దన్ రెడ్డిల వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ వేడుకకు వైఎస్ఆర్సీపీ మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధువులు, సన్నిహితులు పాల్గొన్నారు.



## అమ్మాయిల భద్రతపై అప్రమత్తత అవసరం

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 'అభయ' అవగాహన

ప్రజాభూమి, పులివెందుల

విద్యార్థినులు బయటకు వెళ్లే సమయంలో వ్యక్తిగత భద్రతపై అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపల్ డా. బి. శ్రీనివాసులు, అభయ వాలంటీర్ కరీ మున్నిసాలు సూచించారు. సోమవారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-1, 2 ఆధ్వర్యంలో 'అభయ' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు పలు భద్రతా సూచనలు చేశారు. బయటకు వెళ్లే ముందు ప్రయాణ వివరాలను కుటుంబ సభ్యులకు తెలియజేయాలని, రాత్రివేళ ఒంటరిగా ప్రయాణించవద్దని, జనసంచారం ఉన్న ప్రాంతాలనే ఎంచుకోవాలని సూచించారు. మొబైల్ లో ఎమర్జెన్సీ, ఎస్ఓఎస్ సదుపాయాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవద్దని, క్యాబ్ లేదా ఆటో వివరాలను నమ్మకమైన వ్యక్తులకు షేర్ చేయాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసు సహాయం పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. శ్రీనీత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## మహిళలకు సరైన రుణం అందించడమే విత్త సఖీల లక్ష్యం

### పులివెందులలో విత్త సఖీలకు ప్రత్యేక శిక్షణ

ప్రజాభూమి, పులివెందుల

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సహాయక సంఘాల అర్హత కలిగిన సభ్యులకు వ్యక్తిగత వ్యాపార రుణాలు అందించి, వారిని మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడంలో విత్త సఖీలు కీలక పాత్ర పోషించాలని జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ధనుంజయ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయ సభాభవన్‌లో విత్త సఖీలకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించి కుటుంబ ఆదాయాన్ని మెరుగుపరిచేందుకు వ్యక్తిగత రుణాలు ఉపయోగపడతాయని ఆయన తెలిపారు.పులివెందుల ఏపీఎం గురురాజ్ మాట్లాడుతూ రుణ అర్హతలు, మంజూరు విధానం, బ్యాంకులకు దరఖాస్తు ప్రక్రియపై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్, వేముల ఏపీఎం ఆంజనేయులు మాట్లాడుతూ "సరైన సభ్యురాలికి.. సరైన రుణం.. సరైన బ్యాంకు" అనే లక్ష్యంతో పనిచేయాలని, వ్యాపార వివరాలను లోకోస్ మొబైల్ యాప్‌లో నమోదు చేయాలని సూచించారు.ఏపీఎం మంజునాథ వ్యాపార ఎంపిక, మార్కెట్ అవకాశాలపై, బీటీ యూనిట్ నాగేందర్ రెడ్డి యాప్ వినియోగంపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ మేనేజర్ వెంకటస్వామి, సీసీలు, సీఆర్పీలు, విత్త సఖీలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూముల కబ్జాకు పాల్పడితే కేసులు -సిద్దవటం ఎస్సై హారిక హెచ్చరిక

సిద్దవటం, ప్రజాభూమి: ప్రభుత్వ స్థలాలు, రెవెన్యూ డీకేటీ భూములను ఆక్రమణ కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని సిద్దవటం ఎస్సై హారిక హెచ్చరించారు. సోమవారం సిద్దవటం పోలీస్ స్టేషన్‌లో ఆమె మాట్లాడుతూ, ఒకరి భూమిని మరొకరు ఆక్రమించి గ్రామాల్లో గొడవలకు కారణం కావద్దని సూచించారు. ఇటీవల మాధవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించినట్లు తహసీల్దార్ విజయ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు తెలిపారు. విచారణలో ఆక్రమ కబ్జా నిర్ధారణ అయితే సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై స్పష్టం చేశారు.



## ఆదిభిక్షు అన్నపూర్ణాదేవి ఆలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా రెండో వార్షికోత్సవ వేడుకలు

సిద్దవటం, ప్రజాభూమి: సిద్దవటం--భాకరాపేట ప్రధాన రహదారిలోని పరమాత్మ సేవా వృద్ధాశ్రమం ప్రాంగణంలో వెలసిన శ్రీ ఆదిభిక్షు అన్నపూర్ణాదేవి ఆలయ రెండో వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. వేద పండితులు సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో గణపతి పూజ, స్వస్తివాచనం, రక్షాబంధనం, నవగ్రహ మండపారాధనతో పాటు లక్ష్మీ గణపతి హోమం, చండీ హోమం, రుద్ర హోమం తదితర వైదిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ వార్షికోత్సవంలో వ్యవస్థాపకులు మలిశెట్టి వెంకటరమణతో పాటు వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మాధవరం-1 లో వీధి దీపాలు వెలగక ప్రజల ఇక్కట్లు -20 రోజులుగా ఎస్.సి. కాలనీలో ఇదే పరిస్థితి -- అధికారుల స్పందనకు ప్రజల విజ్ఞప్తి

సిద్దవటం, ప్రజాభూమి: మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పరిధిలో వీధి దీపాలు వెలగక పలు ప్రాంతాలు అంధకారంలో మగ్గుతున్నాయి. ముఖ్యంగా ఎస్.సి. కాలనీలో గత 20 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా పార్వతీపురం, వెంకటేశ్వరాపురం, బంగారుపేట, మాధవరం-1, ఎస్.కె.ఆర్. నగర్ తదితర ప్రాంతాల్లోనూ అక్కడక్కడా వీధి దీపాలు పనిచేయడం లేదని తెలిపారు. రాత్రి వేళల్లో చీకటి కారణంగా దొంగల భయం నెలకొనడంతో పాటు విషపురుగులు సంచరిస్తుండటంతో చిన్నారులు, వృద్ధులు బయటకు రావాలంటే భయపడుతున్నారని పేర్కొన్నారు. వీధి దీపాల సమస్యను అధికారులు, పంచాయతీ సిబ్బంది వెంటనే పరిష్కరించి అన్ని ప్రాంతాల్లో లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## డీఎస్సీపై దుష్ప్రచారం మానుకోవాలి

### -మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య

ఒంటిమిట్ట, ప్రజాభూమి: రాష్ట్రంలో పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించిన డీఎస్సీపై వైఎస్ఆర్సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తూ నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని రాష్ట్ర మాజీ డైరెక్టర్, ఒంటిమిట్ట మండల టీడీపీ సీనియర్ నాయకుడు కొమర వెంకట నరసయ్య ఆరోపించారు. డీఎస్సీపై అసత్య ప్రచారం చేస్తున్న వారిపై ప్రభుత్వం, సీఐడీ అధికారులు దృష్టి సారించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఇప్పటివరకు నిర్వహించిన 14 డీఎస్సీల ద్వారా సుమారు రెండు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించిన ఘనత టీడీపీకి దక్కుతుందని తెలిపారు. గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని విమర్శించారు. మరో మూడు నెలల్లో మరో 3,000 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోకేష్ ప్రకటించడం పట్ల నిరుద్యోగుల్లో సానుకూల స్పందన వ్యక్తమవుతోందన్నారు. దీనిని ఓర్వలేకే ప్రతిపక్ష నేతలు డీఎస్సీపై దుష్ప్రచారానికి తెరలేపారని ఆరోపించారు. నిరుద్యోగుల జీవితాలతో రాజకీయాలు చేస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కొమర వెంకట నరసయ్య హెచ్చరించారు.



## ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్లకు దరఖాస్తుల ఆహ్వానం

### ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల మంజూరుపై బిగ్ అప్డేట్

### అర్హులైన వారు సెప్టెంబర్ 7 నుంచి 16 వరకు దరఖాస్తు చేసుకోవాలి

### - టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ యనమల సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల, :

కూటమి ప్రభుత్వం వృద్ధాప్యులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు తదితర అర్హులైన వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్టీఆర్ భరోసా కొత్త పెన్షన్ల మంజూరు కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సెప్టెంబర్ 7, 2026 నుంచి సెప్టెంబర్ 16, 2026 వరకు మాత్రమే దరఖాస్తులను స్వీకరించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన వృద్ధాప్యులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు మరియు ఇతర అర్హత కలిగిన లబ్ధిదారులు అవసరమైన అన్ని రకాల ధ్రువపత్రాలను సమయానికి సిద్ధం చేసుకోవాలని సూచించారు. అనంతరం తమ పరిధిలోని వార్డు లేదా గ్రామ సచివాలయాలను సంప్రదించి నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించుకోవాలని కోరారు. పెన్షన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని వదులుకోకుండా వెంటనే అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకుని దరఖాస్తు చేసుకోవాలని యనమల సుధాకర్ తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ సంక్షేమ ఫలాలను పొందాలని ఆయన ఆకాంక్షించారు.



# చిట్టత్తూరులో వైభవంగా శ్రీమాతమ్మ తల్లి ఉత్సవాల ప్రారంభం

## ఎం.తిరుమలరెడ్డి ఉత్సవాలకు రూ. 10 వేలు విరాళం



ప్రజాభూమి ప్రతినిధిరామచంద్రపురం

రామచంద్రపురంమండలంలోని సికె పల్లి పంచాయతీ చిట్టత్తూరు ఆది ఆంధ్ర వాడలో శ్రీ రేణుక మాత మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి.. ఆదివారం ఉదయం శ్రీ మాతమ్మ ఆలయంలో ఉత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం జరిగింది. శ్రీ మాతమ్మ ఉత్సవాలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి, మాజీ ఎంపీపీ తానికొండ కేశవులనాయుడు, కె నరసింహారెడ్డి, మాదాసు మాధవయ్య, ఎల్ సురేంద్ర నాయుడులు హాజరై, అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాల నిర్వహించారు. అనంతరం శ్రీ రేణుక మాతమ్మ ఉత్సవాల నిర్వహణకు మేకల తిరుమలరెడ్డి మాధవి దంపతులు రూ. 10 వేల రూపాయలు విరాళంగా అందజేసి, గ్రామంలోని మహిళలందరికీ పసుపు కుంకుమ, గాజులు పంపిణీ చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు టిడిపి నాయకులను దుశ్యాలువులతో సన్మానించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, బాబయ్య బక్కయ్య, గుండయ్య, హరి ప్రసాద్, నాగరత్నం స్థానిక టిడిపి నాయకులు, ప్రభాకర్, వేణుగోపాల్ రెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మట్టి మాఫియా ను అరికట్టండి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి...

శ్రీకాళహస్తి నియోజకవర్గం,తొట్టంబేడు మండలం, గుండేలి గుంట గ్రామం కి చెందిన చంద్రశేఖర్ అనే వ్యక్తి మట్టి మాఫియా ట్రాక్టర్ ఢీకొని మరణించిన కారణంగా నేడు ఇండియా కూటమి మిత్ర పక్షాలు శ్రీకాళహస్తి ఆర్డీవో ఆఫీసు నందు ఏవోకి వినతి పత్రం అందజేసి మట్టి మాఫియాను అరికట్టాలి అని కోరారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ మట్టి మాఫియా కారణంగా గడిచిన కొంతకాలంగా రెండు మరణాలు సంభవించాయని అధికారులు మట్టి మాఫియా పై కొరాడ జూలిపించి మట్టి మాఫియా ను నివారించాలని,లేని పక్షం లో రానున్న రోజుల్లో తీవ్రమైన నిరసనలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కరీముల్లా,సిపిఐ పార్టీ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి గండం మనీ, సిపిఐఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఎస్ జాకీర్,సిపిఎం పార్టీ నియోజకవర్గ కార్యదర్శి పుల్లయ్య, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి,శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ,సీఐటీయూ నాయకులు గురవయ్య, ఐఎఫ్టియుసి నాయకులు బాల ఏఐటీయూసీ నాయకులు శివకుమార్, చందు,అజిత్,నాగరాజు, జోసెఫ్,చరణ్,రఫీ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి



ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట:

మామండూరు--రేణిగుంట రైల్వే స్టేషన్ల మధ్య రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.రైల్వే అధికారుల నుంచి అందిన సమాచారంతో ఉదయం 10 గంటల సమయంలో సంబంధిత అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మామండూరు ఆర్ఎస్--రేణిగుంట ఆర్ఎస్ మధ్య కిలోమీటర్ నంబర్ 135/7-5 వద్ద సుమారు 25 నుంచి 30 ఏళ్ల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. ఎగువ మార్గంలో వెళ్తున్న గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో తీవ్ర గాయాలై మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.మృతుడి వద్ద ఎలాంటి ఆస్తులు, గుర్తింపు కార్డులు లభించలేదు. రైలు టికెట్ కూడా లభించలేదని అధికారులు తెలిపారు. మృతుడి ఆనవాళ్లు: సుమారు 5.9 అడుగుల ఎత్తు, చామనిచాయ రంగు, నల్లటి జుట్టు కలిగి ఉన్నాడు. తెలుపు రంగు ఫుల్‌హ్యాండ్ షర్ట్, నల్లటి లైన్లు, నల్లటి షార్ట్, లైట్ బ్రౌన్ రంగు లోదుస్తులు ధరించి ఉన్నాడు. కుడివైపు వీపు పైభాగంలో నల్లటి పుట్టుమచ్చ ఉన్నట్లు అధికారులు గుర్తించారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సంబంధిత పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి దర్యాప్తు అనంతరం మృతుడి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన తదుపరి విషయాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు.

# బైండ్ ఓవర్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

## రౌడీషీటర్‌కు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు తిరుపతి జిల్లా పోలీసులు రౌడీషీటర్లు, పునరావృత నేరస్థులపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నారు. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు, ఐపీఎస్ ఆదేశాల మేరకు బైండ్ ఓవర్ నిబంధనలు ఉల్లంఘించిన రౌడీషీటర్ బండి జయచంద్రకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధించారు. బండి జయచంద్రపై రేణిగుంట, రైల్వే కోడూరు, గాజులమాండ్యం, ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం ఆరు కేసులు నమోదైన నేపథ్యంలో రౌడీషీట్ తెరిచారు. నేరప్రవృత్తిని విడిచిపెట్టి సత్ప్రవర్తనతో జీవించేందుకు అవకాశం కల్పిస్తూ 02-05-2026న రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట బైండ్ ఓవర్ చేశారు. అయితే బైండ్ ఓవర్‌లో ఉన్నప్పటికీ ఆగస్టు 17న చెంగారెడ్డిపల్లి గ్రామంలో మద్యం సేవించి గొడవకు పాల్పడి వ్యక్తులపై దాడి చేసినట్లు విచారణలో తేలడంతో కేసు నమోదు చేశారు. ఈ కేసులో సెప్టెంబర్ 07న రేణిగుంట మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ శ్రావణ్ కుమార్ ఎదుట హాజరుపరచగా, 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బైండ్ ఓవర్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా పోలీసులు హెచ్చరించారు. రౌడీషీటర్లు, పునరావృత నేరస్థులు నేరప్రవృత్తిని వీడి మద్యం, ఇతర వ్యసనాలకు దూరంగా ఉండి బాధ్యతాయుతంగా జీవించాలని సూచించారు. ప్రజల ప్రశాంత జీవనానికి భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని పోలీసులు స్పష్టం చేశారు.



# నగరం నడిబొడ్డున మినీ చేపల మార్కెట్.. కుంటలో వ్యర్థాల డంపింగ్!

- దుర్వాసనతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి.. కూరగాయల మార్కెట్‌పైనా ప్రభావం
- అధికారుల హామీ.. త్వరలోనే వ్యర్థాలన్నీ తొలగించి ప్రాంతాన్ని పూర్తిగా శుభ్రం చేస్తాం
- ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికుల విజ్ఞప్తి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరం నడిబొడ్డున తిరుచానూరు రోడ్డులోని పద్మావతి కళ్యాణ మండపాల సమీపంలో ఏర్పాటు చేసిన మినీ చేపల మార్కెట్ పరిసరాల్లో పారిశుద్ధ్య సమస్యలు నెలకొన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా చేపల విక్రయాల అనంతరం మిగిలే వ్యర్థాలు, చేపలను శుభ్రం చేసిన తర్వాత వచ్చే వ్యర్థాలు, ఉపయోగించిన బాక్సులు, ఇతర చెత్తను మార్కెట్ సమీపంలోని చిన్న కుంటలో వేస్తున్నారనే ఆరోపణలతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వ్యర్థాలు పేరుకుపోవడంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతోందని, దీంతో స్థానిక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. ఇదే ప్రాంతంలో కూరగాయల అంగళ్లతో పాటు చిన్నచిన్న దుకాణాలు కూడా ఉండటంతో చేపల వ్యర్థాల వల్ల ఏర్పడుతున్న అపరిశుభ్ర వాతావరణం తమ వ్యాపారాలపై కూడా ప్రభావం చూపుతోందని పలువురు వ్యాపారులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా గరుడ వారధి సమీపంలో, ప్రధాన రహదారికి ఆనుకుని వ్యర్థాలు పేరుకుపోవడం నగర పారిశుద్ధ్యంపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోంది. నిత్యం అధిక సంఖ్యలో ప్రజలు, వాహనాలు రాకపోకలు సాగించే ప్రాంతంలో ఇలాంటి పరిస్థితులు కనిపించడం తిరుపతి నగర ప్రతిష్టకు ఇబ్బందికరంగా మారుతోందని స్థానికులు అంటున్నారు.

**కుంటనా.. డంప్‌యార్డా?**

చేపల మార్కెట్‌కు సంబంధించిన వ్యర్థాలు కుంటలో పేరుకుపోతుండటంతో ఆ ప్రాంతం క్రమంగా చిన్న డంప్‌యార్డును తలపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళ్లిపోయిన చేపల వ్యర్థాల కారణంగా దుర్వాసనతో పాటు ఈగలు, దోమలు, ఇతర కీటకాలు పెరిగే అవకాశం ఉందని, తద్వారా పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో వ్యర్థాలు మురుగు నీటితో కలిసినా, డ్రైనేజీల్లోకి చేరినా సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికే పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, కుంట పరిసరాలను పూర్తిగా శుభ్రపరచడంతో పాటు అవసరమైన పారిశుద్ధ్య, క్రిమిసంహారక చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

**రుసుములు చెల్లిస్తే నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదా?**

మున్సిపాలిటీకి రుసుములు చెల్లిస్తున్నామని కొందరు వ్యాపారులు చెబుతున్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. అయితే రుసుములు చెల్లించడం వల్ల బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పడేయడానికి అనుమతి లభించదని, వ్యాపారం నిర్వహించడంతో పాటు పారిశుద్ధ్య నిబంధనలు పాటించడం కూడా బాధ్యతేనని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో వ్యాపారుల నుంచి రుసుములు వసూలు చేస్తున్న అధికారులు అక్కడ వ్యర్థాల సేకరణ, తరలింపు కోసం తగిన వ్యవస్థను ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు. చేపల వ్యర్థాలను ప్రతిరోజూ సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో తరలించేలా చర్యలు తీసుకుంటే సమస్య పునరావృతం కాకుండా ఉంటుందని సూచిస్తున్నారు.



**అధికారుల స్పందన.. త్వరలోనే పూర్తి స్థాయిలో శుభ్రం చేస్తాం**

ఈ సమస్యపై సంబంధిత అధికారులను వివరణ కోరగా, చేపల మార్కెట్ పరిసరాల్లో, కుంటలో పేరుకుపోయిన చేపల వ్యర్థాలు, చెత్తాచెదారం తదితరాలను అతి త్వరలో పూర్తిగా తొలగిస్తామని స్పష్టం చేశారు. అక్కడ ఎలాంటి వ్యర్థాలు మిగలకుండా ప్రాంతాన్ని పూర్తిగా క్లియర్ చేసి, శుభ్రపరిచే చర్యలు చేపడతామని తెలిపారు. ప్రజలకు, స్థానిక వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య సమస్యను తక్షణ ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ఇకపై అక్కడ వ్యర్థాలు పేరుకుపోకుండా తగిన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

**భూమి అంశంపై అధికారుల వివరణ**

మార్కెట్ సమీపంలోని కుంట, దానికి సంబంధించిన భూమి వివరాలపై అధికారులను ప్రశ్నించగా, ఆ భూమి ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించినదిగా తమకు సమాచారం ఉందని తెలిపారు. భూమి యాజమాన్యానికి సంబంధించిన అంశాలను సంబంధిత వివరాల మేరకు పరిశీలిస్తామని అధికారులు పేర్కొన్నారు. ప్రైవేట్ భూమి అంశాన్ని పక్కనపెడితే, ప్రస్తుతం అక్కడ పేరుకుపోయిన వ్యర్థాల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వాటిని త్వరితగతిన తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా మార్చడం అవసరమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

**త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ప్రజల విజ్ఞప్తి**

అధికారులు ఇచ్చిన హామీ మేరకు ఆలస్యం చేయకుండా వీలైనంత త్వరగా వ్యర్థాలను పూర్తిగా తొలగించి, ప్రాంతాన్ని శుభ్రం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. కేవలం ఒకసారి శుభ్రం చేయడంతో సమస్య ముగియకుండా, భవిష్యత్తులో మళ్లీ చేపల వ్యర్థాలు కుంటలో పేరుకుపోకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని, ప్రజల రాకపోకలు అధికంగా ఉండే ప్రాంతంలో చేపల మార్కెట్ నిర్వహణకు సంబంధించి కూడా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అనువైన ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. తిరుపతి నగరానికి నిత్యం వేలాది మంది భక్తులు, పర్యాటకులు వస్తుంటారు. నగర నడిబొడ్డున పారిశుద్ధ్య సమస్యలు కనిపించకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు ఇచ్చిన హామీని త్వరితగతిన అమలు చేసి, వ్యర్థాల తొలగింపు, పరిసరాల శుభ్రత, భవిష్యత్తులో వ్యర్థాల డంపింగ్‌కు అడ్డుకట్ట వేసే చర్యలు చేపడితే ప్రజలకు, వ్యాపారులకు ఉపశమనం కలుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలన అత్యవసరం

## -హెచ్ఆర్సీ చైర్మన్ డా. అంబూరు సింధూజ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

సమాజంలో మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డా. అంబూరు సింధూజ అన్నారు. తిరుపతి భవానీనగర్‌లోని గేట్ కాలేజీలో హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ అండ్ నార్కోటిక్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. అంబూరు సింధూజ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు, మత్తుపదార్థాలకు బానిసలై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత దేశ భవిష్యత్తుకు పునాది వంటివారని, క్షణికానందం కోసం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే వారి జీవితాలతో పాటు కుటుంబాలు కూడా తీవ్రంగా నష్టపోతాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చూపించే మంచి మార్గంలో నడుస్తూ చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. హెచ్ఆర్సీ సెక్రటరీ జనరల్ డా. ఎ. మల్లికార్జునరావు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని అన్నారు. మంచి స్నేహాలు, మంచి అలవాట్లు, సత్ప్రవర్తనతో ముందుకు సాగితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. బాలురతో పాటు బాలికలు కూడా ధైర్యంగా ముందుకు వచ్చి మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. తమ చుట్టుపక్కల ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నట్లు గుర్తిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పెద్దల దృష్టికి తీసుకువచ్చి వారి భవిష్యత్తును కాపాడేందుకు సహకరించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ నిరంతరం కృషి చేస్తున్నాయని డా. మల్లికార్జునరావు తెలిపారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సమాజానికి ఉపయోగపడే మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని, మానవ హక్కులకు భంగం కలిగించే సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. కౌన్సిల్ డిప్యూటీ చైర్మన్ ఎ. నాగసాయి కార్తీక్, జోనల్ చైర్మన్ జె. ధనుంజయ్, ఎడ్యుకేషన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ ఎ. మునీంద్ర మాట్లాడుతూ సినిమాల ప్రభావంతో కొంతమంది విద్యార్థులు చెడు అలవాట్లకు ఆకర్షితులవుతున్నారని అన్నారు. సినిమాల్లోని మంచిని స్వీకరించకుండా చెడు అంశాలను అనుకరించడం వల్ల భవిష్యత్తు నష్టపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు స్వస్తి పలికి సన్మార్గంలో నడవాలని విద్యార్థులకు సూచించారు.అవగాహన కార్యక్రమానికి సహకరించిన గేట్ కాలేజీ చైర్మన్ వెంకట్, ప్రిన్సిపల్ రమేష్‌లకు హెచ్ఆర్సీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు శ్రీమంతుల సుమన్, చందన తదితరులు పాల్గొన్నారు.



# నగరపాలక సంస్థకు 38 వినతులు - కమిషనర్ ఎం.జయకృష్ణ




ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 32 వినతులు వచ్చాయని కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా 12 మంది, కార్యాలయంకు నేరుగా వచ్చి 26 మంది వినతులు సమర్పించి తమ సమస్యలు తెలిపారు. శివజ్యోతి నగర్ లో రోడ్డులో యూడీఎస్ కాలువలు, సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, ఎమ్మార్ పల్లి టీటిడి ప్లాట్స్ లో తెలుగుగంగ నీరు సక్రమంగా రావడం లేదని, ప్రకాశం పార్కు నందు వాకింగ్ ట్రాక్ మరమ్మతులు చేయించాలని, శ్రీనివాసపురంలో ఉన్న వేస్ట్ షాప్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, మంచాల వీధిలో తెలుగుగంగ లైన్ కొరకు తవ్విన కాలువలు పూడ్చాలని, ఎన్.జి.ఓ. కాలనీలో రోడ్లపై పార్కింగ్ ఎక్కువయ్యిందని, కపిలతీర్థం కాలువలో పిచ్చి మొక్కలు ఎక్కువ కావడం వలన దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని, పాత మునిసిపల్ ఆఫీస్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయలేదు పరిష్కటించాలని, ప్రజల నుండి వచ్చిన సమస్యలను ఆయా విభాగాల అధికారులకు పంపి చర్యలు చేపడతామని కమిషనర్ తెలుపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రెవిన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, ఏసీపీ లు పార్వతి ప్రియ, మూర్తి, మేనేజర్ హసీమ్, శానిటరీ సూపర్వైజర్లు చెంచయ్య, సుమతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత - జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు

**-పిజిఆర్ఎస్ కార్యక్రమంలో 65 ఫిర్యాదులు స్వీకరణ.**

**- బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీస్ శాఖ లక్ష్యం.**

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి



తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయంలో లిజిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., అధ్యక్షతన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 65 ఫిర్యాదులు స్వీకరించారు. లిజిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీలు ఏ. శ్రీనివాసులు (పరిపాలన), శ్రీమతి శ్రీలత (మహిళా పోలీస్ స్టేషన్) ఫిర్యాదులను స్వీకరించి, బాధితుల సమస్యలను తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత అధికారులు చట్టపరిధిలో నిష్పాక్షికంగా విచారించి, నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని లిజిల్లా ఎస్పీ లి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అర్హులైన బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేదా నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా స్వీకరించి, చట్టపరమైన పరిధిలో వేగంగా, పారదర్శకంగా పరిష్కరించడం ద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు తెలిపారు.

# పెంచిన నిత్యావసర ధరలను వెంటనే తగ్గించాలి

## పివోడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మమత డిమాండ్

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,

పెరిగిన నిత్యావసర సరుకుల ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సైదాపురంలోని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మమత మాట్లాడుతూ: నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజల పై కేంద్ర ప్రభుత్వం మోయలేని భారాలను మోపుతుందని తీవ్రంగా విమర్శించారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్ ధరలు అధికంగా పెంచడం వల్లా ఎరువులు, నిత్యావసర సరుకుల ధరలు అధికంగా పెరిగిపోతున్నాయి. దీని వల్ల పేద, మధ్య తరగతి కుటుంబాలపై మరియు సన్న చిన్నకారు రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. ప్రజల కొనుగోలు శక్తిని దెబ్బ తీసేవిధంగా ధరల పెరుగుదల కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ వర్గాల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా మరోవైపు ప్రజల పై భారాలు వోపడం అవకాశవాద రాజకీయాలకు ధ్వంద ప్రమాణాలకు నిదర్శనమని అన్నారు. కార్పొరేట్ అనుకూలంగా విధానాలను రూపొందిస్తూ సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వాలు అందుకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఉన్నయి. ధరలు పెరగటంతో నెలవారి ఖర్చులు గణనీయంగా పెరిగాయని, ధరల నియంత్రణకు కేంద్రప్రభుతం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో లిప్రగతిశీల మహిళా సంఘం (పివోడబ్ల్యూ) జిల్లా అధ్యక్షులు పి. ఇందిరమ్మ, పి ఓ డబ్ల్యు జిల్లా కోశాధికారి కె. భవాని, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకురాలు జి. జయమ్మ, డి. లక్ష్మమ్మ లు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 275 అర్జీలు

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,



ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను జిల్లా కలెక్టర్ సావధానంగా వింటూ అర్జీలను స్వీకరించారు. అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటు, త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్ తదితర సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులను ఆదేశించారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా, అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో వచ్చిన అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివ శంకర్ నాయక్, భరత్ నాయక్, రామాం జనమ్మ, సంబంధిత శాఖల అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల వినతులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సిబ్బంది రసీదులను అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు:

రెవెన్యూ -- 152, సెర్ప్ 01, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 05, హోమ్ -19, పంచాయతీరాజ్ -31, కాలుష్య నియంత్రణ మండలి -- 1, బి సి వెల్ఫేర్ -1, ఎస్ ఎస్ ఎల్ ఆర్ -8, గనులు శాఖ -- 3, రూరల్ డెవలప్మెంట్ -1, తుడా -2, ఏ పి ఎస్ పి డి సి ఎల్ -3, హౌసింగ్ -- 1, రుయా -2, ఎస్ జి ఎస్ డబ్ల్యూ -5, వికలాంగుల సంక్షేమ శాఖ -1, పాఠశాల విద్య -8, కుటుంబ సంక్షేమం -5, ఎల్ డి ఎం -1, ఆర్ డబ్ల్యూ ఎస్ -1, దేవాదాయ శాఖ -1, ఎస్ సి కార్పొరేషన్ -2, టి టి డి -1, ఇరిగేషన్ -4, ఆర్ టి సి -1, సోషల్ వెల్ఫేర్ -2, ఉన్నత విద్య -1, చేనేత -1, రహదారి భవనాలు -1, కొ ఆపరేటివ్ -1, స్విమ్స్ -2, మత్స్య శాఖ -1, రిజిస్ట్రేషన్ స్టాంప్ లు -1, పశు సంవర్ధకం -2, పౌర సరఫరాలు -3, అటవీ శాఖ -1 వెరసి మొత్తం 275 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా, నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.

## టీటీడీ ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.1.11 కోట్ల విరాళం

### గోసంరక్షణకు భారీ విరాళం అందించిన మధురాం రెడ్డిని అభినందించిన టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తిరుమల



తిరుమల తిరుపతి దేవస్థానాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గోసంరక్షణ కార్యక్రమానికి హైదరాబాద్ బంజారా హిల్స్‌కు చెందిన కుంచాల మధురాం రెడ్డి భారీ విరాళాన్ని అందించారు. టీటీడీ ఆధ్వర్యంలోని ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.1 కోటి 11 లక్షల విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని టీటీడీ క్యాంపు కార్యాలయంలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడిని కలిసి మధురాం రెడ్డి ఈ విరాళాన్ని అందించారు. గోవుల సంరక్షణ, పోషణ, వాటి పరిరక్షణ కోసం టీటీడీ చేపడుతున్న కార్యక్రమాలకు తన వంతు సహకారంగా ఈ విరాళాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు మాట్లాడుతూ గోసంరక్షణకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం ఎంతో విలువైనదని అన్నారు. గోసంరక్షణను ఆధ్యాత్మిక, ధార్మిక బాధ్యతగా భావించి భారీ మొత్తంలో విరాళం అందించిన మధురాం రెడ్డి దాతృత్వాన్ని అభినందించారు. భక్తుల విశ్వాసానికి అనుగుణంగా గోసంరక్షణ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు టీటీడీ కృషి చేస్తోందని తెలిపారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ ద్వారా గోవుల సంరక్షణ, పోషణ, వైద్యం తదితర కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. గోసంరక్షణకు దాతలు, భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. గోసంరక్షణ కార్యక్రమానికి అందించిన రూ.1.11 కోట్ల విరాళం ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలకు తోడ్పాటు అందుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మధురాం రెడ్డిని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

## తిరుపతిలో క్లాక్ ఓ అగ్రికల్చర్, ఎన్సోలైట్ కార్పొరేట్ కార్యాలయం ప్రారంభం

### రైతాంగానికి ఆధునిక సాంకేతికత చేకూరాలి: డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి



రైతాంగానికి ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావాలని తుడా ఛైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్అఫిషియో సభ్యుడు, తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన



కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి కరకంబాడి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన క్లాక్ ఓ అగ్రికల్చర్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్సోలైట్ సంస్థల సంయుక్త కార్పొరేట్ కార్యాలయాన్ని డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆటోమేషన్, నూతన ఆవిష్కరణలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. వ్యవసాయంలో సాంకేతికతను విస్తృతంగా వినియోగించడం ద్వారా రైతులకు సమయం, శ్రమ ఆదా కావడంతో పాటు ఉత్పాదకత పెరిగే అవకాశం ఉందన్నారు. 'యూనిఫామ్ గ్రోత్- రియల్ ఆటోమేషన్- పార్టనరింగ్ ఫర్ సక్సెస్' అనే లక్ష్యంతో పనిచేస్తున్న క్లాక్ ఓ అగ్రికల్చర్, ఎన్సోలైట్ సంస్థలు వ్యవసాయ రంగానికి సాంకేతిక చేయూత అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేసి వ్యవసాయ రంగ అభివృద్ధికి సంస్థలు మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు. తిరుపతిలో కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా వ్యవసాయరంగానికి సంబంధించిన ఆధునిక సేవలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సాంకేతిక పరిష్కారాలను అందిస్తూ సంస్థలు విజయవంతంగా ముందుకు సాగాలని డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

## హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన మరియు ఆరోగ్య ప్రచార రథం, ర్యాలీ




ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు దిశా విభాగం సహకారంతో సోమవారం నవజీవన్ ఆర్గనైజేషన్ -సి.సి-పి.యు ప్రాజెక్టు ఆధ్వర్యంలో " ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి క్యాంపెయిన్" లో భాగంగా ఆరోగ్య ప్రచార రథం మరియు ర్యాలీ ల ద్వారా నాయుడుపేట మండలం లోని ఎల్.ఎ. సాగరం లోని జడ్.పి.హైస్కూల్ మరియు జువ్వలపాళెం గ్రామాలలో హెచ్ఐవి/ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాప్తి కారకాలు, ఎలా వ్యాపించదు, హెచ్ఐవి/ఎయిడ్స్ లక్షణాలు, అవి రాకుండా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత, చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి, హెచ్ఐవి/ఎయిడ్స్, క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖవ్యాధులు మరియు చికిత్స గురించి, డ్రగ్స్ వాడకం వలన కలిగే ఇబ్బందులు, కండోమ్ యొక్క ఉపయోగం గూర్చి, హెచ్ఐవి/ఎయిడ్స్ ఏక్ట్ 2017, ఎ.ఆర్.టి మందులు, ఏ.పి.శాక్స్ యాప్, టోల్ ఫ్రీ నెంబర్ 1097 గూర్చి తెలుపుతూ, మీ ద్వారా తెలియని వాళ్లకు తెలియజేయమని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ప్రాజెక్టు మేనేజర్ కె. బాలాజి, ఓ.ఆర్.డబ్ల్యూలు యమ్. సాయి లక్ష్మి, పి. ధనలక్ష్మి, ఆర్. భువనేశ్వరి, ఎ.యన్.యమ్ జి.శ్రీలత, పి.ఇ లు, 450 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు 200 మంది సాధారణ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల అనంతరం సంస్థ ఎ.యన్.యమ్ ద్వారా జువ్వలపాళెం గ్రామంలో 15 మందికి హెచ్ఐవి పరిక్షలు నిర్వహించి వారి స్థితిని వారికి తెలియజేయడం జరిగింది.

## మోహన్ బాబు యూనివర్సిటీలో 'ఐఏసిఎమ్ఐ-2026'

### జాతీయ సదస్సు ప్రారంభం..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



మోహన్ బాబు యూనివర్సిటీలోని ఎమ్‌బి స్కూల్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో "ప్రజారోగ్యంలో ఆయుష్, కమ్యూనిటీ మెడిసిన్ అనుసంధానం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు సోమవారం విశ్వవిద్యాలయ పరిధిలోని దాసరి ఆడిటోరియంలో ఘనంగా ప్రారంభమైంది. విద్యావేత్తలు, పరిశోధకులు,



ఆరోగ్య నిపుణులు, విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరైన ఈ సదస్సులో, ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేయడంలో ఆయుష్ వైద్య విధానాల పాత్రపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా సమగ్ర ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నివారణ వ్యూహాలు, ఆధునిక ఆధారిత వైద్య పద్ధతులు, అంతరశాఖ పరిశోధనల ద్వారా స్థిరమైన ప్రజారోగ్య నమూనాలను అందించే విషయాలపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సదస్సు ప్రారంభోత్సవానికి గ్లోరీ ఫార్మా కంపెనీ సీఈఓ డాక్టర్ రామచంద్ర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎం. నిరంజన్ బాబు అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ, భారత్‌లోని ప్రధాన ఆరోగ్య వ్యవస్థలో ఆయుష్‌తో సహా వివిధ సంప్రదాయ సంరక్షణ విధానాలను సమన్వయం చేయడం నేడు అవసరమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన మోహన్ బాబు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ పి. వెంకటరమణ మాట్లాడుతూ, ఆధార ఆధారిత సంరక్షణ విధానాలు, విభాగాంతర సహకారం ప్రజారోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తాయని పేర్కొన్నారు. ?సదస్సు మొదటి రోజు శాస్త్రీయ సమావేశాల్లో తిరుపతి ఎస్వీ ఆయుర్వేదిక్ మెడికల్ కాలేజీకి చెందిన ప్రొఫెసర్ రేణు దీక్షిత్, స్విమ్స్ ప్రతినిధి డాక్టర్ శివ సంతోష్ కుమార్, రాస్ కృషి విజ్ఞాన కేంద్రం ప్రొఫెసర్ శ్రీనివాస్ నిపుణులుగా పాల్గొని కీలక ప్రసంగాలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, దేశంలో సమగ్ర, స్థిరమైన ప్రజారోగ్యాన్ని సాధించాలంటే సంప్రదాయ ఆరోగ్య విజ్ఞానాన్ని ఆధునిక కమ్యూనిటీ మెడిసిన్ పద్ధతులతో అనుసంధానించాలని పిలుపునిచ్చారు. వ్యాధి నివారణ చర్యలు, శాస్త్రీయ పరిశోధనలు, సాంప్రదాయ వైద్యం కలగలసిన నూతన సంరక్షణ విధానాలే భవిష్యత్ ఆరోగ్య రంగానికి బలమైన పునాది అవుతాయని స్పష్టం చేశారు.హా ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీన్ డాక్టర్ ఎం.ఆర్. జయప్రకాశ్, ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. రాధలు ప్రొఫెసర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం...

**ఒకే రోజు 5 సాధారణ ప్రసవాలు.. ప్రభుత్వ వైద్య సేవల సత్తా చాటిన రాపూరు ఆసుపత్రి -తల్లీబిడ్డలు క్షేమం.. వైద్యుల సేవలకు ప్రజల ప్రశంసల జల్లు**

**గత నెలలో 23 ప్రసవాలు.. ప్రభుత్వ ఆసుపత్రిపై పెరుగుతున్న విశ్వాసం**

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,



ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో లేవనే అపోహలను చెరిపేస్తూ రాపూరు సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్‌సీ) మరోసారి తన సత్తాను నిరూపించింది. ఆదివారం ఒక్క రోజులోనే ఐదు సాధారణ ప్రసవాలను విజయవంతంగా నిర్వహించి అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. ప్రైవేట్ ఆసుపత్రులకు ఏమాత్రం తీసిపోని వైద్య సేవలతో రాపూరు సీహెచ్‌సీ ఇప్పుడు జిల్లాలోనే ఆదర్శంగా నిలుస్తోంది. అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యుల సేవలు, అంకితభావంతో పనిచేస్తున్న సిబ్బంది సమన్వయంతో ఈ ఐదు ప్రసవాలు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా విజయవంతంగా పూర్తయ్యాయి. ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్ దేదీప్య నేతృత్వంలో జరిగిన ఈ వైద్య సేవలు ప్రజల ప్రశంసలు అందుకుంటున్నాయి. ప్రస్తుతం ప్రసవించిన తల్లులు, నవజాత శిశువులు అందరూ ఆరోగ్యంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు. ఇటీవల కాలంలో అధిక ఖర్చులతో ప్రైవేట్ ఆసుపత్రుల వైపు పరుగులు తీస్తున్న ప్రజలకు రాపూరు సీహెచ్‌సీ ఒక ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది. గత నెలలోనే 23 ప్రసవాలను విజయవంతంగా నిర్వహించడం ఈ ఆసుపత్రిపై ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా సీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అర్షియా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత గర్భిణీలకు సురక్షితమైన, నాణ్యమైన ప్రసూతి సేవలను ఉచితంగా అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నందున గర్భిణీలు అనవసరంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో లక్షలు ఖర్చు చేయకుండా ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాపూరు సీహెచ్‌సీ సాధించిన ఈ ఘనతతో ప్రభుత్వ వైద్య సేవలపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## కాణిపాకం బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్‌కు ఆహ్వానం:-

ప్రజా భూమి ప్రతినిధి పూతలపట్టు నియోజకవర్గం,



కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలకు చిత్తూరుజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ కు కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయ కమిటీ ఆహ్వానం పలికింది. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో కలెక్టర్ ఛాంబర్ లో ఆలయ చైర్మన్ టి. సురేంద్రబాబు (మణి నాయుడు), ఈవో పెంచల కిషోర్ కలెక్టర్ ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ నెల 14 నుంచి అక్టోబర్ 4 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు జిల్లా కలెక్టర్ కు వేదాశీర్వచనం చేసి, స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయాలి..

### - ఏ. ఐ.టి. యు .సి జిల్లా అధ్యక్షులు కె. నారాయణ.

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు,




ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏ. ఐ.టి. యు.సి జిల్లా అధ్యక్షులు కె.నారాయణ పేర్కొన్నారు. సోమవారం గూడూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏ. ఐ. టి. యు.సి అధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 21 ,31 ను వెంటనే రద్దు చేయాలన్నారు . స్త్రీ శక్తి పథకం వలన ఇప్పటికే ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోయారన్నారు. పెట్రోల్ , డీజిల్ జి. ఎస్టీ పరిధిలోకి తీసుకురావాలన్నారు.డ్రైవర్లకు ఈ.ఎస్. ఐ , పి. ఎఫ్ లు ఇవ్వాలన్నారు. ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జి. శశి కుమార్ , నరసింహులు, జగదీష్, నజీర్, వెంకటాద్రి, విజయ్, ధన, చిరంజీవి, శ్రీనివాసులు రెడ్డి, రాజా, రాఘవులు ,తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానం వల్ల మన కళ్ళు బ్రతికే ఉంటాయి

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు



మృతి చెందిన తర్వాత నేత్రదానం చేయడం వల్ల మన కళ్ళు బ్రతికే ఉంటాయని ప్రపంచాన్ని చూస్తాయని నేత్రదానంపై అపోహలు మానుకోవాలని గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపర్డెంట్ షరీనా వెల్లడించారు.గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు నేత్రదానం గొప్పతనాన్ని తెలియజేస్తూ కరపత్రాలను వైద్యులు విడుదల చేశారు హాస్పిటల్ సూపర్డెంట్ షరీనా మాట్లాడుతూ 41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నాయని మనిషి చనిపోయిన తర్వాత కళ్ళు దానం చేస్తే ఆ కళ్ళు ఇంకొకరికి అమర్చి వారికి జీవితాన్ని కలిగించవచ్చని మనం చనిపోయిన మన కళ్ళు ప్రపంచాన్ని చూస్తాయని ప్రతి ఒక్కరూ నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ ప్రసన్న ,వైద్యులు హెలినా ,తనుషా, స్నేహ, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 10న గూడూరులో మెగా జాబ్ మేళా

ప్రజా భూమి ప్రతినిధి గూడూరు



లక్ష్య ఫౌండేషన్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో గూడూరు డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో ఈ నెల 10వ తేదీ మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నారని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు కోరారు.గూడూరు పట్టణంలోని డి ఆర్ డబ్ల్యు మహిళా కళాశాలలో లక్ష్య ఫౌండేషన్ బెంగళూరు వారి ఆధ్వర్యంలో జరగనున్న మెగా జాబ్ మేళా కరపత్రాలను ఫౌండేషన్ నిర్వాహకులు మరియు కళాశాల అధ్యాపకులు విడుదల చేశారు ప్రిన్సిపాల్ హనుమంతరావు మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ గూడూరు డి ఆర్ డబ్ల్యు కళాశాలలో లక్ష్య, ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా జరుగుతుందని అనేక కంపెనీ ప్రతినిధులు వస్తున్నారని అన్నారు గూడూరు పరిసర ప్రాంతంలో ఉన్న నిరుద్యోగులు అందరూ జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలు పొందాలని సూచించారు.

## వినాయక మంటపాలకు అనుమతులు పూర్తిగా ఉచితం - సింగిల్ విండోను సద్వినియోగం చేసుకోండి -బంగారుపాళ్యం సీఐ శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి బంగారుపాళ్యం,



బంగారుపాళ్యం మండల ప్రజలకు వినాయక చవితి సందర్భంగా మంటపాల ఏర్పాటుకు ప్రభుత్వం ద్వారా సింగిల్ విండో క్లియరెన్స్ విధానాన్ని అమలు చేస్తోందని, అనుమతులకు ఎలాంటి రుసుము లేదని బంగారుపాళ్యం ఇన్స్పెక్టర్ కత్తి శ్రీనివాసులు తెలిపారు. ఇంతకు ముందు అగ్నిమాపక, మున్సిపల్, విద్యుత్, పోలీస్ శాఖల నుండి విడివిడిగా చీూజ లు తీసుకోవాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ ఇబ్బంది లేకుండా ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. దరఖాస్తు విధానం: స్త్రుఖఅవంప్త్రబ్ఖిజ.అవ్ వెబ్‌సైట్‌లో ఎంచుకుని, మొబైల్ నంబర్, నమోదు చేసి, నిర్వాహకుల వివరాలు, మంటపం ప్రదేశం, విగ్రహం ఎత్తు, ప్రతిష్ట, నిమజ్జనం వివరాలు నమోదు చేసి సబ్మిట్ చేయాలి. జనరేట్ అయి పోలీస్ లాగిన్ కు వెళ్తుంది. అధికారులు పరిశీలించి అనుమతిస్తారు. అనంతరం ౹= జశీంవ తో కూడిన చీూజ, నియమ నిబంధనల బుక్‌లెట్ డౌన్‌లోడ్ అవుతుంది. దాన్ని ప్రింట్ తీసి మంటపంలో ఉంచాలి. పండుగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, పోలీసులకు సహకరించాలని సీఐ కోరారు.

## శాంతియుత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించాలి: చంద్రగిరి సీఐ సురేష్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి,చంద్రగిరి:




మండల ప్రజలందరికీ చంద్రగిరి సీఐ సురేష్ కుమార్ ముందుగా వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. సెప్టెంబర్ 14న జరగనున్న వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన ప్రజలకు, మండపాల నిర్వాహకులకు పిలుపునిచ్చారు. పండుగ సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.మండపాల ఏర్పాటు సమయంలో రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యుత్ వైర్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, షార్ట్ సర్క్యూట్ వంటి ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన కరెంట్ బోర్డులను అమర్చుకోవాలని సూచించారు. పరిసరాల ప్రజలకు అసౌకర్యం కలిగించేలా అధిక శబ్దంతో డీజేలు పెట్టవద్దని, ఆహ్లాదకరమైన వాతావరణంలో పూజలు నిర్వహించాలని పేర్కొన్నారు. యువత అత్యుత్సాహానికి దూరంగా ఉంటూ నిబంధనలు పాటించాలని, నిర్వాహకులు భక్తుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల బందోబస్తు విధుల్లో సిబ్బంది పాల్గొనాల్సి ఉన్నందున, స్థానిక బందోబస్తు మరియు నిమజ్జన కార్యక్రమాలకు సమన్వయం ఎంతో అవసరమని సీఐ తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు, భద్రతా ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు విగ్రహాల నిమజ్జనాన్ని వీలైనంత వరకు పండుగ అనంతరం మూడో రోజునే పూర్తి చేసుకునేలా నిర్వాహకులు సహకరించాలని కోరారు. గ్రామాలు, పట్టణాల్లో ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను ఆనందంగా జరుపుకుంటూనే, ఇతరులకు ఇబ్బంది కలగకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# కొత్త పింఛన్లకు గ్రీన్ సిగ్నల్ సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ

### అర్హులందరికీ ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం- కందేరి కార్తీక్ చౌదరి

ప్రజాభూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియను ప్రారంభించడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ చౌదరి తెలిపారు. సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్త పింఛన్ల దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఆయన వెల్లడించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సమాన ప్రాధాన్యతతో అమలవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ మార్గదర్శకత్వంలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని అన్నారు. కొత్త పింఛన్ల కోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కావడం వల్ల పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర లబ్ధిదారులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. గతంలో వివిధ కారణాలతో పింఛన్లు పొందలేకపోయిన వారు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం ద్వారా సామాజిక



భద్రతను మరింత బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా ముందుకు తీసుకెళ్తుండగా, మంత్రి నారా లోకేష్ ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ పాలనలో వేగం పెంచుతున్నారని అన్నారు.తిరుపతి పార్లమెంట్ పరిధిలోని అర్హులైన ప్రతి ఒక్కరూ రేపటి నుంచి తమ గ్రామ లేదా వార్డు సచివాలయాలను సంప్రదించి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని వినియోగించుకోవాలని కందేరి కార్తీక్ చౌదరి విజ్ఞప్తి చేశారు.

# అరిగిలవారిపల్లెలో ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు..!

### భక్తి శ్రద్ధలతో మహిళలు పూజలు నిర్వహణ..



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి: చంద్రగిరి మండలం పనపాకం పంచాయితి అరిగిలవారిపల్లె గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని పెద్దలు,యువత, మహిళలందరూ భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీకృష్ణ భజన మందిరం వద్ద శ్రీకృష్ణ విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరణ చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా 9 రోజులు పాటు అరిగిలవారిపల్లెలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను నిర్వహిస్తారు. చిన్న పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించారు. సాయంత్రం గ్రామంలోని మహిళలందరూ పూజా సామాగ్రి,వివిధ రకాల పిండి వంటలతో శ్రీ కృష్ణ భజన మందిరం వద్దకు చేరుకుని పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని ప్రజలకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.ఈకార్యక్రమంలో బొజ్జా వెంకటరత్నం, పానేటి చెంగల్రాయులు,గార్డు క్రిష్ణయ్య, కసాగోపాల్,మునిరత్నం, చెంగల్రాయులు, విజయ్, లోకనాథం, ఆనంద, శేషాద్రి, దేవేంద్ర, క్రిష్ణయ్య, సోముశేఖర్, రెడ్డెప్ప, వెంకటాద్రి, పెద్ద ఎత్తున మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వాటర్‌షెడ్ నిధులతో మూడు చెరువుల సమగ్ర అభివృద్ధి, సుందరీకరణ

### త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి -:జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్

ప్రజా భూమి ప్రతినిధి,లితిరుపతి, తిరుపతి జిల్లాలో వాటర్‌షెడ్ నిధులతో మూడు సంప్రదాయ నీటి వనరులను సమగ్రంగా అభివృద్ధి చేసి, సుందరీకరించి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్, ఐఏఎస్ తెలిపారు.తన చొరవతో డబ్ల్యూ డి సి -పిఎంకె వైయస్ 2.0లోని 'ఫ్లెక్సీ ఫండ్' ద్వారా జిల్లాలోని మూడు సంప్రదాయ నీటి వనరుల నవీకరణ పనులకు రాష్ట్ర స్థాయి మంజూరు కమిటీ అనుమతి మంజూరు చేసిందన్నారు. ఇందులో భాగంగా మొత్తం రూ.1.30 కోట్లతో మూడు చెరువుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.నందిగుంట చెరువు, తిరుపతి రూరల్



మండలం -- రూ.43.20 లక్షలు

చెన్నైగుంట చెరువు, తిరుపతి రూరల్ మండలం -- రూ.41.02 లక్షలు

తూకివాకం చిన్నచెరువు, రేణిగుంట మండలం




-- రూ.45.80 లక్షలు

చెరువుల కట్టలను వెడల్పు చేసి వాకింగ్ ట్రాక్‌లను అభివృద్ధి చేయడంతో పాటు రహదారికి ఇరువైపులా కెర్బ్ స్టోన్స్ ఏర్పాటు పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు త్వరలో బెంచీలు, సౌర దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పిల్లల వినోదం, ప్రజల ఆరోగ్య పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని ఆట పరికరాలతో కూడిన చిల్డ్రన్ పార్క్, ఓపెన్ జిమ్‌లను కూడా అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు."చెరువుల అభివృద్ధి పనులు అత్యంత వేగవంతంగా కొనసాగుతున్నాయి. త్వరలోనే పనులను పూర్తి చేసి పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ఈ వసతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు

# పొంచి ఉన్న ప్రమాదం... పిల్లల ప్రాణాలకు పెనుముప్పు...

### లైన్ మ్యాన్ నిర్లక్ష్యం... తల్లిదండ్రుల ఆందోళన...

### భయంతో బిక్కు.. బిక్కు మంటున్న గ్రామస్తులు...




ప్రజా భూమి ప్రతినిధి గూడూరు, నెల్లూరు జిల్లా, సైదాపురం మండలం, తూర్పుపూండ్ల గ్రామంలో అంకమ్మ గుడి సమీపంలో విద్యుత్ తీగలు స్తంభం నుంచి కిందకు జారడంతో ప్రమాదం జరిగే అవకాశం ఉందని గ్రామస్తుల ఆవేదన...గ్రామంలో ప్రధాన మార్గం కావడంతో ప్రతిరోజు అనేకమంది ఈ మార్గంలో సంచరిస్తూ ఉంటారు... స్కూల్ పిల్లలు బస్సులు ఇదే మార్గం నుంచి ప్రతిరోజు స్కూల్ కి వెళ్తూ ఉంటాయి...బస్సుకి అతి సమీపంలో కరెంటు తీగలు ఉన్నాయి... పిల్లలు చేతులు బయట పెడితే కరెంటు తీగలు చేతికి తగిలి ప్రమాదం సంభవిస్తుందేమో అని తల్లిదండ్రులు అనుక్షణం భయపడుతున్నారు...

కర్ర ట్రాక్టర్లు, ఖరీఫ్ వరి, సీజన్ కావడంతో గడ్డి ట్రాక్టర్లు ఈ దారిలో రావాలంటే గజగజ వణుకుతున్న గ్రామస్తులు...గ్రామస్తులు చెబుతున్న వివరాల ప్రకారం... అనేకసార్లు లైన్ మ్యాన్ కి విన్నవించుకున్న ఫలితం లేదు ... ఎటువంటి చర్యలు లేవు...అంటూ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు...ఉన్నతాధికారులు సత్వరమే స్పందించి చేతికి తగులుతున్న కరెంటు తీగలను బాగు చేయాలని గ్రామస్తులు విన్నవించుకుంటున్నారు...వేచి చూద్దాం ఇకనైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరిస్తారో లేదో...

# నకిలీ బంగారంతో రూ.5 కోట్లకు పైగా రుణాలా..!!

### -హిందూపురం డీసీసీబీలో బంగారు రుణాల వ్యవహారం కలకలం -110 రుణ ఖాతాల్లో ఆభరణాల పరిశీలన

### -పలు ఆభరణాలు నకిలీవిగా గుర్తింపు -అధికారుల పాత్రపైనా అనుమానాలు -సమగ్ర దర్యాప్తుకు డిమాండ్

ప్రజాభూమి, హిందూపురం టౌన్ హిందూపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు శాఖలో బంగారు రుణాల వ్యవహారం కలకలం రేపుతోంది. నకిలీ బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి కోట్ల రూపాయల రుణాలు పొందిన వ్యవహారం ఉన్నతాధికారుల తనిఖీల్లో వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఏకంగా రూ.5 కోట్లకు పైగా రుణాలు మంజూరైనట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో బ్యాంకు వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. నకిలీ బంగారం బ్యాంకులోకి ఎలా వచ్చింది, దాని నాణ్యతను ఎవరు నిర్ధారించారు, ఇంత భారీ మొత్తంలో రుణాలు ఎలా మంజూరయ్యాయి అన్న ప్రశ్నలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. బంగారం తాకట్టు పెట్టి రుణాలు పొందిన ఖాతాలను పరిశీలించేందుకు అనంతపురం నుంచి సీనియర్ మేనేజర్లు, ఇతర ఉన్నతాధికారులు హిందూపురం శాఖకు చేరుకుని తనిఖీలు నిర్వహించినట్లు తెలుస్తోంది. సుమారు 110 బంగారు రుణ ఖాతాలకు సంబంధించిన తాకట్టు ఆభరణాలను పరిశీలించినట్లు సమాచారం. ఈ పరిశీలనలో కొన్ని ఆభరణాలు అసలైనవిగా ఉండగా, మరికొన్ని నకిలీవిగా గుర్తించినట్లు తెలుస్తోంది. దీంతో ఈ రుణాల



మంజూరులో జరిగిన ప్రక్రియపై ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు సమాచారం. నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి రూ.5 కోట్లకు పైగా రుణాలు మంజూరైనట్లు ప్రాథమిక తనిఖీల్లో తేలినట్లు వస్తున్న సమాచారం బ్యాంకు వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. ఇంత పెద్ద మొత్తంలో రుణాలు మంజూరు చేసే సమయంలో బంగారం స్వచ్ఛత, బరువు, విలువను నిర్ధారించే ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టారా అన్నది ఇప్పుడు కీలకంగా మారింది. తాకట్టు బంగారాన్ని పరిశీలించిన వారు ఎవరు, ఆభరణాల విలువను ఏ ప్రాతిపదికన నిర్ణయించారు అన్న వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. ఈ వ్యవహారంలో బ్యాంకు మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ల పాత్రపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బ్యాంకులో పనిచేస్తున్న ఓ అధికారికి హిందూపురంలోని ఓ బంగారు వ్యాపారితో బంధుత్వ సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ సంబంధాల నేపథ్యంలో నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి రుణాలు పొందిన వ్యవహారంలో ఏమైనాగ పాత్ర ఉందా అన్న కోణంలోనూ దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉంది. అయితే సంబంధాలు ఉన్నాయనే ఆరోపణ మాత్రమే ఆధారంగా ఎవరి ప్రమేయాన్నీ నిర్ధారించలేమని, పూర్తి విచారణలో వాస్తవాలు తేలాల్సి ఉంది. మరోవైపు బంగారు రుణాల మంజూరులో బ్యాంకు నిబంధనలు పాటించారా లేదా అన్నది కూడా ప్రశ్నార్థకంగా మారింది. సాధారణంగా తాకట్టు బంగారం స్వచ్ఛత, బరువు, విలువను నిర్ధారించిన తర్వాతే రుణం మంజూరు చేయాల్సి ఉంటుంది. అలాంటప్పుడు నకిలీ ఆభరణాలు గుర్తింపునకు రాకుండా రుణాలు ఎలా మంజూరయ్యాయన్నది తేలాల్సి ఉంది. ఒకవేళ విధి నిర్వహణలో నిర్లక్ష్యం జరిగి ఉంటే బాధ్యులెవరు, ఉద్దేశపూర్వకంగా నిబంధనలను ఉల్లంఘించి ఉంటే అందులో ఎవరి పాత్ర ఉంది అన్నది విచారణలో తేలాల్సి ఉంది. కోట్ల రూపాయల విలువైన బంగారు రుణాల వ్యవహారం కావడంతో బ్యాంకు ఉన్నతాధికారులు దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలుస్తోంది. తనిఖీల్లో గుర్తించిన ఆభరణాలు, సంబంధిత రుణ ఖాతాలు, పత్రాలు, రికార్డులను పరిశీలిస్తూ పూర్తి వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. అసలు నకిలీ బంగారం ఎంత మొత్తంలో తాకట్టు పెట్టారు, దాని ఆధారంగా ఎంత రుణం మంజూరైంది, బ్యాంకుకు జరిగిన వాస్తవ నష్టం ఎంత, ఈ వ్యవహారంలో ఎంతమంది పాత్ర ఉంది నష్టాన్ని ఎలా రికవరీ చేస్తారన్న అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అధికారుల పూర్తిస్థాయి దర్యాప్తు అనంతరం మాత్రమే ఈ వ్యవహారంలో వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. నకిలీ బంగారం తాకట్టు వ్యవహారం నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతోపాటు బ్యాంకుకు జరిగిన నష్టాన్ని రికవరీ చేయాల్సిన అవసరం ఉంది. కోట్ల రూపాయల ప్రజాధనానికి సంబంధించిన వ్యవహారం కావడంతో విచారణను పారదర్శకంగా నిర్వహించి వాస్తవాలను బహిర్గతం చేయాలని ఖాతాదారులు కోరుతున్నారు.

# ఇన్ టచ్ పరిశ్రమ ముందు సిఐటీయు ఆధ్వర్యంలో ధర్నా




ప్రజాభూమి ప్రతినిధి (నాయుడుపేట) ఓజిలి మండలం అత్తివరం గ్రామంలో ఇంట్రచ్ కంపెనీ లో 29 మంది కార్మికులను వనిలో నుంచి తొలగించడం అన్యాయమని సిఐటి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిఐటీయు నాయకులు కార్మికులతో కలిసి ఇన్ టచ్ పరిశ్రమ ముందు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కేరడార్ అధ్యక్షులు ఎస్.కె అబ్దుల్లా మాట్లాడుతూ పరిశ్రమను స్థాపించే ముందు ప్రజలు అంగీకారం లేకుండానే ఇష్టానుసారంగా పరిశ్రమను పెట్టి ఆదాయాలు సంపాదించుకుంటూ స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి వలస కార్మికులతో పనిచేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానికులకు చీపర్ పోస్టులు 30 మందిని ఏర్పాటు చేసుకుని వారికి కనీస వేతనం పిఎఫ్ వి ఎస్ ఐ ఇంక్రిమెంట్లు జీతంతో కూడిన సెలవులు ఇవ్వకపోగా ట్రావెల్ చార్జీలు ఇవ్వడం లేదన్నారు.క్యాంటీన్ ఉన్న కార్మికులకు అనుమతి లేదు అని తెలిపారు.పరిశ్రమల్లో కార్మికులకు ప్రమాదాలు జరిగినప్పుడు డ్యూటీ డాక్టర్లు అంబులెన్స్ లేవని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్మికులు ప్రసన్న నాగమ్మ మాట్లాడుతూ ఈ పరిశ్రమ పెట్టి కలుషిత నీటిని చెరువులోకి విడుదల చేయడం వలన పంట నష్టం జరగడమే కాక మూగజీవాలు ప్రమాద బారిన పడుతున్నాయని తెలిపారు. దుమ్ము పొల్యూషన్ తో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బాగున్న రోడ్లను భారీ వాహనాలతో ధ్వంసం చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదన్నారు.ఇకనైనా తొలగించిన 29 మంది స్థానిక కార్మికులకు అవకాశం కల్పించి చట్టపరమైన సౌకర్యాలు కల్పించని పక్షంలో గ్రామస్తుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అనురాధ, గీత,కల్పన,మంజులమ్మ, తదితరులు పాల్గొన్నారు

# కరువు మండలాలుగా ప్రకటించి సహాయక చర్యలు చేపట్టాలి-ఆర్ఎస్పీ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

ప్రజాభూమి, హిందూపురం టౌన్ రాష్ట్రంలో నెలకొన్న తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తక్షణమే కరువు మండలాలను ప్రకటించి రైతులు, కూలీలు, పేద ప్రజలను కరువు భారి నుంచి ఆదుకోవాలని ఆర్ఎస్పీ పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం హిందూపురం తహసీల్దార్ వెంకటేష్ కు ఆర్ఎస్పీ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వెంకటేశులు, శివశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్పీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లోనూ రైతులు అరకొరగా పంటలు సాగు



చేసినప్పటికీ అవి కూడా ఎండిపోయే పరిస్థితి నెలకొందన్నారు. పెట్టుబడులు పెట్టి పంటలు సాగు చేసిన రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మరోవైపు వ్యవసాయ కూలీలకు పనులు లేక జీవనోపాధి కష్టంగా మారిందన్నారు. కరువు పరిస్థితుల తీవ్రత మనుషులకే పరిమితం కాకుండా పశువులపైనా ప్రభావం చూపుతోందన్నారు. పశువులకు మేత కొరత తీవ్రంగా ఉందని, ప్రభుత్వం తక్షణమే మండల కేంద్రాల్లో గడ్డి కేంద్రాలను ఏర్పాటు చేసి పశువులకు మేత అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని కోరారు.

కరువు ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు కనీసం ఏడాది పాటు ఉపాధి హామీ పనులు కల్పించాలని, రైతుల రుణాలను మాఫీ చేసి వారికి ఆర్థికంగా అండగా నిలవాలని కోరారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అందించి ఆదుకోవాలని, మహిళలకు నెలకు రూ.1,500 అందిస్తామన్న పథకాన్ని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇక పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో పేదల జీవన పరిస్థితులు మరింత దయనీయంగా మారాయని నాయకులు తెలిపారు. బాడుగ ఇళ్లలో నివసిస్తున్న పేదలు అద్దెలు చెల్లించలేని స్థితిలో ఉన్నారని, అర్హులైన పేదలకు టిడ్కో ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని వినతిపత్రంలో కోరారు. కరువు పరిస్థితులను ప్రభుత్వం తక్షణమే గుర్తించి ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలు చేపట్టకపోతే రైతులు, కూలీలు, పేదలు మరింత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆర్ఎస్పీ నాయకులు హెచ్చరించారు. ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే కరువు సహాయక చర్యలు ప్రారంభించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్లాస్టిక్ వాడకంపై పులివెందులలో ముమ్మర తనిఖీలు -కమీషనర్ తనూజ



ప్రజాభూమి, పులివెందుల పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయాలు, నిల్వను పూర్తిగా నివారించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ తనూజ తెలిపారు.పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు, నిషేధిత ప్లాస్టిక్ వస్తువులపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, పునర్వినియోగ సంచులు, పర్యావరణహిత వస్తువులను వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పడవేయకుండా, తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి పట్టణ పరిశుభ్రతకు సహకరించాలని కోరారు.



ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించండి -- పర్యావరణాన్ని పరిరక్షించండి అని పిలుపునిచ్చారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం



ప్రజా భూమి ప్రతినిధి:- బుచ్చినాయుడు కండ్రిగ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు కొని బుచ్చినాయుడు కండ్రిగ, వరదయ్య పాలెం మండలాల విద్యాశాఖ అధికారు లతో పాటు ప్రధానోపాధ్యాయులను నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా బుచ్చినాయుడు కండ్రిగ ఎంఈఓ ఎ. మునిసుబ్రహ్మణ్యం, వరదయ్యపాలెం ఎంఈఓ కె. రవీంద్రనాథ్, సరస్వతి గున్నయ్య, కళ్లిపేట ప్రధానోపాధ్యాయురాలు వాణి, వరదయ్యపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్యలకు శాలువాలు, మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవజీవన్ సంస్థ ట్రెజరర్ శాంతికుమార్, కోఆర్డినేటర్లు కుప్పయ్య, డేవిడ్ మాట్లాడుతూ విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేయడం వల్ల మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని తెలిపారు. సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు నవజీవన్ సంస్థ చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో బుచ్చినాయుడు కండ్రిగ మండలానికి చెందిన ఇద్దరు, వరదయ్యపాలెం మండలానికి చెందిన ముగ్గురు మండల ప్రథమ విద్యార్థులను ఎంపిక చేసి, ఒక్కొక్కరికి రూ.5,000 నగదు బహుమతి, మెమెంటో, శాలువాతో సత్కరించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, నవజీవన్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల వివరాల సేకరణ పక్కాగా చేపట్టాలి

### -ఈ నెల 12లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలి -కమిషనర్ మల్లికార్జున



ప్రజాభూమి, హిందూపురం టౌన్ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల వివరాల సేకరణను పక్కాగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున బీఎల్‌ఓలకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించి నమోదు చేయాలని ఆదేశించారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణ వ్యాప్తంగా పనిచేస్తున్న బూత్ స్థాయి అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ, పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్లను గుర్తించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు. సోమవారం నుంచి ఈ నెల 12వ తేదీ వరకు బీఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి ఆయా కేటగిరీలకు చెందిన ఓటర్ల వివరాలను సేకరించాల్సి ఉంటుందన్నారు. ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఓటర్ల వివరాల సేకరణలో నిర్లక్ష్యం వహించకుండా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉన్న సమాచారాన్ని పరిశీలించి నమోదు చేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. సేకరించిన వివరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని, ఈ ప్రక్రియలో బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సర్వే సందర్భంగా ఎదురయ్యే సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ క్రాంతికుమార్, టీపీఓ అబ్దుల్ సత్తార్, రెవెన్యూ అధికారి విజయభారతి, మున్సిపల్ అధికారులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

# మీటర్ రీడర్లకు సకాలంలో జీతాలు చెల్లించాలి

## -ఏఐటీయూసీ ఆధ్వర్యంలో విద్యుత్ డీఈ కార్యాలయం ఎదుట ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

మీటర్ రీడర్లకు ప్రతినెలా సకాలంలో జీతాలు చెల్లించడంతోపాటు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం హిందూపురం పట్టణంలోని విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మీటర్ రీడర్లు ధర్నా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మీటర్ రీడర్లు ధర్నాలో పాల్గొని తమ సమస్యలను పరిష్కరించాలని నినదించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు బండి ఆనంద్‌రాజు, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కనిశెట్టిపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ, కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం మీటర్ రీడర్లకు ప్రతి నెలా ఐదో తేదీలోపు జీతాలు చెల్లించాల్సి ఉన్నప్పటికీ, నెలలు గడుస్తున్నా సకాలంలో వేతనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల కోసం ప్రతినెలా కాంట్రాక్టర్ చుట్టూ తిరగాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. రెండు నెలల జీతాలను పెండింగ్‌లో ఉంచి ఒక నెల జీతం మాత్రమే చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీంతో కుటుంబాలను పోషించుకోవడం, నిత్యావసర ఖర్చులు భరించడం మీటర్ రీడర్లకు భారంగా మారిందన్నారు. విద్యుత్ శాఖలో నిరంతరం విధులు నిర్వహిస్తూ వినియోగదారుల నుంచి మీటర్ రీడింగ్‌లు సేకరించే కార్మికుల పట్ల కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంట్రాక్టర్ ఒప్పంద నిబంధనల ప్రకారం ప్రతినెలా సక్రమంగా జీతాలు చెల్లించేలా విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే కార్మికుల జీతాల నుంచి మినహాయిస్తున్న ఈఎస్ఐ, పీఎఫ్ మొత్తాలను సక్రమంగా సంబంధిత ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. జీతాలు, ఈఎస్ఐ, పీఎఫ్ విషయంలో ఇకపై జాప్యం జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. అనంతరం మీటర్ రీడర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యుత్ డీఈకు ఏఐటీయూసీ నాయకులు, మీటర్ రీడర్ల యూనియన్ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు చౌలూరు రవికుమార్, రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు చలపతి, ఏఐటీయూసీ నాయకులు సిద్ధగిరి సురేష్, ముత్యాలప్ప, నవీవుల్లా, మీటర్ రీడర్ల యూనియన్ నాయకులు శ్రీనివాసులు, నవీన్‌కుమార్, రాజు, బాబాజాన్, ఆసిఫ్ మున్నార్, నరసింహులు, చౌడప్ప శశి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి దశలవారీగా ఆందోళన

## -: ఏపీయుడబ్ల్యూ జే రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు ఐ వి సుబ్బారావు తెలిపారు. అనంతపురంలోని ప్రెస్ క్లబ్‌లో సోమవారం జరిగిన ఏపీయూడబ్ల్యూజే జిల్లా విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అక్టోబర్ 2న కోరికల దినోత్సవం పాటిస్తామని అప్పటికీ ప్రభుత్వం దిగిరాకుంటే దశల వారి ఉద్యమానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. ఐజేయూ ప్లీనరీ లో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్ళామని సీఎం వెంటనే స్పందించి సీఎంవో కు పంపారు అని గుర్తుచేశారు. సీఎంఓ గతంలో రద్దైన యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్ తిరిగి పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నారు అని సుబ్బారావు చెప్పారు. ప్రభుత్వం కట్టే డబ్బు విషయం క్యాబినెట్ చర్చ కు వెళ్లాల్సి ఉందని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో ఆలస్యం అయితే ఐ అండ్ పీఆర్ కు కేటాయించే బడ్జెట్ లో కడతామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారని చెప్పారు. హౌసింగ్ స్కీమ్ ప్రతిపాదనలో ఉందని చెప్పారు. అందరికీ ఇళ్ళు ఇస్తామని చెప్పారని రూ.100 కోట్లు వెల్ఫేర్ ఫండ్ ఇవ్వాలని డిమాండ్ చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం ఈ విషయాన్ని పరిశీలిస్తోం దన్నారు. రిటైర్డ్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, బీహార్, కేరళ ఇతర రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ఇచ్చిన విధంగా రిటైర్డ్ జర్నలిస్టులకు ఫించన్ సౌకర్యం కల్పించాలన్నారు. 58 ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉందని డిమాండ్ చేశారు. మహారాష్ట్ర లో జర్నలిస్టుల రక్షణ కోసం చట్టాన్ని తీసుకు వచ్చింది. ఆ తరహాలో ఆంధ్ర ప్రదేశ్ తో పాటు దేశ వ్యాప్తంగా రక్షణ చట్టం తీసుకురా వాలని కోరుతున్నాం అని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల్లో 2 శాతం నిధులు జర్నలిస్టుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలి... తద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి అవకాశం ఏర్పడుతుం దన్నారు. హెల్త్ కార్డు అమల్లో ఉన్న లోపాలను సరిచేసి అన్ని ఆసుపత్రిలో అమలయ్యే విధంగా కో ఆర్డినేషన్ కమిటీ లు జిల్లాల వారిగా ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి ఈ విషయం తీసుకెళ్ళామని.. అమలులో ఇబ్బందు లు లేకుండా చర్యలు తీసుకుంటామని, అధికారులు, జర్నలిస్టులతో, ప్రభుత్వం కలసి కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పారన్నారు. అక్టోబర్ 2న కోరికల దినోత్సవం నిర్వహిస్తున్నాం. జర్నలిస్టులకు రక్షణ చట్టం కోసం, ఇళ్ల స్థలాల కోసం దేశ వ్యాప్తంగా అందోళనలు చేపట్టబోతు న్నాం. అందరూ స్పం దించి జిల్లాలో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేయాల ని పిలుపు ఇచ్చారు. ప్రభుత్వం స్పందించి డిమాం డ్స్ పరిస్కరించక పోతే.. దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తాం అన్నారు. అవసరం అయితే గతంలో మాదిరి అమరావతిలో పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం అని హెచ్చ రించారు. జిల్లాలో ఏపీయూడబ్ల్యూజే బలోపేతం కోసం అందరూ కలసి కట్టుగా కృషి చేయాలి అన్నారు. ప్రెస్ క్లబ్ ఎన్నికల్లో యూనియన్ సభ్యుల విజయానికి కృషి చేయాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈఎన్ రాజు, జాతీయ కౌన్సిల్ సభ్యులు సనప రామకృష్ణ, నాగరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాల రంగారెడ్డి, కేపీ కుమార్, చలపతి, జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఆయుబ్, జిల్లా గౌరవ అధ్యక్షుడు భోగేశ్వర్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేంద్ర నాథ్ రెడ్డి, ఆంధ్రజ్యోతి ఎడిషన్ ఇంచార్జి విజయ్ భాస్కర్ రెడ్డి, బ్యూరో రామకృష్ణ, సీనియర్ జర్నలిస్టులు మార్కండేయులు, ప్రభాకర నాయుడు, ట్రెజరర్ చౌదప్ప, జిల్లా కమిటీ సభ్యులు పట్టపోగుల రామాంజనేయులు పాల్గొన్నారు.

# కదలికే జీవితం ఆరోగ్యానికి ఫిజియోథెరపీ ఎంతో కీలకం

## ఫిజియోథెరపీ తోనే సంపూర్ణ ఆరోగ్యం డాక్టర్ భవాని



ప్రజాభూమి, పులివెందుల

ప్రతి ఏటా సెప్టెంబర్ 8న నిర్వహించుకునే ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డా. ఎం.వి. భవాని ప్రజలకు అవగాహన కోసం సలహాలు తెలియజేశారు ."ఫిజియోథెరపీ – ఆరోగ్యకరమై న జీవితం వైపు శాస్త్రీయమైన అడుగు" అనే అంశంపై ఆమె మాట్లాడుతూ నేటి ఆధునిక జీవనశైలిలో ఎక్కువసేపు కూర్చోవడం, కంప్యూటర్లు, మొబైల్ ఫోన్ల వినియోగం, శారీరక శ్రమ తగ్గడం, తప్పు భంగిమలో కూర్చోవడం వల్ల మెడ నొప్పి, నడుము నొప్పి, కీళ్ల నొప్పులు, కండరాల బలహీనత వంటి సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు.ఫిజియోథెరపీ అంటే కేవలం వ్యాయామం మాత్రమే కాదని, ఇది వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా రూపొందించే శాస్త్రీయ పునరావాస వైద్య విధానమని ఆమె పేర్కొన్నారు. థెరపిటిక్ ఎక్సర్సైజెస్, మ్యానువల్ థెరపీ, న్యూరాలజికల్ రీహబిటేషన్ , స్పోర్ట్స్ రీహబిటేషన్ వంటి ఆధునిక విధానాల ద్వారా నొప్పి నివారణ, కదలికల మెరుగుదల, రోజువారీ పనుల్లో స్వతంత్రత సాధ్యమవుతుంద న్నారు.మెడ, నడుము నొప్పులు, ఆర్థరైటిస్, స్ట్రోక్ తర్వాత పునరావాసం, పార్కిన్సన్స్, సెరిబ్రల్ పాల్సీ, ప్రమాదాలు, మోకాలు మార్పిడి, స్పోర్ట్స్ గాయాలు, బ్యాలెన్స్ సమస్యలు వంటి అనేక పరిస్థితుల్లో ఫిజియోథెరపీ ఎంతో ఉపయోగకరమని తెలిపారు.నొప్పి వచ్చినప్పుడు మాత్రమే కాకుండా ప్రతిరోజూ శరీరాన్ని కదిలించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి" అని డా. భవాని తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి: పోలీసులకు ఏపీటీఎఫ్ వినతి...



ప్రజాభూమి, పుట్లూరు.

పుట్లూరు మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు తగిన రక్షణ కల్పించాలని ఉపాధ్యాయులు పోలీసులను కోరారు. మండల పరిధిలోని గాండ్లపాడు గ్రామంలో మద్యం కోసం డబ్బులు ఇవ్వలేదన్న కారణంతో ఓ ఉపాధ్యాయుడిపై దాడి జరగడం తీవ్ర ఆందోళన కలిగించిందని ఏపీటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్సై సురేంద్రబాబుకు వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయులు భయాందోళనలు లేకుండా విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఉపాధ్యాయులు ఎస్ఐ సురేంద్రబాబును కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీదేవి ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి

## - ఎంపీ అవినాష్ రెడ్డి డిమాండ్

## డీఎస్సీపై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలి



ప్రజాభూమి, పులివెందుల

మెగా డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలని, డీఎస్సీ వ్యవహారంపై మంత్రి లోకేష్ రాజీనామా చేయాలని ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం తన నివాస ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా దర్బార్ లో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఓట్లేసి గెలిపించిన ప్రజలకు వెన్నుపోటు పొడుస్తోందని విమర్శించారు. వెన్నుపోటు పొడవడంలో చంద్రబాబు దిట్ట అని అన్నారు.ఎన్నికలకు ముందు సంక్షేమ పథకాలన్నీ కొనసాగిస్తామని, కొత్త పథకాలు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరిస్తున్నారని విమర్శించారు. వాలంటీర్లకు వెన్నుపోటు పొడిచారన్నారు.18 ఏళ్లు దాటిన మహిళలకు ఆడబిడ్డ నిధి కింద నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి రెండేళ్లయినా ఒక్కరికీ ఇవ్వలేదని, నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి అటకెక్కిందని అన్నారు. నిత్యవసర ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, రైతులకు గిట్టుబాటు ధర లేదని, ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం కూతల ప్రభుత్వమే తప్ప చేతల ప్రభుత్వం కాదన్నారు.అంతకుముందు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను విని, కొన్నింటిని అధికారులతో ఫోన్ లో మాట్లాడి పరిష్కరించారు.

# స్థానిక ఎన్నికల ఫలితాలపై పగటి కలలు కంటున్న కూటమి నాయకులు: బాకే హబీబుల్లా



ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం

అబద్దపు హామీలతో అధికారంలో వచ్చిన కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రజల్లో వస్తున్న తీవ్ర వ్యతిరేకతను మర్చిపోయి నిద్రిస్తున్న కూటమి నాయకులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమదే విజయమని పగటి కలలు కంటున్నారని వైఎస్ఆర్సీపీ గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా విమర్శించారు. అధికార బలంతో స్థానిక ఎన్నికల్లో గెలుస్తామని ధీమాగా ఉన్న కూటమి పార్టీలకు వారి పాలనపై నిరాశతో ఉన్న రాష్ట్ర ప్రజలు ఈ స్థానిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెబుతారని అన్నారు. 2024 ఎన్నికల్లో కూటమి పార్టీలు ఉమ్మడి ప్రజాగళం మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాల అమలులో పూర్తిగా విఫలమయ్యాయని ఆయన అన్నారు. నిరుద్యోగ యువతకు విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగులకు రైతులకు మహిళలకు ఇచ్చిన హామీలు ఏవీ అమలు కాకపోవడంతో ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని పేర్కొన్నారు. కేవలం రాజధాని అభివృద్ధి పేరుతో వేల కోట్ల రూపాయలు అప్పుగా తెచ్చి రాష్ట్ర ప్రజలపై అప్పుల భారం మోపుతున్నారే తప్ప వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమ అభివృద్ధికి మొండిచేయి చూపుతున్నారని విమర్శించారు కర్నూలులో ఏర్పాటు చేస్తామన్న హైకోర్టు బెంచ్ హామీ ఇప్పటివరకు కార్యరూపం దాల్చలేదని కూటమి పాలనలో రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనిస్తున్నారని దీని ప్రభావం ఈ ఎన్నికల్లో తప్పక ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాపులు, మైనార్టీలు బీసీ వర్గాలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు కాలేదని పైగా క్షేత్రస్థాయిలో కూటమి ప్రజాప్రతినిధులపై వస్తున్న అవినీతి ఆరోపణల ప్రభావం ఈ స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం పై వ్యతిరేక ప్రభావం ఉంటుందని అదేవిధంగా ప్రభుత్వంపై ఈ వ్యతిరేకత వైఎస్ఆర్సీపీ గెలుపునకు అనుకూలంగా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలను వైఎస్ఆర్సీపీ శ్రేణులు ఒక సవాల్‌గా తీసుకుని పార్టీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా కష్టపడి పనిచేసి వైఎస్ జగన్ నాయకత్వంలో ఘన విజయం సాధిస్తామని బాకే హబీబుల్లా పేర్కొన్నారు.

# గండి ఆలయ నిత్య అన్నదానానికి కోడి రమణ లక్ష విరాళం

## కోడి రమణ దాతృత్వంపై ఎంపీ అవినాష్ రెడ్డి ప్రశంసలు




ప్రజాభూమి, పులివెందుల

గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి పులివెందుల మాజీ కౌన్సిలర్ కోడి రమణ, రాయుడు లక్ష రూపాయల విరాళం అందజేశారు.సోమవారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాస ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ లక్ష రూపాయల చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మున్సిపల్ వైకాపా ఇన్చార్జి వైఎస్ మనోహర్ రెడ్డి, మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి చేతుల మీదుగా చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ, గండి ఆలయంలో భక్తులకు నిత్య అన్నదానం నిర్వహించడం గొప్ప విశేషమని, ఇందుకు కోడి రమణ లక్ష విరాళం ఇవ్వడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో నాగేంద్రరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక ఫీచర్లతో కొత్త పల్సర్ బైకులు

## – ఆయాన్ బజాజ్ షోరూం అధినేత డా. ఇబ్రహీం



ప్రజాభూమి, వేంపల్లె

బజాజ్ ఆటో సంస్థ ప్రసిద్ధ పల్సర్ ద్విచక్ర వాహన శ్రేణిలో కొత్త తరం పల్సర్ 125, 150 మోడళ్లను ఆధునిక ఫీచర్లు, కొత్త ఇంజిన్‌తో మార్కెట్‌లోకి తీసుకువచ్చినట్లు ఆయాన్ బజాజ్ షోరూం అధినేత డా. ఇబ్రహీం తెలిపారు. సోమవారం సాయంత్రం స్థానిక ఆయాన్ బజాజ్ షోరూంలో కొత్త పల్సర్ బైకులను ప్రజాశక్తి సీనియర్ విలేకరి అబ్దుల్ గఫార్ బాషా చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ పల్సర్ బ్రాండ్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆగస్టు 24న కొత్త మోడళ్లను ఆవిష్కరించినట్లు తెలిపారు. పల్సర్ 150లో 149.5 సీసీ, పల్సర్ 125లో 124.58 సీసీ ఇంజిన్లను అమర్చినట్లు చెప్పారు. కొత్త ఛాసిస్, గేర్‌బాక్స్, సస్పెన్షన్‌తో పాటు 5 అంగుళాల టీఎఫ్‌టీ కన్సోల్, గూగుల్ మ్యాప్స్ నావిగేషన్ వంటి ఆధునిక ఫీచర్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. స్పోర్టీ డిజైన్‌తో యువతను ఆకట్టుకునేలా కొత్త మోడళ్లను రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్య విలేకరి ఖదీర్, సాక్షి విలేకరి మనోహర్, వార్త విలేకరి అంజాద్ బాష, మెట్రో విలేకరి వెంకట సుబ్బారెడ్డి, ఆయాన్ బజాజ్ షోరూం సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పశువులను పోషించలేక ఇబ్బంది పడుతున్నారు

## పశువులకు పశుగ్రాసం సబ్సిడీపై అందజేయాలి

## ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలి

## తాసిల్దార్ శేషారెడ్డి కి వినతి పత్రం అందజేసిన బిజెపి నాయకులు



ప్రజా భూమి శింగనమల

శింగనమల మండలంలో నెలకొన్న తీవ్ర కరువు పరిస్థితుల దృష్ట్యా పశువులకు పశుగ్రాసం కొరత ఏర్పడకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని వర్షాభావ పరిస్థితుల కారణంగా పచ్చి, పొడి పశు గ్రాసం లభ్యత తగ్గిపోవడంతో రైతులు, పశు పోషకులు తమ పశువులను పోషించుకోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పశువులు రైతుల జీవనోపాధిలో కీలక భాగమని, పశుగ్రాసం కొరత వల్ల పశువుల ఆరోగ్యంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితిపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని కరువు ప్రభావిత గ్రామాలను గుర్తించి, వెంటనే పశుగ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్వో ని కోరారు. రైతులకు ఉచితంగా లేదా సబ్సిడీపై పశుగ్రాసం అందించడంతో పాటు, అవసరమైన పశు గ్రాసశి ను ఇతర ప్రాంతాల నుంచి తరలించి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా పశువులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, అవసరమైన చోట పశువైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. కరువు పరిస్థితులు కొనసాగుతున్నంతకాలం పశుగ్రాస సరఫరాను నిరంతరం కొనసాగించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రామాంజనేయ ప్రసాద్ బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా ఇంచార్ బొమ్మన ఓబిరెడ్డి గూడూరు నరేష్ ఆంజనేయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శింగనమలలో పడకేసిన పారిశుద్ధ్యం..!

## అధికారులకు కనిపించని అపరిశుభ్రత

## వార్తా కథనాల్లోనే సమస్యల పరిష్కారం..

## గ్రామాలు, కాలనీల్లో మాత్రం శుభ్రత శూన్యం..!



ప్రజా భూమి శింగనమల

శింగనమల: మండలంలోని గ్రామాలు, ప్రధాన వీధులు, కాలనీల్లో పారిశుద్ధ్య పరిస్థితి పూర్తిగా పడకేసిందనే విమర్శలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, మురుగు సమస్యలు దర్శనమిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుద్ధ్య సమస్యలపై వార్తా కథనాలు వెలువడిన ప్రతిసారీ చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి మారడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. వార్తల్లో సమస్య పరిష్కారమైనట్లే కనిపిస్తున్నా.. వాస్తవానికి గ్రామాల్లో, పురవీధుల్లో, కాలనీల్లో శుభ్రత మాత్రం శూన్యంగానే ఉందని విమర్శిస్తున్నారు. చెత్తను సకాలంలో తొలగించకపోవడం, మురుగు కాలువల శుభ్రత చేపట్టకపోవడంతో దుర్వాసనతో పాటు దోమల బెడద పెరుగుతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పారిశుద్ధ్య సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# మిట్టమల్లేశ్వరునికి విశేష పూజలు



ప్రజాభూమి, పులివెందుల

పట్టణంలోని గుంతబజార్ సమీపంలోని ప్రసిద్ధ శ్రీ మిట్టమల్లేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాస సోమవారం సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు.తెల్లవారుజాము నుండి ప్రధాన అర్చకులు రుద్ర, శివస్వాముల ఆధ్వర్యంలో పంచామృత అభిషేకం, భస్మాభిషేకం, సహస్రనామ అర్చన, బిల్వార్చన వంటి పూజలు చేశారు. అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, ఎండోమెంట్ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

## - లత పలువురికి ఆదర్శం - ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని తలిశెట్టి సుబ్రహ్మణ్యం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న లత సెప్టెంబర్ 5న కలెక్టరేట్ సమావేశ భవనంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు. సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో లతను దుశ్శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గృహిణిగా, ఉపాధ్యాయురాలిగా, పాఠ్యాంశాల రచయితగా, సాంస్కృతిక కార్యక్రమాల్లో తనదైన శైలిని ప్రదర్శిస్తూ లత పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఆమెకు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పాఠశాలకు హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. పాఠశాలను ఒక కుటుంబంలా భావిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న లత సేవలు అభినందనీయమన్నారు.పలువురు ఉపాధ్యాయులు లత సేవలను కొనియాడారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఆమె చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు

## - 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలి

## - ఎంపీడీవో కుళాయమ్మ



ప్రజాభూమి, వేంపల్లె

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు మంజూరు చేసేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని ఎంపీడీవో కుళాయమ్మ తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 16వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పింఛన్ల మంజూరుపై ఎంపీడీవో కుళాయమ్మతో టిడిపి మండల కన్వీనర్ రామముని రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, దక్కా రమేష్ లు చర్చించారు. అర్హులైన అందరికీ పింఛన్లు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుళాయమ్మ మాట్లాడుతూ.. వితంతువు, ఒంటరి మహిళ, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత ధ్రువపత్రాలను దరఖాస్తులతో పాటు జత చేయాలని సూచించారు. అర్హులైన ప్రజలందరూ గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రమణయ్య, టిడిపి నాయకులు రాజా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# వన్ ఫ్యామిలీ.. వన్ మర్యాద ఎక్కడ?

### అధికారులు బూట్లు విప్పి జ్యోతి వెలిగిస్తే.. పక్కనే సిబ్బంది బూట్లతో వేదికెక్కిన వైనం!

### సభా వేదికపై కనీస మర్యాదను మరిచిన తీరు.. విస్మయం వ్యక్తం చేసిన హాజరైనవారు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్' కార్యక్రమం సోమవారం స్థానిక కృష్ణా విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కూన రాంజీ తదితరులు హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా జ్యోతి ప్రజ్వలన సందర్భంగా జిల్లా కలెక్టర్, ఉపకులపతి తమ పాదరక్షలు విప్పి సంప్రదాయబద్ధంగా జ్యోతి వెలిగించారు. అయితే.. పెద్దలు సంప్రదాయాన్ని పాటిస్తుంటే.. పక్కనే ఉన్న సిబ్బందికి మాత్రం ఆ సంప్రదాయం కనిపించకపోవడం చర్చనీయాంశంగా మారింది. సభా వేదికపై అధికారులు, ప్రముఖులు ఉన్న సమయంలో పక్కనున్న సిబ్బంది బూట్లు ధరించే వేదికపైకి రావడం పలువురిని విస్మయానికి గురిచేసింది.సాధారణంగా జ్యోతి ప్రజ్వలన వంటి కార్యక్రమాల్లో సంప్రదాయాలను పాటించడం ఆనవాయితీగా వస్తోంది. ముఖ్యంగా ఉన్నతాధికారులు, విద్యావేత్తలు పాల్గొనే సభా వేదికపై కనీస సభా మర్యాదలు పాటించడం బాధ్యతగా భావిస్తారు. అలాంటిది జిల్లా కలెక్టర్, విశ్వవిద్యాలయ ఉపకులపతి స్వయంగా బూట్లు విప్పి సంప్రదాయాన్ని గౌరవిస్తుంటే.. వారి పక్కనే సిబ్బంది బూట్లతో వేదికపై దర్శనమివ్వడం 'సభా మర్యాదకు సెలవు' అన్నట్లుగా ఉందని పలువురు వ్యాఖ్యానించారు.'వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్' అంటూ కుటుంబంలో ఒక వ్యాపారవేత్తను తయారు చేయాలనే సందేశంతో కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులు.. 'వన్ ఫ్యామిలీ.. వన్ మర్యాద' అనే చిన్న విషయాన్ని మాత్రం ఎందు కు పట్టించుకోలేదన్న ప్రశ్నలు వినిపించాయి.అధికారులు సంప్రదాయానికి విలువనిచ్చి ఆదర్శంగా నిలిచిన వేళ.. వారి వెంటే ఉన్న సిబ్బంది కనీస సభా గౌరవాన్ని పాటించకపోవడం కార్యక్రమానికి హాజరైన పలువురి దృష్టిని ఆకర్షించింది. వేదికపై హోదా ఎంత ముఖ్యమో.. సభా మర్యాద అంతకంటే ముఖ్యమనే విషయాన్ని నిర్వాహకులు, సిబ్బంది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు.



# పేదల వైద్యానికి చంద్రబాబు మొదటి ప్రాధాన్యత

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే
### 99మంది నిరుపేద లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం
### రూ.90,49,677లు ఆర్థిక సహాయం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

పేదల వైద్యానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన 99మంది నిరుపేద లబ్ధిదారులకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ.90,49,677లు ఆర్థిక సహాయం మంజూరయ్యాయి. వీటిలో 34మందికి ఇప్పటికే రూ.57,13,167లు ఎల్ఓసీలు అందచేశారు. 65మందికి రూ.33,36,510లు మెడికల్ బిల్లుల రీ-ఎంబర్సుమెంట్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదల వైద్య అవసరాలను తీర్చేందుకు ఉదారంగా స్పందిస్తూ తమ కార్యాలయం ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం కోసం పంపే దరఖాస్తులను సాధ్యమైనంత వేగంగా పరిష్కరిస్తూ ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదల వైద్య అవసరాలు తీర్చ టంలో పార్టీలకు అతీతంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల తరపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ మార్కెట్లో మన ఎంఎస్ఎంఈలు

### ఎగుమతులకు కొత్త ద్వారాలు.. 100 ఒప్పందాలు, రూ.100 కోట్ల వ్యాపార లక్ష్యం




విజయవాడ, ప్రజాభూమి ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఈలు) దేశీయ మార్కెట్లకే పరి మి తం కాకుండా అంతర్జా తీయ మార్కెట్లలో పోటీపడే స్థాయికి ఎదగాల ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ర్ట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏపీ ఎంఎక్స్‌డీపీ)లో భాగంగా విజయవాడలోని నోవాటెల్ హోటల్‌లో సోమవారం ఏపీ రివర్స్ బయ్యర్–సెల్లర్ మీట్–2026 ప్రారంభమైంది. ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఇండియా ఎస్ఎంఈ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ మీట్‌లో రాష్ట్రానికి చెందిన 200కు పైగా ఎంఎస్ఎంఈలు, 34 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు పాల్గొంటున్నారు. బుర్కినా ఫాసో, కామెరూన్, కోట్ డి ఐవరీ, ఘనా, జపాన్, శ్రీలంక, దక్షిణాఫ్రికా, జాంబియా, జింబాబ్వే తదితర దేశాల నుంచి కొనుగోలుదారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ.. ప్రపంచ మార్కెట్ల అవసరాలకు అనుగుణంగా ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తుల నాణ్యత, ప్రమాణాలను మరింత మెరుగుపరుచుకోవాలని సూచించారు. అంతర్జాతీయ కొనుగోలుదారులతో నేరుగా చర్చించడం ద్వారా కొత్త మార్కెట్లను అన్వేషించేందుకు ఈ కార్య క్రమం మంచి వేదికగా నిలుస్తుందన్నారు.రివర్స్ బయ్యర్–సెల్లర్ మీట్ ద్వారా కనీసం 100 ఎగుమతి ఒప్పందాలు, ఆర్డర్లు సాధించడంతో పాటు సుమారు రూ.100 కోట్ల ఎగుమతి వ్యాపార అవకాశాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. 'ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త' విధానంతో ఉద్యోగాలను కోరుకునే వారిని ఉద్యోగాలు కల్పించే పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.11 ప్రాధాన్యతా రంగాలుఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈవో విశ్వ మనోహరన్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి కొనుగోలుదారులను రాష్ట్రానికి ఆహ్వానించడం ద్వారా ఎంఎస్ఎంఈలకు కొత్త అంతర్జాతీయ మార్కెట్లను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయం–ఆహార ఉత్పత్తులు, వ్యవసాయ యంత్ర పరికరాలు, వస్త్రాలు–దుస్తులు, ఎలక్ట్రానిక్స్–ఎలక్ట్రికల్స్, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆరోగ్యం–వెల్‌నెస్, సౌర విద్యుత్ పరికరాలు, రసాయనాలు, ఆటోమొబైల్–ఆటో కాంపోనెంట్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు తదితర 11 ప్రాధాన్యతా రంగాలకు చెందిన సంస్థలు పాల్గొంటున్నట్లు వివరించారు.కొనుగోలుదారులు–ఎంఎస్ఎంఈల మధ్య జరిగే చర్చలను కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా వాస్తవ వ్యాపార ఒప్పందాలు, ఎగుమతి ఆర్డర్లు, దీర్ఘకాలిక అంతర్జాతీయ భాగస్వామ్యాలుగా మార్చడమే లక్ష్యమని తెలిపారు.ఇండియా ఎస్ఎంఈ ఫోరం అధ్యక్షుడు వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎంఎ స్ఎంఈలు కేవలం ఉత్పత్తిదారులుగా కాకుండా ప్రపంచ మార్కెట్లలో పోటీపడగలిగే స్థాయి సరఫరాదారులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ కొనుగోలుదారులను నేరుగా విజయవాడకు తీసుకురావడం ద్వారా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ఎగుమతి అవకాశాలను సులభ తరం చేస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్లు ప్రధాన విజయరామ్, నీలపు విజయానంద రెడ్డి, నల్లపనేని మురళీమోహన్, చిన్న రాజు, బండారు రవికాంత్, సత్యనారాయణమూర్తి, ఎన్టీఆర్ జిల్లా పరిశ్రమల అధికారి ఎం. మధు, అంతర్జాతీయ కొనుగోలుదారులు, ఎంఎస్ఎంఈ ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇబ్బందుల్లో ఉన్న గ్రామాలకు మౌళిక సౌకర్యాల కల్పన ధ్యేయంగా కృషి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
### ఆముదార్లంకలో దాదాపు రూ.కోటితో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

ఇబ్బందుల్లో ఉన్న గ్రామాలకు మౌళిక సౌకర్యాల కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. సోమవారం ఉదయం చల్లపల్లి మండ లం ఆముదార్లంకలో దాదాపు రూ.కోటి నిధులతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పల్లె పండుగ-1లో రూ.85.70 లక్షలతో నూతనంగా నిర్మించిన 1.45కిలోమీటర్ల మేర నిర్మించిన ఏడు సీసీ రోడ్లు ప్రారంభించారు. ఎస్సీ కాలనీలో మండల పరిషత్ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.9లక్షలతో నిర్మించిన నూతన మంచినీటి పైప్ లైన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కృష్ణానదికి వరదలు వచ్చిన ప్రతిసారి సహాయక చర్యలకు సైతం ఎదురవుతున్న ఇబ్బంది గమనించి నియోజకవర్గంలోని అన్ని నదీగర్భ గ్రామాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తమ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా పల్లె పండుగ-1 కార్యక్రమంలో మంజూరు చేసిన ఉపాధి హామీ పథకం నిధులతో నూరు శాతం సీసీ రోడ్లు నిర్మించి నట్లు తెలిపారు. ఈ క్రమంలోనే ఆముదార్లంకలో రూ.85.70 లక్షలతో ఏడు సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ఈ గ్రామం భౌగోళికంగా బాపట్ల జిల్లాలో ఉన్నప్పటికీ ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో గ్రామీణ అభివృద్ధికి, మహాత్మా గాంధీ ఆశించిన గ్రామ స్వరాజ్య సాధనకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నియోజకవర్గానికి మంజూరు చేసిన పల్లె పండుగ-1 నిధులు రూ.31.65 కోట్లతో 45.6కిలోమీటర్ల మేర 462 సీసీ రోడ్లు నిర్మించినట్లు తెలిపారు. పల్లె పండుగ-2 నిధులతో దాదాపు 15 కిలోమీటర్లు తారు రోడ్లు నిర్మించగా, రాబోయే పల్లె పండుగ-3 నిధులతో రైతులకు కీలకమైన డొంక రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఐక్యత ఉంటే అభివృద్ధి సుసాధ్యం అన్నారు. ఈ గ్రామంలో రహదారుల నిర్మాణానికి ముందుండి సహకరించిన గ్రామ పెద్దలు వేములపల్లి రాఘవేంద్రరావును అభినందించారు.ఎమ్మెల్యేకు సత్కారంతమ గ్రామానికి నూరు శాతం సీసీ రోడ్లు నిర్మించిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ను గ్రామ పెద్దలు, టీడీపీ, జనసేన నాయకులు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, గ్రామ ప్రముఖులు వేములపల్లి రాఘవేంద్రరావు, వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీఓ ఆనందకుమారి, ఏపీఎస్ ఐడీసీ డైరెక్టర్ పైడిపాముల కృష్ణకుమారి, మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి, టీడీపీ గ్రామ అధ్యక్షులు మండవ బాబు, జనసేన పార్టీ నాయకులు గొరికపూడి ప్రసాద్, టీడీపీ నాయకులు మండవ బాబు, కొల్లి మురళీ, గొరికపూడి పాములు, రాజేష్, పంచాయతీ రాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్, ఏఈఈ బొప్పన శ్రీనివాసరావు, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఏఈఈ భోగాది జగత్, ఎస్ఐ దుర్గాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి మెరకనపల్లి నాగ వెంకట తిరుమలేష్, వీఆర్ఓ పెనుమూడి వెంకటేశ్వరరావు, గ్రామస్థులు, స్వర్ణ గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# మహిళా రోగులకు ఈసీజీ, ఎకో పరీక్షల్లో ఇబ్బందులు?

### అత్యవసర వేళల్లో మహిళా టెక్నీషియన్లు లేని లోటు??

### గుండె పరీక్షల కోసం వచ్చిన మహిళా రోగులకు తప్పని నిరీక్షణ!




మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి: మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రిలో గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించే టెక్నీషియన్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. మహిళా రోగులకు ఈసీజీ, 2డీ ఎకో వంటి పరీక్షలు నిర్వ హించే సమయంలో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండటం లేదంటూ పలువురు మహిళలు ఆరోపిస్తున్నారు.గతంలో మహిళా రోగులకు పురుష టెక్నీషియన్లతోనే పరీక్షలు నిర్వహిస్తున్నారంటూ ఆరోపణలు రావడంతో కొంతకాలం మహిళా టెక్నీషియన్లను అందుబాటులోకి తీసుకువచ్చారని, అయితే ప్రస్తుతం మళ్లీ పాత పరిస్థితులే నెలకొన్నాయని కొంతమంది మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గుండె సంబంధిత సమస్యలతో ఆసుపత్రికి వచ్చే రోగులకు ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలు ఆలస్యం కాకుండా నిర్వహించడం కీలకం. అయితే అత్యవసర సమయంలో మహిళా టెక్నీషియన్లు అందుబాటులో లేకపోవడంతో పురుష టెక్నీషియన్లతోనే పరీక్షలు చేయించుకోవాల్సి వస్తోందని కొంతమంది మహిళా రోగులు ఆరోపిస్తున్నారు.ఆసుపత్రి సిబ్బంది మహిళా సిబ్బంది అందుబాటులో లేరని, "నాలుగు రోజులు ఆగండి.. మహిళా సిబ్బంది వస్తారు" అంటూ సమాధానం ఇస్తున్నారని వారు చెబుతున్నారు. అత్యవసర వైద్య పరీక్షలకు వచ్చిన రోగులను రోజుల తరబడి వేచి ఉండమని చెప్పడం తో కొంతమంది రోగులు ఇంటి ముఖం పడుతున్నారు.

గోప్యత, గౌరవం విషయంలో ఆసుపత్రి బాధ్యత ఏంటి?మహిళా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించే సమయంలో వారి వ్యక్తిగత గోప్యత, గౌరవం, సౌకర్యం కూడా ముఖ్యమేనని మహిళా రోగుల బంధువులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో మహిళా సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు అంటున్నారు.అత్యవసర వైద్య సేవలను ఆలస్యం చేయకుండా అందిస్తూనే, మహిళా రోగుల సౌకర్యం కోసం తగిన సంఖ్యలో మహిళా టెక్నీషియన్లను షిఫ్ట్‌ల వారీగా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ప్రభుత్వాసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు అత్యవసర వైద్యం అందించాల్సిన బాధ్యత ఆసుపత్రి యంత్రాంగంపై ఉంది. గుండె సంబంధిత పరీక్షల కోసం వచ్చిన మహిళా రోగులకు సిబ్బంది కొరత కారణంగా నిరీక్షణ తప్పనిసరి అయితే, దీనిపై ఆసుపత్రి ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.మహిళా రోగులకు అవసరమైన సమయంలో మహిళా టెక్నీషియన్లు అందుబాటులో ఉండేలా శాశ్వత పరిష్కారం చూపాలని, ఈసీజీ, 2డీ ఎకో వంటి పరీక్షల్లో జాప్యం లేకుండా వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.జిల్లా కలెక్టర్, ఆసుపత్రి ఉన్నతాధికారులు ఈ అంశంపై దృష్టి సారించి సిబ్బంది షిఫ్ట్‌లు, అందుబాటులో ఉన్న మహిళా టెక్నీషియన్ల వివరాలు, అత్యవసర పరీక్షల నిర్వహణ విధానంపై సమీక్ష చేయాలని మహిళా రోగులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# రూ.60 లక్షలతో జడ్పీ సమావేశ మందిరం, అతిథి గృహం ఆధునీకరణ

### కొత్త పాలకవర్గానికి అన్ని వసతులతో భవనాలు సిద్ధం

మచిలీపట్నం ప్రజాభూమి ప్రతినిధి

ఎన్టీఆర్ జిల్లా విజయవాడలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో రూ.60 లక్షల జిల్లా పరిషత్ నిధులతో ఆధునీకరించిన సమావేశ మందిరం, జిల్లా పరిషత్ అతిథి గృహాన్ని కృష్ణాజిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిపాలనా సౌలభ్యం కోసం ఉమ్మడి కృష్ణా జిల్లాను మూడు జిల్లాలుగా విభజించినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాలో 16 మండలాలు ఉన్నాయని, కొత్తగా ఏర్పడనున్న పాలకవర్గానికి అవసరమైన సౌకర్యాలను కల్పించే ఉద్దేశంతో సమావేశ మందిరం, అతిథి గృహాన్ని ఆధునిక వసతులతో తీర్చిదిద్దినట్లు వివరించారు.ఉమ్మడి కృష్ణా జిల్లా పరిషత్‌కు చివరి చైర్‌పర్సన్‌గా పనిచేసే అవకాశం లభించడం తన అదృష్టంగా భావిస్తున్నానని హారిక తెలిపారు. ఈ అవకాశం కల్పించిన మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాల సరిహద్దులు మాత్రమే మారాయని, ప్రజలకు సేవ చేయాలనే తమ ఉద్దేశం మాత్రం మారదని పేర్కొన్నారు. అన్ని ప్రాంతాలు, జిల్లాలు సమానంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీదేవి, కృష్ణంరాజు, జడ్పీటీసీ సభ్యులు వేముల సురేష్, అన్నవరం ఎలిజబెత్ రాణి, కొమరవెల్లి గంగాభవాని, చల్లపల్లి జడ్పీటీసీ సభ్యులతో పాటు కంకిపాడు, రెడ్డిగూడెం, గంపలగూడెం, కంచికచర్ల, తిరువూరు, మైలవరం ప్రాంతాలకు చెందిన జడ్పీటీసీ సభ్యులు, జిల్లా పరిషత్ ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి ఆనందకుమార్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు రమణ, ఉద్యోగులు పాల్గొన్నారు.



# భారతదేశానికి రజత పతకం సాధించిన మల్లేశ్వరికి ఎమ్మెల్యే సన్మానం

ప్రజాభూమి ప్రతినిధి అవనిగడ్డ

అరవై ఐదేళ్ల వయసులో భారతదేశానికి రజత పతకం అందించి భోగాది మల్లేశ్వరి గర్వకారణంగా నిలిచారని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నాగాయలంక మండలం పర్రచివర గ్రామానికి చెందిన భోగాది నరేష్ కుమా ర్ సతీమణి భోగాది మల్లేశ్వరి దక్షిణ కొరియాలో ఆగస్టు 22నుంచి సెప్టెంబర్ 3వరకు జరిగిన వరల్డ్ అథ్లెటిక్స్ పోటీల్లో 65 సంవత్సరాలు పైబడిన మహిళల విభాగంలో 4x400 మీటర్లు రిలే రేసులో పాల్గొని ద్వితీయ స్థానం సాధించి భారతదేశానికి రజత పతకం సాధించారు. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే బుద్ధప్ర సాద్ సోమవారం సాయంత్రం తమ స్వగృ హంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. మల్లేశ్వరి తన తమ్ముడు భావదే



వరపల్లికి చెందిన విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్, అథ్లెట్ మెండు సత్యనారాయణ స్ఫూర్తితో గత ఏడాది క్రితమే రన్నింగ్ ప్రాక్టీస్ చేసి అనతికాలంలోనే స్వదేశం తరపున ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగటమే కాకుండా, రజత పతకం కూడా అందు కోవటం దేశానికి, దివిసీమకు కూడా గర్వకారణం అన్నారు. ఆమెను ప్రోత్సహించిన భర్త సురేష్, శిక్షణ ఇచ్చిన తమ్ముడు సత్యనారాయణలను అభినందించారు. ఇదే టోర్న మెంటులో మల్లేశ్వరి 1500 మీటర్లు రన్, ఐదు కిలోమీటర్లు రన్, ఐదు కిలోమీటర్లు నడక, 4x100 మీటర్లు పాల్గొనటం ప్రశంసనీయం అన్నారు. శిక్షణ ప్రారంభించిన ఏడాదిలోనే జాతీయ స్థాయిలో సత్తా చాటిన మల్లేశ్వరి నాగాయలంక వద్ద కృష్ణా నదిలో స్విమ్మింగ్ కూడా నేర్చుకుని పలు విజయాలు కూడా అందుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్-విజయలక్ష్మి దంపతులు ఘనంగా సత్కరించారు.

Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించబోమ్!

## టిడిపి మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్.



**ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు.**
రాజకీయంగా తన ఎదుగుదలను చూసి ఓర్వ లేక నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న వైసిపి నాయకులు పై తెలుగుదేశం మండల అధ్యక్షుడు అమరవరపు అశోక్ మండిపడ్డారు. సోమవారం వేలేరుపాడు లో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో కూటమి నాయకులతో కలిసి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు,అభివృద్ధిని చూసి ఓర్వలేక అసత్యపు ఆరోపణలు చేయటం మొదలుపెట్టారని పేర్కొన్నారు. ఇటీవల పోలవరం నిర్వాసితులకు ప్రభుత్వం పునరావాసం కల్పించే ప్రాంతాలలో భూమికి బదులు భూమి ఇచ్చే విషయంలో తాము ప్రభుత్వానికి అండగా భూ సేకరణ అధికారులకు సహకరిస్తున్నామన్నారు. ఇది కూడా ఇష్టపూర్వకంగా తమ భూములను ప్రభుత్వానికి అమ్ముకునే వారు మాత్రమే తీసుకోవడం జరుగుతుందని, అందులో భాగంగా కొందరి గిరిజనేతరుల భూముల్లో గిరిజనులు సాగులో ఉన్నారని ఆ విధమైన భూములకు ప్రభుత్వం అందించే పరిహారాలను వారి ఇరువురికి వర్తించేలా ఇరు వర్గాల ఇష్టపూర్వకంగానే ఒప్పందాలు చేసుకోవడం జరుగుతుందని, ఈ విషయాన్ని భూముల్లో ఏదో దోచేసుకుంటున్నారని నిరాధారమైన ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.
తప్పులు చేసే వారికి ఇతరులు చేసే మంచి పనులు కూడా తప్పుగానే కనిపిస్తాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రభుత్వం అందించే ప్రతి పరిహారాన్ని బాధితులకు ఇవ్వకుండా పర్సెంటేజీల రూపంలో దోచుకున్నారన్నారు. ఆర్ అండ్ ఆర్ పరిహారాల విషయంలో సైతం బూటకపు మాటలతో ప్రతి నిర్వాసితుల నుంచి 30 వేల నుంచి 50 వేల రూపాయల వరకు వసూలు చేసిన నీచ సంస్కృతి కల ఈ నాయకులు తన నా ఆరోపించేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో 2022 లో వచ్చిన గోదావరి వరదలకు పూర్తిస్థాయిలో గృహాలను నష్టపోయిన వారికి గృహం ఒక్కంటికి 95 వేల రూపాయలు ఆనాటి ప్రభుత్వం ప్రకటిస్తే,ఆ నిధులను ఏ విధమైన డ్యామేజీ కానీ తమకు అనుకూలంగా ఉన్న వారికి వచ్చే విధంగా చేసి వచ్చిన పరిహారంలో సగం డబ్బులు తమకు ఇచ్చే విధంగా ఒప్పందాలు కుదుర్చుకొని, దోచుకు తిన్న ఈ నాయకులా!తనని విమర్శించేది అన్నారు. మట్టి మొదలు ఇసుక వరకు తమ పార్టీకి చెందిన వారు మాత్రమే విక్రయించుకునే విధంగా ట్రాక్టర్లతో అమ్ముకున్న నాయకులు నేడు చట్టపరంగా వెళుతున్న తమను విమర్శిస్తున్నారని ఏద్దవా చేశారు.
కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదలు మట్టి ఇసుకలపై ఏ విధమైన ఆంక్షలు పెట్టకుండా ప్రతి పేదవాడు తోలుకునే విధంగా అవకాశం కల్పించామన్నారు.
మరో నాయకుడు డాక్టర్ గా అవతారం ఎత్తి అమాయక ప్రజల ను పిశాచిలా పీక్కుతిని అందలమెక్కాడని ఆరోపించారు. ఎందరో అమాయకుల ప్రాణాలను బలి తీసుకొని అందులో కొన్ని కేసులయి జైలు కి వెళ్ళిన సంగతి మండల ప్రజలందరికీ తెలుసునన్నారు. మనస్తాపం చెంది పురుగు మందులు తాగి తన ఆసుపత్రికి వచ్చిన వారి నుంచి పిశాచిలా లక్షల్లో పీకుతున్నాడని ఆరోపించారు. నేటికీ ఎందరినో వచ్చిరాని వైద్యం తో ప్రాణాలు తీస్తున్నాడని ధ్వజమెత్తారు. అందులో ఉదాహరణకు ఇంటర్ చదువుతున్న సుమలత అనే విద్యార్థిని ఇటీవల ఈ నరహంతక వైద్యుని చేతిలో మృతి చెందిందని పేర్కొన్నారు. ఇటువంటి నీచ సంస్కృతి కల నాయకులు ప్రజలకు అవసరమా అని ప్రశ్నించారు. ఇదే కాక ఈ నాయకుడు కొందరి ఆకతాయిలతో తమ పార్టీ ఎంపీ,ఎమ్మెల్యేల పై అసత్య ఆరోపణలు చేసి అవి సోషల్ మీడియాలో పెట్టిస్తున్నాడని పేర్కొన్నారు. వీరు చేసే ప్రతి అవినీతికి తన వద్ద ఆధారాలు ఉన్నాయని తాను ఏది మాట్లాడినా సంపూర్ణ ఆధారాలతోనే మాట్లాడతానని స్పష్టం చేశారు. ఇకపై తనపై గాని తన ప్రభుత్వం పై గాని అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని పత్రికా ముఖంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో కూటమి నాయకులు నూపా శ్రీరాములు, మేచినేని సంజయ్, కొమ్మన వెంకటేశ్వర్లు, కరుటూరి రాధాకృష్ణ, గోపి పెంటారావు, కొత్తపల్లి బాబులు, అమరవరపు వెంకటేశ్వర్లు, కోటిపల్లి ముత్యాలరావు, రామకృష్ణ, సంతోష్, బీరం అంజి, బేతి శ్రీను తదితరులంతా ఉన్నారు.

## రేకుల షెడ్డుని వినియోగంలో తెండి



**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**
ముసునూరులో నిరుపయోగంగా ఉన్న సిమెంట్ రేకుల షెడ్డు గ్రామ పంచాయతీకి స్వాధీనం చేసి షాపులు నిర్వహించాలని అంబేద్కర్ సేవ ట్రస్ట్ చైర్మన్ ప్రత్తిపాటి వరకిషోర్,ముసునూరు యం.పీ.టీ.సిలు తులిమెల్లి కృష్ణకుమారి, చీలి కలసి ఎంపీడీవో పిల్లి ఏసుబాబుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వర కిషోర్ మాట్లాడుతూ, ముసునూరు వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద రోడ్డు వైపు నిరుపయట్టగంగా ఉన్న 4 గదుల సిమెంట్ రేకుల షెడ్డు ఉందన్నారు.ఈ షెడ్డు గ్రామపంచాయతీ స్వాధీనం చేసుకుని షాపులు అద్దెకు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అందువలన గ్రామ పంచాయతీ ఆదాయం వచ్చే అవకాశం ఉందని అన్నారు. దీనిపై ఎంపీడీవో ఏసుబాబు స్పందించి ఇరిగేషన్ శాఖ వారితో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులిమెల్లి రంగారావు, చీలి అర్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం
## నేటి నుంచే కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ!

సచివాలయాల వద్ద క్యూ కడుతున్న అర్హులు!
గత రెండున్నర సంవత్సరాలనుండి ఎదురుచూపులు!



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**
పెన్షన్ కోసం సంవత్సరాలు తరబడి ఎదురు చూస్తున్నా వారికి ప్రభుత్వ ప్రక్కన ఊపిరి వచ్చినట్టుంది."అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ భరోసా.. పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కూటమి ప్రభుత్వ సంకల్పం. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా అర్హులైన ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తూ గౌరవప్రదమైన జీవనానికి భరోసా కల్పిస్తోంది."

**నూతన దరఖాస్తుల స్వీకరణ**

నేటి నుండి 16- తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడం కోసం అర్హులు బారులు తీరుతున్నారు.స్వర్ణ వారి గూడెం గ్రామసచివాలయ అధికారిని తెల్లం మంగతాయారు, డిజిటల్ అసిస్టెంట్ నాగ దుర్గకి దరఖాస్తులు అందజేస్తున్నారు.అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అవసరమైన పత్రాలతో నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని పిలుపునిచ్చారు. మొదటి రోజున 21 దరఖాస్తులను స్వీకరించినట్లు చెప్పారు. గత రెండున్నర సంవత్సరాల నుండి పెన్షన్ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులు ప్రభుత్వం ప్రకటించడంతోనే కార్యాలయాల్లో వద్ద హడావుడి చేస్తున్నారు. దరఖాస్తులను స్వీకరించి ఆన్లైన్ చేయడం, మండల స్థాయి అధికారులకు లాగిన్ అప్లోడ్ చేస్తామని చెప్పారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**
శ్రావణ మాసం కృష్ణపక్షశీ సోమవారం శోభనాచల గట్టుపై కొలువైన స్వయంభు బ్రహ్మసూత్ర సహిత దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం నిర్వహించారు. పంచామృతాలు, ఫలరసాలతో అభిషేకం, స్నపన, అలంకరణ, సహస్రనా మార్చన వంటి ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పానమట్టానికి ఇత్తడి తొడు గును కోరుకొల్లు వాస్తవ్యులు మద్దాల సుబ్బారావు (లేట్), వెంకటలక్ష్మి దంపతులు సమర్పించారు. పూజా కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్ సాయి పర్యవేక్షించారు.

## కృష్ణారావు పాలెం గ్రామంలో డ్వాక్రా గ్రూపులో అవకతవకలు
### -డ్వాక్రా సభ్యుల సొమ్ము స్వాహా




**ప్రజాభూమి ప్రతినిధి-నూజివీడు**
చాట్రాయి మండలం కృష్ణారావు పాలెం గ్రామంలో వెలుగుకు సంబంధించి ఒక డ్వాక్రా గ్రూపులో అవకతవకలు జరిగినట్లు తెలిసింది. ఈ అవకతవకలు గ్రామ ప్రముఖ వ్యక్తి చేసినట్లు డ్వాక్రా సభ్యులు తెలిపారు ఒక గ్రూపుకు సంబంధించి ఆరు నెలల పాటు లింకేజీ లోను నిమిత్తం తీసుకున్న డబ్బులు వసూలు చేసి సుమారు 300000 లక్షలు రూపాయలు స్వాహా చేసినట్లు తెలిసింది. ఒక గ్రూపు సభ్యులందరూ కలిపి ప్రతి నెల కట్టాల్సిన లింకేజీ లోను అమౌంట్ ఆరు నెలపాటు గ్రామ ప్రముఖుడు వసూలు చేశారు. ఆ అమౌంట్ ని ఆ గ్రామ ప్రముఖుడు లింకేజ్ లోను కట్టకుండా సోహా చేశాడు కొందరు గ్రూపు సభ్యులు ఇంకా ఎంత కట్టాలి అని బ్యాంకులో ఎంక్వయిరీ చేయగా అసలు ఆరు నెలల పాటు లింకేజీ లోను కట్టలేదని బ్యాంకు మేనేజర్ తెలపగా , దీంతో ఆ గ్రూపు సభ్యులు ఆ గ్రామ ప్రముఖుడిని అడగగా అయ్యో కట్టడం మర్చిపోయాను అని తెల్ల మొహం వేసి, గ్రూపు సభ్యులకి ఏదో సర్ది చెప్పి బ్యాంకుకు జులై ఆగస్టు నెలలో మూడు లక్షల రూపాయలు జమ చేశాడు దీంతో గ్రామంలో ఒక్కసారిగా డ్వాక్రా సంఘాల సభ్యులు కంగుతిన్నారు గ్రామ ప్రముఖుడు స్వాహా చేసిన డబ్బులు ఇంకా కొంత అమౌంట్ కట్టవలసి ఉందని తెలిసింది డ్వాక్రా గ్రూపులో అవకతవకులకు పాలు పడిన వ్యక్తి గ్రామ ప్రముఖుడు కావడంతో డ్వాక్రా సభ్యులు ఒక్కసారిగా, మౌనం వహించి నిర్గాంత పోయారు గ్రామంలో ప్రముఖుడు ఇలా చేయటం ఏమిటి అని ప్రజలు ఆశ్చర్యపోయారు. ఇలాంటి పనులు చేస్తే ప్రజలు సరైన బుద్ధి చెబుతారని గ్రామ ప్రజలు అంటున్నారు దీనిపై వెలుగు ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని పలువురు అంటున్నారు

## న్యాయవాదులకు రక్షణ చట్టం బిల్లు అత్యవసరం

### రామచంద్రపురం ఆర్డీవోకు వినతి పత్రం




**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో న్యాయవాదుల రక్షణ చట్టం బిల్లు అత్యవసరంగా తీసుకురావాల్సిన అవసరం ఉందని సత్వరమే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బిల్లు రూపొందించి రక్షణ చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ రామచంద్రపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోటిపల్లి లోవరాజు, ప్రధాన కార్యదర్శి నీలం మధుసూదన్ రావు ల ఆధ్వర్యంలో సోమవారం న్యాయవాదులు కోర్టు విధులకు దూరంగా ఉన్నారు. ఇప్పటికే బీహార్, రాజస్థాన్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రలలో న్యాయవాదుల రక్షణ చట్టం ఏర్పాటు చేసి అమలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు.
అనంతరం రామచంద్రపురం పట్టణంలో కోర్టు ప్రాంగణం నుండి మెయిన్ రోడ్ మీదుగా రెవెన్యూ డివిజ నల్ అధికారి కార్యాలయానికి మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి ఆర్డీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బి. తారకేశ్వరావు, వి. నరేంద్ర కుమార్ రెడ్డి, సాదే నారాయణ రావు,వాడ్రెవు సాయి ప్రసాద్, దొమ్మాలపాటి సత్యనారాయణ , పోలిశెట్టి శ్రీనివాస్, పిల్లి మురళి మోహనవెంకటరమణ, వాకలపూడి జయ శంకర్, పలివెల సత్యనారాయణ, జి. మల్లేశ్వరరావు, నక్క దుర్గా దేవి, ఎస్. బి. ఎస్. కుమార్ స్వామి, సూరంపూడి సత్యనారాయణ, శాఖ శ్రీనివాస్, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## దఫేదార్ సెంటర్లో వినాయక చవితికి రాట మూహూర్తం

**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం.**
రానున్న వినాయక చవితి పురస్కరించుకుని స్థానిక దఫెదర్ సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వినాయక చవితి వేడుకలకు బాల భక్త సమాజం ఆధ్వర్యంలో రాట ముహూర్తం చేశారు.ఈ సందర్భంగా బాల భక్త సమాజంలో భక్తులు మాట్లాడుతూ స్వామి వేడుకలు ప్రారంబించి నేటికి 66 సంవత్సరాలు గడిచాయని ఈ 66 సంవత్సరాల నుండి స్వామి వారి విగ్రహాన్ని పూర్తిగా మన్నుతో తయారుచేసి పూజలు చేస్తున్నామని, ఒక పర్యాయం అప్పటి జిల్లా కలెక్టర్ నీతూ కుమారి ప్రసాద్ చేతుల మీదుగా పర్యావరణ పరిరక్షణ అవార్డు పొందామని తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ త్యాగరాజ సంగీత సభాభవన ప్రారంభోత్సవం

### పలువురు ప్రముఖులు హాజరు.



**ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం**
రామచంద్రపురం పట్టణంలో దాతలు, ప్రభుత్వం చేయూతతో సుమారు రెండు కోట్ల రూపాయలు వ్యయంతో నిర్మించుకున్న శ్రీ త్యాగరాజ సంగీత సభాభవనం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఉదయం 10 గంటల 16 నిమిషాలకు తొలుత వాస్తు పూజ, గణపతి హోమం నిర్వహించి భవనాన్ని ప్రారంభించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రామచంద్రపురం పట్టణంలో సంగీత సాహిత్యాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో 1980 ఏప్రిల్ నెలలో పలువురు సంగీత అభిమానులు సభ్యులుగా శ్రీ త్యాగరాజు సంగీత సభ నాడు స్థాపించబడిందని జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ, సెక్రటరీ తట్టవర్తి శ్రీనివాసు తెలియజేశారు. 1985 డిసెంబర్ 25న పలువురు దాతల ఔదార్యంతో నాడు నిర్మించుకున్న సొంత భవనాన్ని పద్మశ్రీ ,పద్మభూషణ్ దివంగత డాక్టర్ మంగళంపల్లి బాలమురళీకృష్ణ అమృత హస్తాలతో ప్రారంభించడం ఒక విశేషం అయితే ఈ భవనం ఉన్న ప్రాంతానికి "త్యాగరాజ నగర్" అని పేరు పెట్టడం శ్రీ త్యాగరాజ సంగీత సభ చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. నాలుగు దశాబ్దాల రామచంద్రపురం పరిసర ప్రాంతాల ప్రజలకు శాస్త్రీయ లలిత, సాహిత్య, సంగీత సభలు నిర్వహించి సాంస్కృతిక ప్రతిష్టతనుంప చేయడం జరిగిందన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాన్ని పునర్నిర్మాణం చేపట్టి పూర్వం వైభవం తేవాలని సంకల్పించి సుమారు కోటి 90 లక్షల అంచనా వ్యయంతో పట్టణానికి చెందిన ప్రముఖ ఆర్కిటెక్ట్ బిఎస్ మూర్తిచే అన్ని అంగులతో కూడిన అత్యంత ప్రతిష్టాత్మకంగా శ్రీ త్యాగరాజు సంగీత సభా భవనం నిర్మాణానికి రూపకల్పం చేసి ప్రారంభించామ ని తటవర్తి శ్రీనివాసు తెలియజేశారు. దీంతో ఇక్కడ ఈ భవన నిర్మాణానికి సంగీత ప్రియు లు, వారి వారసులు భారీ విరాళాన్ని అందజే సినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా మరో 120 మంది దాతలు ఈ భవన నిర్మా ణానికి సహకరించారని శ్రీనివాసు తెలియజేశా రు. ప్రస్తుతం శ్రీ త్యాగరాజు సంగీత సభ ట్రస్ట్ చైర్మన్గా శిష్టా అమ్మన్న పంతులు, జాయింట్ మేనేజింగ్ ట్రస్ట్ సెక్రటరీగా తట్టవర్తి శ్రీనివాసులతో పాటు మరో 12 మంది సభ్యులతో కొనసాగుతున్నట్లు శ్రీనివాసు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసు, శ్రీహరి పంతులు, గోపాల్ బాబు,మాజీ రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, వైసిపి ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, పలువురు సంగీత ప్రియులు, పట్టణ ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైసీపి సీనియర్ కార్యకర్త బసివి రెడ్డి మృతి


- మొగలిపాలెంలో విషాద ఛాయలు
- పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు సుభాష్ చంద్రబోస్




**ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.**
కాజులూరు మండలం మొగలిపాలెం గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్త బసివి రెడ్డి (52)రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు చెప్పిన వివరాలు ప్రకారం మొగలి పాలెం గ్రామం నుండి తుని వ్యాపార నిమిత్తం ఉదయం 5 గంటలకు కుమారుడుతో బయలుదేరి హైవే మీదుగా తుని వెళుతుండగా పిఠాపురం హైవేలో ఎదురుగా వస్తున్న బైకును తప్పించిపోయి అదుపుతప్పి రోడ్డుపై పడడంతో తీవ్ర గాయాలైన ఆయనను పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని వారు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం గ్రామానికి తీసుకువచ్చారు. బసివి రెడ్డి మృతి విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.బసివి రెడ్డి మృతదేహాన్ని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బసివి రెడ్డి పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేసిన సీనియర్ కార్యకర్తగా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే ఆయన సేవలను పలువురు నాయకులు గుర్తు చేసుకున్నారు. వైసిపి మండల యువజన విభాగం అధ్యక్షుడిగా ,జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా ,ప్రస్తుతం జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శిగా పనిచేస్తున్నారు.ఆయన మృతితో మొగలిపాలెం గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది. బసివి రెడ్డి కుటుంబ సభ్యులను పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పరామర్శించి తమ సానుభూతిని తెలిపారు. బసివి రెడ్డి పార్థివ దేహానికి జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు , నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ పితాని సుబ్రహ్మణ్యం, పోతురాజు బాబురావు , తాడి వీర వెంకటరెడ్డి, పలువురు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు.

## ఆత్రేయపురం మండలంలో ఎంఆర్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల ఎన్నిక

### మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నాయకుల ఎంపిక.




**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట.**
డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో ఎంఆర్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి), ఎంఎస్పీ నూతన మండల కమిటీలను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో నూతన కమిటీలను ప్రకటించారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొమ్మర రాఘవ ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి డాన్ సూరి మాదిగ, యార్లగడ్డ సత్తిబాబు మాదిగ ముఖ్య అతిథులుగా హాజరై నూతన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యమ బలోపేతానికి ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడిగా వెలిచేరుకు చెందిన లకారపు చంద్రశేఖర్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా కట్టుంగకు చెందిన నేకూరి కృష్ణ మాదిగ ఎన్నికయ్యారు. వారితో పాటు మండల కార్యవర్గాన్ని కూడా ఎన్నుకున్నారు. అనంతరం ఎంఆర్పీఎస్ మండల సీనియర్ నాయకులు పాతకోకల సారథి, కొల్లి వెంకటేశ్వర్లు, కొల్లి కనకం లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ముప్పిడి పండు, రాచర్ల అరుణ్‌కుమార్, యార్లగడ్డ డేవిడ్, సర్వరాయుడు, రమేష్, ఉందుర్తి వీర్రాజు, లంక ప్రేమ్‌కుమార్, సిరిపెల్ల బాబి, పోసిపోయిన రాజు, దిరిసెన ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

జనరల్ 14

మంగళవారం 8 సెప్టెంబరు 2026

## వాడపల్లి ఆలయంలో నకిలీ టిక్కెట్లు విక్రయస్తున్న ముగ్గురిపై కేసు నమోదు



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో దర్శన టికెట్ల పేరుతో భక్తులను మోసం చేస్తున్నారనే ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. దేవస్థానంలో రూ.1,116, రూ.200 విలువైన దర్శన టికెట్లను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుని, వాటితో పాటు అదనంగా నకిలీ టికెటలను భక్తులకు విక్రయిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ వ్యవహారంపై వాడపల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారి , డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలేశ్వరం గ్రామానికి చెందిన యర్ర సత్యనారాయణ, లోంక వెంకట సురేష్ , అక్కయ్యపాలెం గ్రామానికి చెందిన కోరాడ త్రినాథ్ సాయిలపై ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము కేసు నమోదు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులను మోసం చేసి కొన్ని టికెట్లను విక్రయించి డబ్బులు తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆత్రేయపురం ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టికెట్ల విక్రయానికి సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

## వినాయక ఉత్సవాలకు పందిరి రాట వేసి పనులకు శ్రీకారం

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి



వినాయక చవితి ఉత్సవాలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామంలో గణేష్ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు యువత సన్నద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా శ్రీ విఘ్నేశ్వర, మోదు గులమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర, వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల పందిరి రాట వేసి పనులకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లా డుతూ.. ప్రతి ఏడాది నిర్వహిస్తున్న విధంగానే ఈ ఏడాది కూడా గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు ప్రారంభించినట్లు తెలిపారు. కుల, మత, రాజకీయ పార్టీలకు అతీతంగా అందరి సహకారంతో ఉత్సవాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు.ప్రభుత్వం విధించిన నిబంధనలకు అనుగుణంగా గ్రామస్తుల సహకారంతో ఉత్సవాలను ప్రశాం త వాతావరణంలో నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీ య నాయకులు, గ్రామ ప్రజలు ఉత్సవాల్లో భాగస్వాములై గణేష్ ఉత్సవాలను విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.

## గిడుగు రామమూర్తి పంతులు కీర్తి పురస్కారాన్ని అందుకున్న డా జొన్నకూటి

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

వ్యవహారిక భాషా ఉద్యమం తో తెలుగు భాష ఔన్నత్యానికి కృషి చేసిన మహనీయులు గిడుగు రామమూర్తి పంతులు, వారి పేరున ఏర్పాటు చేసిన జాతీయ అవార్డు ను మండలంలోని పైడిమెట్ట గ్రామానికి చెందిన కవి, రచయిత, జర్నలిస్ట్, ఉపాధ్యాయుడు, సామాజిక వేత్త డా జొన్నకూటి ప్రమోద్ కుమార్ అందుకున్నారు. పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నగరం లో ధర్మం చర కమ్యూనిటీ హాల్ వేదిక పై జరిగిన తెలుగు భాషా దినోత్సవం మరియు టీచర్స్ డే వేడుకలో ఆంధ్రప్రదేశ్ స్కూల్ ఎడ్యుకేషన్ జె డి ఎస్ అబ్రహం, ఎస్ పి నరసింహ మూర్తి, శ్రీ శ్రీ కళా వేదిక అంతర్జాతీయ చైర్మన్ కత్తిమండ ప్రతాప్‌ల చేతుల మీదుగా అయన ఈ అవార్డు అందుకున్నారు. తన కవితలు మరియు రచనల ద్వారా సామాజిక సేవ చేస్తున్న డా ప్రమోద్ తెలుగు సాహిత్య వికాసానికి దోహదపడే మరిన్ని రచనలు చేయాలని పాన్ ఇండియా సోషియో కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ డా అద్దంకి రాజా యోనా అన్నారు. కార్యక్రమం లో 14 మంది కవులకు ఉపాధ్యాయులకు ఈ పురస్కారాలను అందచేశారు.

## గొల్లపాలెంలో ఏటీఎం పగలుగొట్టి నగదు చోరీ.

-సీఐ కృష్ణ చైతన్య పరిశీలన.



ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

గొల్లపాలెంలో కాకినాడ– కోటిపల్లి ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న జిల్లా సహకార బ్యాంకు చెందిన ఏటీఎం పగలగొట్టి నాలుగు లక్షల 35 వేల 500 రూపాయలు నగదు గుర్తుతెలియని వ్యక్తులుచోరీకి పాల్పడ్డారు. ఈ మేరకు విషయాన్ని సోమవారం గొల్లపాలెం ఎస్సై ఆర్ .వి .ఎన్. మూర్తి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈనెల 5వ తేది శనివారం సాయంత్రం బ్యాంకు కార్యకలాపాలు ముగించుకుని 7 వ తేది ఉదయం 10 గంటలకు బ్యాంకు తెరిచే సమయంలో గొల్లపాలెం గ్రామంలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకులో జరిగిందని పేర్కొన్నారు వెంటనే ఈ విషయం గొల్లపాలెం పోలీసులకు బ్యాంకు ఇన్చార్జ మేనేజర్ గొల్లపల్లి ఫకీర్రావ్ ఫిర్యాదుచేశారు . దీంతో పకీర్ రావు, ఫిర్యాదు మేరకు పోలీసులు రంగంలోకి దిగారు.అయితే ఫిర్యాదుదారుడు ఫకీర్రావ్ బ్యాంకు ప్రాంగణం తోపాటు బ్యాంకు భవనం పశ్చిమ వైపున ఉన్న ఏటీఎంకు తాళం వేసి అక్కడి నుండి వెళ్లిపోయాడు. దీంతో సోమవారం ఉదయం సుమారు 9:30 గంటల సమయానికి ఫకీర్రావ్ బ్యాంకు వద్దకు వచ్చి షట్టర్ తెరవడానికి ప్రయత్నించగా, ఏటీఎం షట్టర్ వద్ద ఒక ఇనుప రాడ్ (క్రోబార్) పడి ఉండటాన్ని గమనించి నట్లు పేర్కొన్నారు. ఏటీఎం షట్టర్ తెరిచి చూడగా, గుర్తుతెలియని నిందితులు ఏటీఎం యంత్రాన్ని బలవంతంగా పగులగొట్టి, అందులోని రూ.4,35,500 రూపాయలు నగదును చోరీ చేసినట్లు గుర్తించారు.అనంతరం పరిస్థితి పరిశీలించగా, నిందితులు బ్యాంకు భవనం వెనుక వైపున ఉన్న కిటికీ గ్రిల్‌ను పగులగొట్టి, దాని ద్వారా బ్యాంకు లోపలికి ప్రవేశించి, విద్యుత్ సరఫరాను డిస్‌కనెక్ట్ చేసి బిసి టవి కెమెరాలను సైతం తెలివిగా ఆఫ్ చేసి, చోరీ చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం నిందితులు చోరీ చేసిన సొత్తుతో సంఘటనా స్థలం నుండి పరారయ్యారుని చోరీకి గురైన నగదుతోపాటు ఇతర వస్తువుల మొత్తం విలువ సుమారుగా రూ.4,35,500 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. ఈచోరిపై గొల్లపాలెం ఎస్సై ఆర్ .వి .ఎన్. మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.సోమవారం సంఘటనా స్థలానికి కాకినాడ రూరల్ సిఐ చైతన్య క్రిష్ణ చేరుకుని పరిస్థితిని గమనించి వివిధ కోణాల్లో ఆరాదీశారు .

## వినాయక మండపాల ఏర్పాటుకు సింగిల్ విండో విధానంలో ఉచిత అనుమతులు

ప్రజా భూమి ప్రతినిధి–కూనవరం

పోలవరం జిల్లా చోదవరం డివిజన్ 12 మండలాల పరిధిలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక మండపాలు ఏర్పాటు చేసుకునే నిర్వాహకులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆన్‌లైన్‌లో అనుమతులు మంజూరు చేసేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖ www.ganeshutsav.net పేరుతో సింగిల్ విండో ఈ–పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పోలవరం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్ మాట్లాడుతూ.పోలవరం జిల్లాలో వినాయక ఉత్సవ కమిటీలు మండపాల ఏర్పాటుకు అనుమతులు పొందేందుకు ఎటువంటి రుసుము, ఫీజు లేదా చలానా చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. అనుమతుల ప్రక్రియ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు.ఎవరైనా అనుమతుల పేరుతో డబ్బులు అడిగితే వెంటనే స్థానిక పోలీసులకు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు.ఆన్‌లైన్ లో అనుమతి పొందే విధానం www.ganeshutsav.net వెబ్‌సైట్‌లోకి వెళ్లి న్యూ అప్లికేషన్ పై క్లిక్ చేయాలి.మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటిపి ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయాలి.దరఖాస్తు ఫారంలో దరఖాస్తుదారుడి పేరు అసోసియేషన్/ఉత్సవ కమిటీ పేరు విగ్రహ ప్రతిష్టాపన స్థలం జిల్లా – పోలవం పోలీస్ స్టేషన్ పరిది విగ్రహం ఎత్త మండపం ఎత్త– ఐదుగురు కమిటీ సభ్యుల వివరాల– నిమజ్జ



నం తేదీ, సమయం, ప్రదేశం– నిమజ్జనానికి ఉపయోగించే వాహనం వివరాలు నమోదు చేయాలి.దరఖాస్తును సబ్మిట్ చేసిన అనంతరం అప్లికేషన్ ఐడి జారీ అవుతుంది. అనంతరం సింగిల్ విండో అధికారులు సంబంధిత ప్రాంతాన్ని పరిశీలిస్తారు.దరఖాస్తు ఆమోదం పొందిన తర్వాత www.ganeshutsav.net/ ఏపీపీ అప్లికేషన్ సైట్ వెబ్‌సైట్‌లో మొబైల్ నంబర్ ద్వారా దరఖాస్తు స్టేటస్‌ను తెలుసుకుని ఎన్ఓసి క్యూఆర్ కోడ్ ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.డౌన్ లోడ్ చేసుకున్న ఎన్ఓసి క్యూఆర్ కోడ్ లను లామినేషన్ చేయించి తప్పనిసరిగా వినాయక మండపం గోడపై స్పష్టంగా కనిపించే విధంగా ప్రదర్శించాలి.వినాయక ఉత్సవ కమిటీలు ఎటువంటి రుసుము చెల్లించకుండా సింగిల్ విండో విధానంలో అనుమతులు పొందాలని, పోలీసు శాఖ సూచించిన నిబంధనలు పాటిస్తూ ప్రశాంతమైన మరియు సురక్షిత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించుకోవాలని పోలవరం జిల్లా ఇన్‌చార్జ్ ఎస్పీ శ్రీ అమిత్ బర్దార్, ఐపీఎస్ పోలీస్ శాఖ వారు విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు కూటమి శ్రేణులు సమాయత్తం కావాలి

- విజయమే లక్ష్యంగా రామచంద్రపురంలో కూటమి శ్రేణులు ప్రచారం.
- మంత్రి సుభాష్ చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి.
- మంత్రి సుభాష్ తండ్రి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్.

ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం



రానున్న మున్సిపల్ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని రామచంద్రపురం పట్టణంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తమయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా స్థానిక గుబ్బలవారి పేటలో "కూటమి ప్రభుత్వం ఆత్మీయ సమావేశం" నిర్వహించారు.ఈ సమావేశానికి 24, 25, 26,27, 28 వార్డులకు చెందిన కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా పాల్గొని నాయకులు, కార్యకర్తల్లో ఎన్నికల ఉత్సాహాన్ని నింపారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ... రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూటమి శ్రేణులంతా సమన్వయంతో పనిచేసి అత్యధిక వార్డులను ఏకగ్రీవం చేసుకునే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి ఐక్యతే మన బలం.. ప్రజల విశ్వాసమే మన విజయానికి పునాది అని పేర్కొన్నారు.మంత్రి వాసంశెట్టి సుభాష్ 250 కోట్ల రూపాయలతో రామచంద్రపురం పట్టణంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషిని ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని సత్యం కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి కూటమి అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు.పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ... కూటమి పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి ఎన్నికలను సమష్టిగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. వార్డు స్థాయి నుంచి ప్రతి కార్యకర్త ఎన్నికల సైనికుడిగా పనిచేస్తే కూటమి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని, అభివృద్ధిని కోరుకునే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి అభ్యర్థులు పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.అభివృద్ధి చేసిన నాయకత్వం ఒకవైపు.. అభివృద్ధిని అడ్డుకునే రాజకీయాలు మరోవైపు. రామచంద్రపురం ప్రజలు అభివృద్ధి వైపే నిలబడతారన్న నమ్మకం తమకు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, దంగేటి గౌరీ శంకర్, కట్టా నాగేశ్వరరావు, కంచుమర్తి బాబురావు, పదం శ్రీరామచంద్రమూర్తి, గుబ్బల వెంకటరమణ, వాసంశెట్టి బాల, కుడుపూడి ఫణి తేజ, కొండ్రెడ్డి శ్రీనివాసరావు, దొమ్మలపాటి విజయలక్ష్మి, చింతాకుల ప్రకాష్, నల్లా సుధాకర్, మట్ట భద్రరావు, దంగేటి వీరభద్రరావు, ఆయా వార్డుల ముఖ్య నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం

- ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా పీజీఆర్ఎస్
- నాణ్యమైన సేవలు అందించడం అధికారుల బాధ్యత
- జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 171 అర్జీలు: జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి–విజయవాడ



ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని నిర్ణీత గడువులో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా స్నేహపూర్వక ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)ను మరింత సమర్థవంతంగా నిర్వహించడంలో భాగస్వాములు కావాలని, అర్జీల పరిష్కార నాణ్యతలో రాజీలేకుండా కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తదితరులతో కలసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 171 అర్జీలు వచ్చాయి. రెవెన్యూ సేవలకు సంబంధించి 50, పోలీసు శాఖకు 33, పురపాలక పట్టణాభివృద్ధికి 24, పంచాయతీరాజ్‌కు 15 అర్జీలు వచ్చాయి. విద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖలకు ఏడు చొప్పున, వైద్య ఆరోగ్య శాఖకు 6, విద్యుత్ శాఖకు 4 అర్జీలు రాగా ఎండోమెంట్, ఇరిగేషన్, స్వర్ణ గ్రామం–స్వర్ణ వార్డు శాఖలకు మూడు చొప్పున, డీఆర్‌డీఏ, ఉపాధి కల్పన, సమగ్ర శిక్షలకు రెండేసి చొప్పున, పశుసంవర్ధక, ఐసీడీఎస్, సమాచార, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, రవాణా, సాంకేతిక విద్యా శాఖలకు ఒక్కో అర్జీ వచ్చాయి. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశిం చారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాల యాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా, పీజీఆర్ఎస్ ద్వారా తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం కలుగుతోందన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి అర్జీని బాధ్యతగా స్వీకరించి, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అధికారులు పనిచేయాలని సూచించారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో వేగంతో పాటు నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం ఉండాలని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో పాటు పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి పాల్గొన్నారు.

## మూడు అసెంబ్లీ స్థానాల ఉప ఎన్నికలకు షెడ్యూల్ రిలీజ్

ప్రజాభూమి ప్రతినిధి–పుదుచ్చేరి

తమిళనాడులోని రెండు, పుదుచ్చేరిలోని ఒక అసెంబ్లీ స్థానాల ఉపఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) షెడ్యూల్ విడుదలైంది. ఈ మూడు స్థానాలతో పాటు పశ్చిమ బెంగాల్లో రెండు స్థానాలకు అక్టోబర్ 6న పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ మేరకు సోమవారం సీఈసీ ప్రకటన చేసింది. తమిళనాడులో మధురాంతకం, ధారాపురం స్థానాలతో పాటు పుదుచ్చేరిలో తట్టాంచావడి నియోజకవర్గానికి అక్టోబర్ 6న ఉప ఎన్నిక జరగగా.. 9న ఫలితాలు వెలువడనున్నాయి. సెప్టెంబర్ 9న నోటిఫికేషన్ విడుదలై.. అదే రోజు నుంచి 16 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. సెప్టెంబర్ 17న నామినేషన్ల పరిశీలన.. 19న ఉపసంహరణకు తుది గడువుగా సీఈసీ షెడ్యూల్ లో పేర్కొంది. మధురాంతకం, ధారాపురం స్థానాలు ఎమ్మెల్యేల రాజీనామాలతో ఖాళీ ఈ ఉపఎన్నిక అనివార్యమైంది. 2026 ఎన్నికల్లో ఈ రెండు స్థానాల్లో ఏఐఏడీఎంకే విజయం సాధించింది. ఆ స్థానానికి త్వరలో ఉప ఎన్నిక జరగనుంది.

## ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తయారు చేయడమే లక్ష్యం

- ఉద్యోగం కోసం ఎదురుచూడొద్దు.. ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలి
- ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఉద్యోగదాతలుగా ఎదగాలి
- సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి
- ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు జిల్లా కలెక్టర్ డీకే బాలాజి పిలుపు
- కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి తరలివచ్చిన పారిశ్రామికవేత్తలు

ప్రజాభూమి బ్యూరో–కృష్ణాజిల్లా



ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్తను తీర్చిదిద్దడం ద్వారా ఉద్యోగార్థులను ఉద్యోగదాతలుగా మార్చడమే 'వన్ ఫ్యామిలీ – వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమం ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ డీకే బాలాజి అన్నారు. సోమవారం జిల్లా యంత్రాంగం, పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో కృష్ణా విశ్వవిద్యాలయంలోని అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో 'ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త – ఎంఎస్ఎంఈ గ్రోత్' అంశంపై ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. జిల్లాలో ఇప్పటికే వ్యాపారం నిర్వహిస్తున్నవారితో పాటు కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.కృష్ణా జిల్లాతో పాటు హైదరాబాద్, కడప, కర్నూలు, తిరుపతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, గుంటూరు తదితర జిల్లాల నుంచి పారిశ్రామికవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వాల్‌మార్ట్ వృద్ధి, మెటా (వాట్సాప్), అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ వంటి ప్రముఖ సంస్థల ప్రతినిధులు వ్యాపారాభివృద్ధి, డిజిటల్ మార్కెటింగ్, మార్కెట్ లింకేజీలపై శిక్షణ అందించారు. బ్యాంకర్లు, తపాలా శాఖ ప్రతినిధులు తమ శాఖల ద్వారా అందుబాటులో ఉన్న సేవలు, అవకాశాలను వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వ్యాపార రంగంలో విజయవంతమైన వారికి ఒక మంచి పరిచయం, ఒక ఆలోచన లేదా ఒక అవకాశం జీవితాన్ని మార్చగలదని అన్నారు. ఈ కార్యశాల ద్వారా ఔత్సాహికులకు అలాంటి పరిచయాలు, కొత్త ఆలోచనలు, వ్యాపార అవకాశాలు లభించాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి ఊహించిన దానికంటే అధిక సంఖ్యలో హాజరైనందుకు ధన్యవాదాలు తెలిపారు.

ఒక వ్యాపారం అభివృద్ధి చెందితే దాని ద్వారా పలువురికి ఉపాధి లభిస్తుందని, వారి ఆదాయం పెరిగి ఇతర రంగాల్లో ఖర్చు చేయడం ద్వారా మరిన్ని వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ వివరించారు. ఉత్పత్తి, పెట్టుబడి, మార్కెటింగ్ అంశాలను సమర్థవంతంగా నిర్వహించడం విజయవంతమైన వ్యాపారానికి కీలకమని చెప్పారు.ప్రముఖ పారిశ్రామికవేత్త ధీరూభాయ్ అంబానీ విజయగాథను ప్రస్తావిస్తూ, పరిమిత వనరులతో ప్రారంభించిన ఆయన సవాళ్లను అవకాశాలుగా మలుచుకుని వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. అలాగే సైకిల్ ప్యూర్ అగరబత్తి సంస్థ అధినేత ఎన్. రంగారావు, కమానీ ట్యూబ్స్ సంస్థ చైర్‌పర్సన్ కల్పనా సరోజ్ వంటి పారిశ్రామిక దిగ్గజాల విజయగాథలు ఔత్సాహికులకు స్ఫూర్తిదాయకమని అన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు అనేక రకాలుగా సహకరిస్తోందని, పీఎంఈజీపి, పీఎంఎఫ్ఎంఈ వంటి పథకాల ద్వారా సబ్సిడీతో కూడిన రుణాలు, శిక్షణ, సాంకేతిక సహాయం వంటి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన లేకపోవడం వల్ల ఏర్పడుతున్న అంతరాన్ని తొలగించేందుకే ఈ కార్యశాలను నిర్వహించినట్లు చెప్పారు.కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునే వారు ముందుకు వస్తే ప్రాజెక్టు ప్రతిపాదనలు రూపొందించడం నుంచి రుణ సదుపాయం పొందే వరకు జిల్లా పరిశ్రమల శాఖ, సాంకేతిక బృందం సహకారం అందిస్తాయని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక పారిశ్రామికవేత్తల ఉత్పత్తులను పెద్ద సంస్థలు, కొనుగోలుదారులతో అనుసంధానం చేసేందుకు అవసరమైన సమావేశాలు ఏర్పాటు చేయడంలో జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని తెలిపారు. వ్యాపారంలో నెట్‌వర్కింగ్, సరైన పరిచ యాలు, మార్కెట్ లింకేజీలు ఎంతో కీలకమని, ఔత్సాహికులకు అవసరమైన సంస్థల ప్రతినిధులతో మళ్లీ అనుసంధానం చేసేందుకు కూడా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నా రు. తమ సమస్యల పరిష్కారం కోసం జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకురావాలని సూచించారు.కార్యశాలలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు మాట్లాడుతూ, వ్యాపార నిర్వహణ, ప్రభుత్వ పథకాలు, మార్కెటింగ్, రుణ సదుపాయాలు, మార్కెట్ లింకేజీలపై విలువైన అవగాహన లభించిందని తెలిపారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా యంత్రాంగానికి, కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్ఎమ్ఈ ఈడి ఏ సుధాకర్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఆర్ వెంకట్రావు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం కే జోగారావు, తపాల శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇండియా ఎస్ఎంఈ పార్ట్నర్ నాగేశ్వరరావు, కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి కూన రామ్ జీ, డీఆర్డీఏ, మెప్మా పీడీలు హరిహరనాథ్, సాయిబాబు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ బాబ్జి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సి రవీంద్రారెడ్డి, ఉద్యాన శాఖ అధికా రిణి జె జ్యోతి, వివిధ కంపెనీల ప్రతినిధులు ట్రైనర్లు, పారిశ్రామికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.